ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 258, పేజీలు : 10+4 వెల : 6.50



ప్రపంచ సుందరీమణుల్లో టాప్-9 దీపికా పదుకొనే
2లో

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో
# 96% పోలింగ్

ఎఐసిసి కార్యాలయానికి బ్యాలట్ బాక్స్‌లు తరలింపు

ఢిల్లీలో ఓటువేసిన సోనియా, మన్మోహన్, ప్రియాంక

కర్ణాటకలో రాహుల్, ఖర్గే, కేరళలో శశిథరూర్

19న ఫలితం వెల్లడి



ఓటు వేస్తున్న సోనియా



మల్లికార్జున్ ఖర్గే



శశిథరూర్



రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం 10 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ప్రశాంతంగా ముగిసింది. ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌తోపాటు వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన 63 పోలింగ్ కేంద్రాల్లో 9000మందికి పైగా డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నిక ద్వారా ఆ పార్టీలో ఓ కొత్త శకం ప్రారంభమైనట్లే. 25 ఏళ్ల తర్వాత గాంధీయేతర కుటుంబానికి చెందిన వ్యక్తి ఆ పార్టీకి అధ్యక్షుడు కానున్నారు. మల్లికార్జునఖర్గే, శశిథరూర్‌లు అధ్యక్ష స్థానానికి పోటీ పడిన విషయం తెలిసిందే. ఈ ఎన్నిక విషయంలో ఇరువురి నుంచీ చెప్పుకోదగిన ఫిర్యాదులుగానీ, ఆరోపణలుగానీ లేకుండానే పోలింగ్ జరిగింది. బ్యాలెట్ బాక్సుల్లో ఫలితం నిక్షిప్తమై ఉంది. ఈ నెల 19న కౌంటింగ్ జరగనున్నది. అదే రోజు ఫలితం వెలువడుతుంది.

అధ్యక్ష స్థానానికి పోటీపడిన కర్ణాటక సీనియర్ నేత ఖర్గే బెంగళూర్‌లోనూ, శశిథరూర్ కేరళలోనూ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మన్మోహన్‌సింగ్, చిదంబరం, జైరామ్ రమేశ్‌వంటి పలువురు సీనియర్ నేతలు ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత్ జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ కర్ణాటక బళ్లారిలోని క్యాంప్‌లో తన ఓటు వేశారు. ఆయా రాష్ట్రాల్లో పిసిసి అధ్యక్షులు, మిగతా డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగాజరిగిందని, ఎలాంటి ఫిర్యాదులు ≫2

## పార్టీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌లో వర్గ పోరు

గాంధీ భవన్ వద్ద మాజీ మంత్రులు పొన్నాల, దామోదర నిరసన

తమకు తీరని అవమానం జరిగిందన్న నేతలు 3లో



'సుప్రీం' సిజెగా నియమితులైన చంద్రచూడ్

## 'సుప్రీం' చీఫ్ జస్టిస్‌గా
# చంద్రచూడ్ నియామకం

ఆమోదముద్ర వేసిన రాష్ట్రపతి ముర్ము

నవంబర్ 9న బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** డాక్టర్ జస్టిస్ డివై చంద్రచూడ్ భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఆయన నియామకానికి ఆమోదముద్ర వేసారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు జస్టిస్ చంద్రచూడ్ నియామకాన్ని వెల్లడించారు. వచ్చేనెల 9వ తేదీ ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.ప్రస్తుత జస్టిస్ యుయు లలిత్ అంతకుముందు రిటైర్ అవుతున్నారు. కొత్త న్యాయమూర్తికి రెండేళ్ల పదవీకాలం ఉంది. 2024 నవంబరు 11వ తేదీ వరకూ ఆయన సర్వీసు కాలం ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖ తెలిపింది. జస్టిస్ లలిత్‌ఒక్కరే అత్యంత స్వల్ప పదవీకాలంలో చీఫ్‌జస్టిస్‌గా ≫2

# నోట్ల 'కట్టల గుట్ట'లు!



సోమవారం మునుగోడులో భారీగా పట్టుబడిన నగదు

మునుగోడులో కోట్లలో పట్టుబడుతున్న డబ్బు

సర్కారీ విభాగాల మధ్య కొరవడిన సమన్వయం

యధేచ్ఛగా తిరుగుతున్న హవాలారాయుళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హవాలారాయుళ్ల భరతం పట్టడంలో కేంద్ర, రాష్ట్ర పోలీసు విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడింది. హవాలా రాకెట్‌ను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర పోలీసు విభాగాలు కలిసి పనిచేయాల్సి వున్నా ఈ విషయంలో రెండు విభాగాల అధికారులు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహారిస్తుండడంతో కోట్లాది రూపాయలు చట్ట వ్యతిరేకంగా చేతులు మారుతున్నాయి. రాష్ట్రంలో తరచూ హవాలా రాయుళ్ల గోల్‌మాల్ కార్యకలాపాలు వెలుగు చూ స్తుండడం, ఈ సందర్భంగా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతుండడం సాధారణ అంశంగా మారిందంటే వీరి ఆగడాలు ఏస్థాయికి చేరాయో ఊహించుకోవచ్చు.

మునుగోడు ఉప ఎన్నికల వేళ ఇప్పటి వరకు పలుచోట్ల నాలుగు కోట్ల రూపాయలకు పైగా నగదు పట్టుబడగా ఏడుగురు వ్యక్తులు అరెస్టయ్యారు. ఎన్నికలకు ఇంకా పక్షం రోజుల గడువు వుండడంతో అప్పటి వరకు మరెంత నగదు పట్టుబడుతుంతో చూడాల్సి వుంది. కాగా హవాలా రాకెట్‌లో కీలకంగా వున్న వ్యక్తులంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారుకావడం, వారంతా హైదరాబాద్‌లోనే తిష్ట వేయడం కొసమెరుపు. రాష్ట్రంలో హవాలారాయుళ్ల హల్‌చల్ ఆగడం లేదు. గతంలో ఎన్నికల వేళలో మాత్రమే హవాలానగదు పట్టుబడుతుండగా ఇప్పుడు అన్ని సమయాలలో భారీగా నగదు దొరికిపోతుండడం గమనార్హం. వాస్తవానికి హవాలా రాకెట్ ఈ నాటిది కాదు. దశాబ్దాలుగా కొనసాగున్న అక్రమ డబ్బుతరలింపు విధానమే ఈ హవాలా రాకెట్‌గా చెప్పాలి. ≫7

## మునుగోడు బరిలో 47 మంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు17:** మునుగోడు ఉప ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహారణ గడువు సోమవారం నాటితో ముగిసింది.ఈ ఉప ఎన్నికకు మొత్తం 130 మంది అభ్యర్థులు 190సెట్ల నామినేషన్లదాఖలు చేశారు. ఇందులో 47 మంది నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. మిగిలిన 83 మందిలో 36 అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహారించుకున్నారు. మొత్తంగా ఉప ఎన్నిక బరిలో 47 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అయితే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో మునుగోడు ఉప ఎన్నిక బరిలో నిలిచిన 13 మంది తమ నామినేషన్లను ఉపసంహారించుకున్నారు. ఆదివారంనాడు పది మంది, సోమవారం మరో ముగ్గురు నామినేషన్లను ఉపసంహారించుకుని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతు ≫2

## సిఎం కెసిఆర్‌కు రెండురోజులుగా జ్వరం

ఢిల్లీకి రమ్మని సిఎస్, డిజిపికి పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు17:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసింది. జ్వరంకారణంగా రెండు రోజులుగా ఎవరినీ సిఎం కలవలేదు. వారం రోజులుగా ఢిల్లీలోనే సిఎం కెసిఆర్, కుమార్తె కల్వకుంట్ల కవిత మకాం వేశారు. మరో నాలుగు రోజులు ఢిల్లీలోనే మకాం వేసే అవకాశం ఉంది. కాగా, మునుగోడు ఉప ఎన్నికపై ఢిల్లీ నుంచే ఆయన సమీక్షిస్తున్నట్లు సమాచారం. ఎప్పటికప్పు మునుగోడులో టిఆర్ఎస్ అనుకూల పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. సర్వే నివేదికలు కూడా తెప్పించుకుంటున్నారు.

మండలాలు, గ్రామాలు, మున్సిపాలి ≫2



సోమవారం బండి సంజయ్‌ని కలిసిన బూర నర్సయ్యగౌడ్

## రేపు బిజెపిలో చేరుతున్నా
బూర నర్సయ్య గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** బిజెపిలోకి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ చేరే తేది ఫిక్స్ అయింది. ఈనెల 19వ తేదిన బిజెపిలో చేరనున్నట్లు మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ స్పష్టం చేశారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ బూర నర్సయ్యగౌడ్ నివాసానికి వెళ్లారు. బండి సంజయ్‌ను ఆలింగనం చేసుకున్నారు. అనంతరం బూర నర్సయ్యగౌడ్, బండి సంజయ్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదిన బిజెపిలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.

ఢిల్లీకేంద్రకార్యాలయంలోబండి సంజయ్, ≫2

## తెలంగాణ నేతలతో
# సిసోడియా లింక్‌లు!

**హైదరాబాద్, అక్టోబరు17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను సిబిఐ అధికారులు సోమవారం నాడు 10 గంటలపాటు సుదీర్ఘంగా విచారించారు. సిసోడియాతో పాటు హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై, వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు రాఘవ రెడ్డిలనుకూడా సిబిఐవిచారించింది. కాగా సిసోడియాను విచారించిన సిబిఐ అధికారులు ఆయన ఇచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తిగా వున్నారని తెలుస్తోంది. మరోవైపు గుజరాత్ ఎన్నికలు ముగిసే వరకు సిసోడియాను సిబిఐ అధికారులు తీహాడ్ జైల్లో నిర్బంధించడం ఖాయంగా కనిపిస్తోందని ఆప్ నాయకులు ఢిల్లీలో నిర్వహించిన ఆందోళన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మరోవైపు ఇదే కేసులో సిబిఐ అధికారులు సోమవారం నాడు తెలుగు రాష్ట్రా ల్లో మరోమారు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో నిజానిజాలను వెలికి తీసేందుకు సిబిఐ అన్ని ప్రయత్నాలు చేయసాగింది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా పలుచోట్ల సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున పత్రాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు తెలంగాణకు చెందిన బోయిన్‌పల్లి అభిషేక్ రావు అతనితో సంబంధాలున్న ఢిల్లీకి చెందిన విజయ్ నాయర్‌లను సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో తెలంగాణకు చెందిన మద్యం వ్యాపారులను, వారితో సంబంధాలున్న తెరాస అనుకూల నాయకులను కూడా సిబిఐ రో జుల తరబడి విచారించి వారి వద్ద నుంచి పత్రాలను జప్తు చేసింది.



లిక్కర్ స్కాంలో ఆయన్ని రకరకాలుగా విచారణ జరిపిన సిబిఐ

వెలుగులోకి వస్తున్న వాస్తవాలు

రామచంద్ర పిళ్లై, మాగుంట రాఘవరెడ్డిపైనా ప్రశ్నల వర్షం

ఈ కేసులో తెలుగు రాష్ట్రాల్లో మరోమారు సోదాలు

ఈ క్రమంలోనే ఇందులో అభిషేక్ రావును సిబిఐ అధికారులు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసు కుని విచారించి అనేక అంశాలపై వివరాలను తీసుకున్నారు. ఈ కేసులో తాజా విచారణలో భాగంగా ఆదివారం నాడు ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాకు సిబిఐ అధికారులు ఆదివారం నాడు తాఖీదులు జారీ చేసి సోమవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆదేశించారు. కాగా సిబిఐ తాఖీదుల నేపథ్యంలో మనీష్ సిసోడియా సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో తన తల్లి కాళ్లకు ≫2

# తేలని 'కృష్ణా' లెక్కలు!

●హాజరుకాని తెలంగాణ, ఎపి ●అధికారులతోనే జరిగిన సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు17:** ఎలాంటి చర్చ లేకుండానే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం అర్థాంతరంగా ముగిసింది. కెఆర్ఎంబీ సభ్యుడు రవి కుమార్ పిళ్లై ఆధ్వర్యంలో జలసౌధలో కమిటీ ఐదో సమావేశం జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఈసమావేశానికి హాజరుకాలేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో జల విద్యుత్ ఉత్పత్తి కోసం మార్గదర్శకాలు, వరద జలాల లెక్కలు, రూల్ కర్వ్స్‌కు సంబంధించిన నివేదికను ఖరారు చేసి సంతకాలు చేసేందుకు గతంలోనే ఆర్ఎంసీ సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ... వివిధ కారణాల రీత్యా సమావేశం వాయిదా పడుతూవచ్చింది. తాజాగా ఆర్ఎంసీ ఐదో సమావేశాన్ని సోమవారం ఏర్పాటుచేశారు. అయితే ముందుగానే ఖరారైన కార్యక్రమాలు ఉన్నందున తమకు వీలు కాదని, మరో రోజు సమావేశం నిర్వహించాలని ఎపి అధికారులు ఇప్పటికే బోర్డుకు లేఖ రాశారు. ఇటు తెలంగాణ అధికారులు సైతం ఆర్ఎంసీ సమావేశంపై అసంతృపిగాఉన్నారు. తమ అభిప్రాయాలను పొందుపరచడం లేదని,తాము అడిగిన సమాచారం ఇవ్వడం లేదని అంటు న్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆర్ఎంసీ సమావేశంలో పాల్గొనడం వల్ల ఏం ఫలితం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. తమ అభిప్రాయాలను నివేదికలో పొందుపర్చడంతో పాటు తాము కోరిన సమచారం ఇచ్చిన తర్వాతే సమావేశం నిర్వహించాలని ఇప్పటికే లేఖ కూడా రాశారు. ఈ పరిస్థితుల్లో రెండు రాష్ట్రాల అధికారులు సోమవారంనాటి సమావేశానికి హాజరు కాలేదు. కాగా, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అధికారులు రానప్పటికీ ఆర్కే పిళ్లై నేతృత్వంలో సమావేశం జరిగింది. కేవలం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు సంబంధించిన అధికారులు మాత్రమే సమావేశంలో ఉన్నారు. రెండు రాష్ట్రాల అధికారుల వైఖరిపై సమావేశంలో పిళ్లై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఉద్దేశపూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారని,బోర్డును లెక్క చేయడంలేదని ఘాటుగా వ్యాఖ్యానించినట్లు సమాచారం. త్వరలోనే మరోమారు సమావేశం నిర్వహిస్తానని, ఎప్పుడు నిర్వహించాలనేది ఈ మారు రెండు రాష్ట్రాలను అడుగుతానని పిళ్లై అన్నట్లు తెలిసింది.



సోమవారం న్యూఢిల్లీలో పిఎం కిసాన్ సమ్మేళన్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోడి

# సాగులో స్వయం సమృద్ధి

పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవసాయరంగంలో స్వయంసమృద్ధిని సాధించేందుకు సమిష్టి కృషి కార్యాచరణ అమలుచేయాలని ప్రధానిమోడీ సూచించారు. సోమవారం పిఎం కిసాన్ 12వ వాయిదాను ఆయన విడుదలచేసారు. ఒకేదేశం ఒకే ఎరువుల పథకం కూడా ఈసందర్భంగా ప్రారంభించారు. అలాగే 1500 స్టార్టప్‌లను కూడా ఈ రంగంలో ప్రారంభించినట్లు తెలిపారు. పిఎం కిసాన్‌స్కీం కింద 16వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు నేరుగా జమచేయడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 8.5 కోట్ల మంది రైతులు ఈపథకం ద్వారా లబ్దిపొందుతున్నట్లు తెలిపారు. రెండులక్షలకోట్లకుపైగా నిధులు ఇప్పటి వరకూ రైతులుఖాతాలకు జమచేయడం జరుగుతున్నదన్నారు. వీటివల్ల వ్యవసాయంలో ఉత్పత్తి వ్యయం కొంతమేర రైతులకు తగ్గుతుందని అన్నారు. వ్యవసాయరంగంలో ఆధునీకరణను తెస్తున్నట్లు తెలిపారు. కిసాన్ సమృద్ధికేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు ఈ రంగంలో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. దేశంలో 600కిపైగా కిసాన్ సమృద్ధికేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కిసాన్ సమృద్ధి నిధికింద వచ్చే ≫2

# ఎంపి నామాకు ఇడి షాక్

ఆయన కుటుంబానికి చెందిన రూ. 80.66 కోట్లు జప్తు

ఆరు డొల్ల కంపెనీలకు నిధులు మళ్లింపు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** టిఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. ఆయన కుటుంబానికి చెందిన 80.66 కోట్లను జప్తు చేసింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని మధుకాన్ గ్రూప్ ప్రధాన కార్యాల యంతో పాటు హైదరాబాద్, ఖమ్మం,ప్రకాశం జిల్లాలోని 28 స్థిరాస్తు లను అటాచ్ చేసింది. రాంచీ ఎక్స్‌ప్రెస్ హౌవేపేరిట నామా నాగేశ్వర రావు రుణాలు తీసుకొని దారిమళ్లించారని ఈడీ ఆరోపించింది. సుమారు రూ.361.92 కోట్లు నేరుగా మళ్లించినట్లు గుర్తించామని పేర్కొంది. నామా నాగేశ్వరరావు,నామా సీతయ్య ఆధీనంలో ఆరు డొల్ల కంపెనీలు ఉన్నట్లు ఈడీ వెల్లడించింది. రుణాల పేరిట మోసం చేసిన కేసులో గతంలోనామాకుచెందిన రూ.73.43 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.




బళ్లారి సమీపంలోని సంగనకల్లు బూత్‌వద్ద ఓటు వేయడానికి క్యూలో నిలబడిఉన్న రాహుల్

# సంగనకల్లు బూత్‌లో ఓటువేసిన రాహుల్

**బళ్లారి, అక్టోబరు 17:** ఎఐసిసి అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్‌లో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కర్ణాటకలోని బళ్లారికి సమీపంలోని సంగనకల్లు వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ఆయన ఓటువేసారు. ఒక కంటైనర్‌ను పోలింగ్‌బూత్‌గా ఏర్పాటుచేసారు. సుమారు 53 మంది ఓటర్లు రాహుల్‌గాంధీతో పాటు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొబైల్ మీటింగ్‌రూమ్ కంటైనర్‌ను పోలింగ్‌కేంద్రంగా మార్చి పోలింగ్ నిర్వహించారు. జాతీయ కోఆర్డి నేటర్ దిగ్విజయ్‌సింగ్; ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా, కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు జైరామ్‌రమేష్, లోక్‌సభ సభ్యుడు డికె సురేష్, అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, కన్హయ్యకుమార్ తదితరులు సంగనకల్లులోనే ఓటువేసారు. లోక్‌సభ సభ్యుడు కిరన్ ముగాబసవ్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. మరో ఎంపి జోతిమణి పోలింగ్‌కేంద్రం మొత్తం ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఓటువేసిన తర్వాత బళ్లారి ఎమ్మెల్యే బి.నాగేంద్రతో కలిసి కౌల్‌బజార్‌లో ఉన్న జీన్స్ రెడీమేడ్ ఉత్పత్తులయూనిట్లను సందర్శించారు. ఇంటివద్దనేఉంటూ జీన్స్ కుడుతున్న ఇద్దరు మహిళలతో ఈసందర్భంగా ముఖాముఖి నిర్వహించారు. వ్యాపారంలో ఎదురయ్యే సమస్యలను అడిగితెలుసుకున్నారు. రామెటీరియల్ కొనుగోలు, జీన్స్ ఉత్పత్తి వ్యయం, లాభాల మార్జిన్, రోజుకు ఎన్ని జీన్స్ కుడతారు. వారి నెలవారీ ఆదాయం ఎంతమేర ఉంటుందనేది అడిగి తెలుసుకున్నారు. బళ్లారిలోని జీన్స్ ఉత్పత్తి క్లస్టర్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని, బ్యాంకింగ్, ఆర్థికసాయం, మౌలికవసరుల అభివృద్ధి, శిక్షణ సౌకర్యాలు, ఇతర పాలసీ ముఖ్యాంశాలను ఆయన ముందురోజే సంబంధిత వర్గాలతో చర్చించారు.

# రెండురోజులుగా జ్వరం

>> టీల వారీగా బాధ్యతలు తీసుకుని మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా కూడా ఉండి టిఆర్ఎస్ ప్రచార హోరు పెంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితులు మెరుగుపరుచుకునేందుకు పలు సూచనలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పూర్తి స్థాయిలో అక్కడే దృష్టి పెట్టారు. ఒకసారి ఎన్నికల ప్రచారానికి కూడా వెళ్లారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ప్రచార హోరు పెంచేందుకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. సిఎం కెసిఆర్ ఈనెలాఖరు లోగా మునుగోడు ప్రచారం చేసే అవకాశం ఉంది. ఈ రెండు, మూడు సార్లు కెటిఆర్ మునుగోడు పర్యటన చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులను ఢిల్లీకి రమ్మని సిఎం కెసిఆర్ పిలిచినట్లు సమాచారం. పరిపాలనకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ఉన్నతాధికారులను కెసిఆర్ ఢిల్లీకి పిలిచినట్లుగా సమాచారం.

# 96% పోలింగ్

>> రాలేదని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అథార్టీ చైర్మన్ మధుసూదన్‌మిస్త్రీ తెలిపారు. ఎన్నిక ప్రక్రియ తనకు పూర్తి సంతృప్తినిచ్చిందన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 95.78 శాతంమంది డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని మిస్త్రీ ప్రకటించారు. అర్హులైన ఓటర్ల సంఖ్య 9915 కాగా, వారిలో 9500మంది ఓటు వేసినట్లు ఆయన తెలిపారు.

**వివాదాలకు తావివ్వని ఖర్గే, థరూర్**

ప్రచారం కోసం ఆయా రాష్ట్రాల్లో తిరుగుతున్నపుడు స్థానిక నేతలు తనకు సహకరించలేదంటూ ఒకింత అలకబూనిన శశిథరూర్ పార్టీ అధినాయకత్వంపై మాత్రం ఎలాంటి విమర్శలూ చేయకపోవడం గమనార్హం. తాను ఎవరి తరఫునా ప్రచారం చేయనని సోనియా ముందే హామీ ఇవ్వడమేగాక, అందుకు కట్టుబడి ఉన్నట్లుఅర్థమవుతోంది. దాంతో, థరూర్ అధిష్ఠానంపై ఎలాంటి విమర్శలూ చేయలేదని చెప్పొచ్చు. కిందిస్థాయి పార్టీ నాయకత్వాన్ని కూడా ఎవరి తరఫునా ప్రచారం చేయొద్దంటూ అధిష్ఠానం ఆదేశించింది. రాష్ట్రాలకు అభ్యర్థులు ప్రచారానికి వచ్చినపుడు..వారికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికే పిసిసి చీఫ్‌లు పరిమితం కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. పార్టీ పదవుల్లో ఉన్నవారు ప్రచారంలో పాల్గొంటే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఖర్గే, థరూర్‌ల ప్రచారంకూడా హుందాగా సాగింది. తమ ప్రత్యర్థిపై ఘాటు విమర్శలేవీ చేయకుండా ఇద్దరూ సంయమనంపాటించారు. పార్టీలోని ముగ్గురు అగ్ర నేతల్లో ఖర్గే ఒకరని థరూర్ ప్రశంసించారు కూడా. మరోవైపు థరూర్ తనకు సోదర సమానుడని, విద్యాధికుడని ఖర్గే కొనియాడారు. ముఖ్య నేతల మద్దతును తాను కోరుకోలేదని, కార్యకర్తలే తన బలమని థరూర్ ప్రచారం సాగించారు. అందర్నీ కలుపుకొని పోతానని, తనకు సుదీర్ఘ అనుభవమున్నదని ఖర్గే చెప్పుకున్నారు. ఓటింగ్‌కు ముందు కూడా ఖర్గే, థరూర్‌లు ఫోన్‌లో ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. ఎవరు గెలిచినా, ఎవరుఓడినా పార్టీ కోసం ఐక్యంగా పని చేస్తామని థరూర్ స్పష్టం చేశారు.

**ఖర్గే గెలుపు నల్లేరు మీద నడకే..**

అధ్యక్ష ఎన్నికకు సంబంధించి రాష్ట్రాల నుంచి వస్తున్న బ్యాలెట్ బాక్సులను ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో భద్రపరుస్తున్నారు. సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను ఈ నెల 19నపోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తెరిచి లెక్కించనున్నారు. అయితే, లెక్కింపునకు ముందే బ్యాలెట్లన్నిటినీ ఒకే కుప్పగా చేయనున్నారు. దాంతో, ఏ రాష్ట్రం నుంచి ఎవరికి ఎన్ని ఓట్లు పడింది తెలిసే అవకాశం లేదు. పార్టీ అధిష్ఠానం ఏ అభ్యర్థికీ ప్రత్యక్ష మద్దతు ప్రకటించ లేదు. కానీ, ఖర్గేపట్ల అధిష్ఠానం సానుకూలంగా ఉన్నారన్న టాక్‌ఉంది. దాంతో, వారి అనుయాయులంతా అధిష్ఠానం స్వయంగా చెప్పకపోయినా.. ఖర్గేకే ఓటు వేసి ఉంటారని, దాంతో ఖర్గే విజయం నల్లేరుమీద నడకేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా ఈ నెల 19న కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరన్నది అధికారికంగా తేలిపోనున్నది.




సోమవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# 47 మంది

>> ప్రకటించారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ తరపున కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిజెపి తరఫున కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి రెడ్డి బరిలో ఉన్నారు. ఈ ముగ్గురి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. గత ఎన్నికలో మునుగోడులో 15 మంది పోటీ చేయగా... ఈసారి అభ్యర్థుల సంఖ్య మూడింతలు పెరిగింది. కాగా, స్వతంత్ర్య అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల కారణంగా ఓట్లు చీలిపోయే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీలఅభ్యర్థుల ఒకింత టెన్షన్ నెలకొంది.

## ప్రపంచ సుందరీమణుల్లో టాప్-9 దీపికా పదుకొనె

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ప్రపంచంలోనే అత్యంత అందమైన మహిళగా జోడీకామర్ గుర్తింపు పొందింది. భారత్‌నుంచి టాప్ పదిమంది ప్రపంచ అందగత్తెల్లో దీపికా పదుకొణె ఒక్కరే చోటుసంపాదించారు. బియాన్స్, కిమ్ కదర్షియాన్‌సైతం టాప్ పదిలోకివచ్చేసారు. బ్రిటన్‌కు చెందిన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ జూలియన్ డి సిల్వ ఈమేరకు అందమైన మహిళల వివరాలను ప్రకటించారు. పురాతన గ్రీక్‌టెక్నిక్‌లకు అధునాతన కంప్యూటరైజ్డ్ మ్యాపింగ్ స్ట్రాటజీని, అంటే గోల్డెన్ రేషియో ఆఫ్ బ్యూటీని జోడించి డిసిల్వ మహిళలకు స్థానాలు కేటాయిస్తుంటారు. దీపికా పదుకొణె తొమ్మిదవ ర్యాంకు సాధించింది. జెండయా, బెల్లా హాడిడ్, జోడీకామర్ మొదటి స్థానంకోసం పోటీపడ్డారు. జోడీకామర్ మొదటి స్థానంలో రాగా జెండయా, బెల్లా హాడిడ్ రెండు మూడుస్థానాల్లో ఉన్నారు. ముఖ కవళికలు, భౌతిక రూపం అన్నీ చూసిన తర్వాత ర్యాంకులను డిసిల్వ కేటాయిస్తుంటారు. జోడీ కామర్ 98.7పాయింట్ల స్కోరుసాధించింది.

# సిసోడియా లింక్‌లు!

>> మొక్కి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఇంటి నుంచి నుంచి బయలుదేరి నేరుగా రాజఘాట్‌కు వెళ్లి జాతిపిత సమాధికి నివాళులు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా సిబిఐ అధికారులు మనీష్ సిసోడియా ను పది గంటల పాటు అనేక అంశాలపై ప్రశ్నించి సమాధానాలను రాబట్టారు. ఇందులో ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రు అనే వ్యాపారితో వున్న పరిచయాలు, అతని ద్వారా తెలంగాణకు చెందిన బోయిన్‌పల్లి అభిషేక్ రావుకు అందిన 3.80 కోట్ల రూపాయల తాలూకు వివరాల గురించి సిబిఐ సిసోడియాను ప్రశ్నించినట్లు సమాచార ం. దీంతో పాటు అబ్కారీ పాలసీ అమలు సమయంలో ఆ తరువాత దీనిని రద్దు చేసిన సమయంలో ఎలాంటి లబ్ది పొందారనే అంశంపై సిబిఐ ప్రశ్నలు సంధించినట్లు తెలి సింది. 2021లో ఢిల్లీలో ఆప్ పార్టీ కొత్త మద్యం పాలసీని ఎందుకు అమలు చేసింది...? ఆ తరువాత ఎందుకు రద్దు చేసింది...? వీటి మధ్య నెలకొన్న పరిణా మాలు ఏమిటి..? దీనివల్ల సర్కారు ఆదాయానికి నష్టం వాటిల్లిన మాట నిజం కాదా...? అనే అంశాలపైనా సిసోడియాను సిబిఐ ప్రశ్నించినట్లు తెలిసింది. మద్యం పా లసీ అమలు వెనుక వున్న వారు ఎవరు...? ఇందులో ఆప్ నాయకులే వున్నారా...? తెలంగాణకు చెందిన మద్యం వ్యాపారులు, వారితో సన్నిహితంగా వున్న రాజకీయ నాయకుల పాత్ర ఏమిటి...? అనే కోణంలోనూ సిబిఐ అధికారులు సిసోడియాను ప్రశ్నించినట్లు తెలిసింది. మద్యం పాలసీ అమలు సమయంలో జరిగిన సమావేశానికి ఎవరెవరు హాజరయ్యారు...? ఈ సమావేశం ఎక్కడ నిర్వహించారు...? టెండర్ల ఖరారు ఎలా జరిగింది...? ఇందులో పాల్గొన్న వారు ఎవరు...? టెండర్ల ప్రక్రియలో వున్న షరతులు ఏమిటి...? అనే అంశాలపైనా సిబిఐ అధికారులు సిసో డియాను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ పాలసీలో అప్పటి ఢిల్లీ అబ్కారీ కమిషనర్ గోపీ కిషన్ పాత్ర ఏమిటి...? ఇందులో విజయ్ నాయర్ పాత్ర ఏమిటి...? అనే కో ణంలోనూ సిబిఐ సిసోడియాను ప్రశ్నించినట్లు తెలిసింది. విజయ్ నాయర్ ఆప్ కార్యకర్త కాగా అతనికి అనేక మద్యం దుకాణాలు వుండడం ఎలా సాధ్యమయ్యిందని, ఇందులో మీ పాత్ర ఏమిటి...? దీంతో పాటు ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ తివారి, అసిస్టం ట్ కమిషనర్ పంకజ్ భట్నాగర్‌ల పాత్ర ఏమిటి...? అనే దానిపైనా సిబిఐ వివరాలు సేకరించిందని తెలిసింది. మద్యం పాలసీ విషయంలో ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆ నంద్ తివారి, అసిస్టంట్ కమిషనర్ పంకజ్ భట్నాగర్‌లు అభ్యంతరం చేసిన మాట నిజమేనా...? ఒకవేళ వారు అభ్యంతరం తెలిపితే మీరు ఎందుకు ఆమోదం తెలిపారు...? అనే అంశాలపైనా సిబిఐ అధికారులు సిసోడియాను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్జున్ పాండే, విజయ్ నాయర్, దినేష్ అరోరాలకు మద్యం వ్యాపారులతో వున్న సంబంధాలు ఏమిటి...? అనే అంశాలపైనా సిసోడియాను సిబిఐ విచారించిందని తెలిసింది. మద్యంస్కాంలో సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అమిత్ అరోరా, దినేష్ అరోరా, అర్జున్ పాండేల పేర్లు వుండగా వీరంతా మనీష్ సిసోడియాకు సన్నిహితులు కావడంతో ఇదే విషయమై సిబిఐ అధికారులు సిసోడియాను ప్రశ్నించినట్లు తెలిసింది. కాగా సిసోడియా జవాబులపట్ల సిబిఐ అధికారులు సంతృప్తి చెందలేదని సమాచారం. దీనిపై ఆయనను మరోదఫా విచారించేందుకు సిబిఐ సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

**18-10-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
అష్టమి ఉ.09-12; పుష్యమి పూర్తి
వర్జ్యం మ.12-44 ల 02-30
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 728326
2nd Prize Rs.7000/- 15261
3rd Prize Rs.3500/-
02934 07015 27022 27573 38208
48065 57597 68471 90239 91992
4th Prize Rs.200/-
1694 2718 3024 3069 4865 6308 7185
7522 8454 9390
5th Prize Rs.100/-
0335 0870 2074 3095 4232 5068 6276
6740 8914 9272
6th Prize Rs.50/-
0007 1651 3040 4586 5956 7648 9040
0348 1654 3084 4594 6153 7829 9086
0402 1747 3092 4595 6155 7986 9192
0467 1919 3190 4680 6249 8062 9536
0493 1923 3294 4769 6316 8249 9619
0532 2094 3453 4812 6433 8285 9624
0612 2180 3522 5098 6815 8295 9628
0692 2316 3678 5383 6881 8379 9700
0742 2330 3823 5476 6955 8412 9761
0970 2741 3924 5513 7165 8426 9998
1115 2871 4271 5628 7181 8462
1302 2915 4364 5681 7250 8512
1512 2925 4379 5730 7534 8654
1568 2975 4453 5732 7571 8837
1635 3023 4496 5830 7623 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 348539
2nd Prize Rs.7000/- 49418
3rd Prize Rs.3500/-
04195 11749 19182 26588 35500
36354 37900 54810 96130 97882
4th Prize Rs.200/-
1131 1597 2530 3186 4938 5091 5974
6031 6652 7941
5th Prize Rs.100/-
1341 1878 1912 2882 3532 3613 4286
6983 8258 8398
6th Prize Rs.50/-
0020 1414 2719 4204 6272 7558 8914
0073 1604 2910 4305 6274 7777 9412
0189 1616 3103 4329 6297 7878 9500
0205 1667 3123 4471 6308 8070 9600
0352 1710 3134 4518 6323 8135 9699
0449 1926 3135 4537 6527 8274 9769
0483 1930 3317 4741 6540 8297 9825
0558 1984 3494 4744 6552 8473 9853
0607 2160 3500 4903 6565 8494 9922
0654 2203 3671 5003 6620 8529 9991
0869 2433 3691 5192 6748 8551
0916 2434 3800 5564 6795 8756
1119 2485 3961 5877 6825 8807
1124 2626 4066 5951 7010 8857
1135 2638 4190 6143 7368 8906

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:17/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 756258
2nd Prize Rs.7000/- 69183
3rd Prize Rs.3500/-
00302 02174 49812 59053 62191
68021 68974 71834 86668 90211
4th Prize Rs.200/-
0088 1608 1776 2006 2117 5479 5840
7654 8089 9995
5th Prize Rs.100/-
0488 0522 2128 3378 3471 4091 6139
6215 6731 6852
6th Prize Rs.50/-
0180 1504 2591 4438 5725 7101 8572
0242 1666 2880 4462 5759 7138 8630
0563 1667 2998 4498 5830 7159 8804
0608 1704 3213 4524 5974 7638 8911
0647 1805 3395 4739 5992 7726 9358
0682 1821 3478 4761 6069 7732 9484
0690 1890 3559 4794 6076 7934 9509
0741 1932 3576 4863 6105 8056 9831
0873 2015 3736 5017 6211 8065 9843
0909 2123 3866 5042 6250 8098 9881
1128 2257 4114 5117 6323 8120
1168 2303 4119 5321 6466 8191
1224 2429 4210 5566 6650 8288
1296 2439 4247 5616 6773 8306
1374 2510 4426 5673 7007 8513

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 134987
2nd Prize Rs.7000/- 70149
3rd Prize Rs.3500/-
14475 16914 22988 25703 26441
26789 47890 61379 67412 84996
4th Prize Rs.200/-
1131 1433 2830 4530 5660 5816 6089
6457 8191 8825
5th Prize Rs.100/-
0500 2549 3608 5612 5688 6090 8167
8207 8689 8966
6th Prize Rs.50/-
0139 1630 2947 4103 5753 7143 9157
0225 1710 2966 4130 5764 7153 9166
0242 1927 2991 4150 5784 7251 9168
0292 2103 3033 4334 5946 7280 9383
0371 2127 3074 4385 6104 7317 9426
0565 2282 3236 4574 6150 7456 9685
0657 2455 3312 4589 6466 7481 9840
0665 2472 3694 4614 6550 7489 9871
0679 2475 3811 4742 6608 7656 9931
0691 2542 3853 4956 6703 7676 9983
0830 2699 3876 5076 6762 7975
1158 2731 3880 5324 6772 8291
1205 2768 3893 5448 6848 8377
1278 2814 4084 5456 6931 8445
1414 2900 4088 5517 7088 8897

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 547542
2nd Prize Rs.7000/- 54879
3rd Prize Rs.3500/-
09763 16267 39775 42649 51638
61039 62319 67612 72924 78302
4th Prize Rs.200/-
0869 1700 3165 4627 5667 6289 7693
8447 8510 9410
5th Prize Rs.100/-
0483 0759 2614 2719 3143 6179 6302
8394 9340 9544
6th Prize Rs.50/-
0136 2266 3683 4770 5920 7334 9153
0224 2435 3773 4807 6000 7366 9177
0318 2443 3870 4857 6085 7372 9299
0354 2537 3939 4894 6106 7746 9454
0407 2656 3980 4987 6386 7847 9599
0736 2693 4068 4989 6461 7931 9638
1000 2736 4110 5019 6550 8061 9671
1295 3153 4399 5177 6592 8149 9759
1411 3346 4414 5220 6613 8153 9778
1538 3419 4439 5304 6698 8315 9929
1761 3439 4495 5315 6867 8482
1834 3487 4523 5349 6909 8563
1870 3609 4592 5462 7009 8753
2061 3630 4595 5805 7205 8850
2251 3672 4675 5817 7282 8930

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 215946
2nd Prize Rs.7000/- 99179
3rd Prize Rs.3500/-
12133 28908 45155 60454 66000
77650 83314 84072 85298 99086
4th Prize Rs.200/-
1231 2501 2620 3773 4038 4260 4450
5061 7222 9851
5th Prize Rs.100/-
0119 1494 3303 3610 5129 5832 5975
6294 8340 9088
6th Prize Rs.50/-
0691 2067 3595 4705 5820 6808 8628
0737 2125 3719 4710 5903 6841 8724
0986 2261 3742 4778 5920 7054 8765
1030 2285 3868 4841 6026 7113 9031
1081 2363 3874 4899 6036 7124 9323
1090 2581 4061 5009 6103 7209 9439
1130 3223 4265 5021 6146 7231 9502
1277 3264 4273 5257 6226 7386 9636
1335 3285 4388 5262 6227 7394 9723
1615 3320 4444 5317 6236 7659 9800
1703 3431 4481 5396 6278 8007
1719 3442 4576 5504 6291 8359
1721 3453 4626 5597 6337 8440
1788 3466 4634 5776 6718 8454
1849 3501 4682 5786 6789 8478

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 378516
2nd Prize Rs.7000/- 57693
3rd Prize Rs.3500/-
15575 16512 29516 37836 40005
41766 69861 78663 84398 89849
4th Prize Rs.200/-
2262 2290 2294 3531 4758 5260 7055
7909 9034 9295
5th Prize Rs.100/-
1709 2996 3950 5634 6410 6819 8109
8157 8583 9882
6th Prize Rs.50/-
0037 2396 4154 5273 7222 8397 9167
0043 2577 4235 5322 7334 8442 9170
0085 2624 4259 5323 7424 8520 9202
0503 2650 4282 5628 7435 8532 9260
0668 2743 4293 5679 7553 8559 9287
0803 2782 4342 5813 7573 8661 9344
1058 2842 4352 6215 7690 8796 9407
1295 3106 4785 6339 7733 8825 9606
1545 3500 4890 6555 7855 8876 9928
1551 3776 4972 6738 7935 8911 9996
1661 3873 5037 6805 7944 8939
1736 3899 5048 6828 8099 9014
2037 3907 5174 6962 8192 9050
2279 3939 5202 7047 8195 9086
2363 4103 5217 7187 8283 9110

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 234128
2nd Prize Rs.7000/- 41490
3rd Prize Rs.3500/-
11239 14633 47001 52415 56894
57967 66100 74998 81747 92434
4th Prize Rs.200/-
3109 3140 3426 3439 4402 5035 5496
8119 9318 9769
5th Prize Rs.100/-
0555 2502 2819 3928 4183 4439 5051
5150 5807 9647
6th Prize Rs.50/-
0015 1683 3186 5045 6085 7650 9212
0181 1772 3204 5055 6136 7692 9462
0312 1853 3255 5082 6199 7783 9563
0342 1960 3372 5108 6221 7870 9693
0353 1983 3375 5179 6509 8085 9729
0480 2083 3501 5209 6560 8126 9740
0597 2182 3568 5260 6747 8231 9748
0925 2214 3595 5374 6785 8306 9768
1115 2375 3654 5437 6834 8351 9790
1175 2477 3856 5450 6863 8597 9846
1285 2518 3908 5528 6876 8601
1302 2554 4200 5573 7142 8631
1323 2581 4703 5683 7300 8633
1338 2772 4847 5749 7391 8991
1448 2879 4872 5876 7466 9020

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 454939
2nd Prize Rs.7000/- 72109
3rd Prize Rs.3500/-
13668 19088 26489 29365 29426
41735 62617 69884 91020 95082
4th Prize Rs.200/-
1470 2911 4473 6448 6638 6732 6989
7319 7721 9328
5th Prize Rs.100/-
1657 2421 2716 4611 4620 6500 6581
7875 7979 8871
6th Prize Rs.50/-
0021 1528 3177 4726 6269 7678 9323
0033 1583 3201 4829 6420 7919 9339
0035 1666 3266 4871 6453 7993 9370
0036 1675 3303 5196 6558 8149 9428
0468 1713 3353 5342 6647 8169 9552
0609 1714 3358 5483 6650 8206 9609
0782 1906 3409 5605 6659 8273 9841
0796 2360 3822 5690 6823 8322 9857
0806 2362 3835 5919 7006 8407 9882
0875 2732 3855 5978 7039 8472 9914
1174 2741 3932 6044 7317 8731
1485 2745 3971 6096 7339 8798
1496 2811 4158 6149 7434 9000
1521 2821 4332 6228 7456 9051
1524 3076 4391 6242 7635 9193

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 137402
2nd Prize Rs.7000/- 65609
3rd Prize Rs.3500/-
02992 19298 21570 34712 34762
69037 73184 85944 89381 90358
4th Prize Rs.200/-
0983 5959 6389 6525 7123 7719 8651
8753 8846 8903
5th Prize Rs.100/-
1143 5532 5826 6259 6589 7257 8917
9056 9345 9592
6th Prize Rs.50/-
0065 0961 2856 4236 5899 7356 9012
0099 1013 2859 4470 5964 7417 9063
0135 1037 2968 4489 6095 7467 9319
0197 1076 3015 4548 6210 7501 9535
0271 1077 3062 4829 6410 7508 9631
0420 1169 3179 4952 6417 7521 9658
0465 1253 3298 4970 6431 7555 9738
0512 1493 3348 5234 6440 7594 9758
0606 1495 3878 5236 6712 7697 9759
0639 1556 3890 5372 6762 7739 9819
0712 1641 3903 5378 6907 8042
0813 1894 4027 5538 7036 8426
0900 2077 4047 5615 7076 8741
0921 2533 4112 5736 7251 8808
0960 2671 4136 5764 7317 8879

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 237177
2nd Prize Rs.7000/- 48648
3rd Prize Rs.3500/-
15110 26247 37319 48428 59981
61533 72121 72700 83321 94744
4th Prize Rs.200/-
0154 0164 2814 4568 4906 5076 7406
8946 9141 9854
5th Prize Rs.100/-
2074 3132 3256 4842 5055 7282 7784
8433 8507 9930
6th Prize Rs.50/-
0145 1194 2997 4185 5595 7113 9006
0269 1637 3002 4252 5775 7297 9076
0320 1691 3004 4349 5816 7447 9103
0327 1787 3232 4484 5911 7530 9133
0424 1824 3247 4485 6056 7797 9225
0481 2122 3630 4487 6191 7817 9294
0493 2176 3655 4699 6238 7957 9527
0503 2249 3714 4982 6383 8066 9874
0689 2284 3867 5094 6683 8231 9882
0774 2461 3924 5310 6689 8250 9946
0908 2483 3932 5430 6720 8521
0915 2573 3966 5455 6827 8533
0934 2643 4119 5462 6838 8656
1080 2731 4144 5520 6843 8764
1109 2837 4172 5585 7100 8876

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 647828
2nd Prize Rs.7000/- 69419
3rd Prize Rs.3500/-
14861 25613 36293 47113 58562
69813 71660 82525 82952 93209
4th Prize Rs.200/-
0047 1442 2886 3499 4886 5265 7735
8368 8992 9772
5th Prize Rs.100/-
0777 1039 2883 3553 3971 4610 4635
8447 8728 9742
6th Prize Rs.50/-
0320 1861 3385 5123 6902 8063 9235
0409 1982 3433 5326 6903 8152 9334
0436 2026 3751 5433 6929 8207 9494
0601 2050 3765 5645 6966 8247 9497
0729 2116 3805 5696 7011 8258 9561
0757 2172 3999 5712 7059 8266 9618
0844 2448 4195 5968 7112 8301 9749
0902 2678 4402 5989 7348 8350 9854
0955 2722 4533 6030 7450 8367 9943
1184 2744 4614 6077 7593 8539 9975
1251 2903 4666 6214 7835 8615
1377 2908 4688 6538 7899 8731
1487 2913 4822 6540 7930 9000
1541 3086 4823 6545 8024 9011
1711 3256 4865 6742 8027 9016

# చంద్రచూడ్ నియామకం

>> వ్యవహరించారు. జస్టిస్ చంద్రచూడ్ రెండోతరం న్యాయమూర్తిగా వచ్చారు. ఆయన తండ్రి జస్టిస్ వైవిచంద్రచూడ్‌కూడా దేశ 16వ ప్రధానన్యాయమూర్తిగా పనిచేసారు. సుదీర్ఘకాలం వైవి చంద్రచూడ్‌పనిచేసారు .కొత్తచీఫ్‌జస్టిస్ 2016 మే 13వ తేదీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసారు. ఆయన జ్యుడిషియల్‌కెరీర్‌ను బాంబే హైకోర్టులో న్యాయమూర్తిగా 2000వ సంవత్సరం మార్చి 29నుంచి ప్రారంభించారు. 1998 నుంచి బాంబే హైకోర్టు బెంచ్‌కు నియమితులయ్యేంతవరకూ ఆయన అదనపు సొలిసిటర్‌జనరల్‌గాపనిచేసారు. బాంబే హైకోర్టు 1998 జూన్‌లో ఆయన్ను సీనియర్ న్యాయవాదిగా ప్రకటించింది. బోధనారంగంలోను, ప్రాక్టీసుపరంగా కూడా డివైచంద్రచూడ్ విశేష అనుభవం కలిగిన ప్రముఖులు.

# బిజెపిలో చేరుతున్నా

>> తరుణ్‌చుగ్, కేంద్ర మంత్రుల సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ అడుగడుగునా అవమానాలు ఎదుర్కొన్నానన్నారు. సిఎం కెసిఆర్ కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం అన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసమే బిజెపిలో చేరుతున్నానని అన్నారు. కెసిఆర్‌ను కలవడం టిఆర్ఎస్ నేతలకు ఒక ఉద్యమంలా మారిందన్నారు. భువనగిరి పార్లమెంటు అభివృద్ధిలో కేంద్ర పాత్ర ఉందన్నారు. పార్టీలకు అతీతంగా మోడీ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించిందన్నారు. నా రాజకీయ జీవితం కోసం కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసమే పార్టీలో చేరుతున్నానన్నారు. ఫైర్ బ్రాండ్ బండి సంజయ్, నడ్డా, అమిత్ షాల ఆహ్వానం మేరకు బిజెపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదం నాకు నచ్చిందన్నారు. ఉద్యమకారులన్న బిజెపిలోకి రావడం గర్‌హాపసీని తలపిస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ తెలంగాణ ద్రోహుల పార్టీగా మారితే నిజమైన ఉద్యమాలకు బిజెపి వేదిక అయిందన్నారు. స్వలాభం కోసం కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసమే బూర నర్సయ్యగౌడ్ బిజెపిలో చేరుతున్నారన్నారు. నిజాయితీకి మారు పేరు అన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నర్సయ్య లాంటి నేతలు కెసిఆర్‌ను కలిసే పస్థితి లేదన్నారు. మునుగోడులో టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దుబ్బాక, హుజురాబాద్‌కు కేంద్రంఇచ్చిన నిధులపై ఎన్నికల సమయంలోనే గ్రామగ్రామానికి వెళ్లి స్పష్టత ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు కెసిఆర్ ఇవ్వడం లేదన్నారు. ఫాంహౌజ నుంచి కెసిఆర్‌ను ఇందిరాపార్కుకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిది అన్నారు. భారత్ రాష్ట్ర సమితి అధినేతనని చెప్పుకున్న కెసిఆర్‌ను మునుగోడు ఎన్నికల్లో ఒక గ్రామనికి పరిమితం చేసిన ఘనత బిజెపిది అన్నారు. దుబ్బాక, హుజురాబాద్ నియోజకవర్గాలకు కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వదిలే ప్రసక్తి లేదన్నారు. మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ మధ్యాహ్నం అశోక్‌నగర్‌లోని ఎంపి లక్ష్మణ్‌తో భేటి అయ్యారు. మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం మునుగోడు ఉపఎన్నిక, పార్టీలో చేరే అంశంపై చర్చించారు.

# సాగులో స్వయం సమృద్ధి

>> నిధులు మొత్తం డిబిటి విధానంలో రైతులు ఖాతాలకు సమ అవుతాయన్నారు. దేశంలోని యూరియా ఫ్యాక్టరీలు అంతకుముందు మూసివేయాల్సి వచ్చిందని దిగుమతిదారులకు లబ్దిచేకూర్చేందుకు ఈ విధానం నడిచిందన్నారు. 2014తర్వాతప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించామన్నారు. నానో యూరియా వంటివి రైతులకు యూరియా కొరతను తీరుస్తుందని చెప్పారు. ఎరువులన్నింటినీ 'భారత్'బ్రాండ్‌పేరుతో రైతులకు చేరువచేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రధాన ఎరువులరవాణా ఖర్చులు తగ్గుతున్నందున ఎరువుల ధరలు కూడా తగ్గుతాయని అన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికతను అమలుచేయాలన్నారు. 22 కోట్ల భూమిసంరక్షణ కార్డులను రైతులకు అందచేయాలన్నారు. ఇపుడు భూమి పటుత్వంకూడా తెలుస్తుందన్నారు. తద్వారా వాతావరణ పరిస్థితులను తట్టుకుని నిలిచే కొత్త వంగడాలను ఉత్పత్తిచేసేందుకు వీలవుతుందన్నారు. 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీటి వినియోగంలో హేతుబద్ధంగా ఉండాలని, ఒక్కొక్క నీటిబొట్టుకు మరింత పంట అన్న విధానం అమలుచేస్తుందన్నారు. సూక్ష్మనీటిపారుదలను అభివృద్ధిచేస్తుందని, 70 లక్షల హెక్టార్లు ఈ విధానంపరిధిలోకి వచ్చినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లలో రైతులు ఈవిధానం అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాఖండ్‌నుంచి వస్తున్న డ్రాగన్ పండ్లు, ఇతర చిరుధాన్యాలువిదేశీ మార్కెట్లకు వెళుతున్నట్లు ఆయన అభినందించారు. వ్యవసాయ మార్కెట్లను ఆధునీకరించామని దీనివల్ల రైతులు తమ ఉత్పత్తులను ఇంటివద్దనుంచే విక్రయించుకోగలుగుతారన్నారు. 3వేలకుపైగా స్టార్టప్‌లు వ్యవసాయరంగంలో పనిచేస్తున్నాయన్నారు. ఇవన్నీ కూడా భారత్ వ్యవసాయరంగం రూపురేఖలే మార్చివేస్తాయన్నారు. సబ్సిడీలపైమనం దేశంలో ఈ ఏడాది 2.5 లక్షలకోట్లు ఖర్చుచేస్తున్నామని, అందువల్లనే వ్యవసాయరంగంలో స్వయంసమృద్ధిని సాధించాల్సి ఉందన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**వృషభం:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. సమయస్ఫూర్తితో వ్యవహరించండి.

**మిథునం:** అనుకోని బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీరుతుంది. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**సింహం:** స్వగృహ రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** దీర్ఘకాలిక రుణాలు అనూహ్యంగా రద్దు అవుతాయి. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో వత్తిడి అధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా. చర్చలు వాయిదా.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. నూతన వాహన ప్రాప్తి.

**మీనం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.00 కోట్లు
మరణాలు-65.71 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2056
మరణాలు - 6

**తెలంగాణలో**
తాజా కేసులు- 77
మృతులు -0

# 21 నుంచి ఎంసెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

### 23 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంసెట్-2022 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ 21 నుంచి ప్రారంభం కానుంది. 22న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. 21న స్లాట్ బుక్ చేసుకోవాలి.. 22న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 21 నుంచి 23 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 26న ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపును చేపడతారు. 26 నుంచి 28 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయనున్నట్టు తెలిపారు. ఎంసెట్-2022 ఇంజనీరింగ్ విభాగంలో సెకండ్ ఫేజ్ సీట్లను ఆదివారం చేశారు. సెకండ్ ఫేజ్‌లో 21,136 మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 14,202 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# ప్రతి జిల్లాకో కిసాన్ సమృద్ధి కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్రం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** పిఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ 600 పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించడం హర్షణీయం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. పిఎం కిసాన్ సమ్మేళన్‌లో భాగంగా తెలంగాణలోని ప్రతి జిల్లాకు ఒక కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం కింద తెలంగాణతో సహా దేశంలో 3.30లక్షల ఎరువుల రిటైల్ దుకాణాలను దశలవారీగా పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మార్చేందుకు ప్రణాళికకు అంకురార్పణ జరగడం చారిత్రా త్మకం అన్నారు.
విత్తనాలు, ఎరువులు, భూసార పరీక్షల సమాచారంతోపాటు ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఒకేదేశం ఒకే ఎరువలు విధానంలో భాగంగా భారత్ పేరుతో యూరియా బ్యాగ్‌లను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం ప్రారంభించడం సంతోషదాయకం అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశ వ్యాప్తంగా రైతులకు 12వ విడత కింద రూ.16వేల కోట్ల నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోడి విడుదల చేయడం సంతోషం అన్నారు. తాజాగా తెలంగాణలో 25లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా నగదు ఖాతాలోకి బదిలీ అవుతుందన్నారు. దేశంలో అర్హులైన రైతు కుటుంబాలకు పిఎం కిసాన్ కింద ఇప్పటి వరకు రెండు లక్షల కోట్లు విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలలో వ్యవసాయ బడ్జెట్‌ను ఏకంగా నాలుగు రెట్లు పెంచిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానిది అన్నారు. అంతర్జాతీయంగా రసాయన ఎరువుల ధరలు పెరిగినా, రైతులపై భారం పడకుండా సబ్సిడీలు ఇస్తుందన్నారు. పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాల పేరుతో నాబార్డు ద్వారా 18లక్షల కోట్లు అందిస్తునన ప్రభుత్వం బిజెపి అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం నిరంతరం రైతుల అభ్యన్నతి కోసం,



భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలబెట్టేందుకు పాటుపడుతుందనే దానికి ఇదొక నిదర్శనం అన్నారు. రైతులకు మోడి ప్రభుత్వం అందిస్తున్న పతకాలు, సబ్సిడీలు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుండం దురదృష్టకరం అన్నారు. తెలంగాణలో భూసార పరీక్షలకు నిధులు మంజూరు చేసినా కెసిఆర్ ప్రభుత్వం దారి మళ్లించడం సిగ్గుచేటు అన్నారు. పిఎం కిసాన్ మాన్ ధన్ యోజన పథకంలో భాగంగా 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు రూ.3000 పెన్షన్ ఇచ్చే గొప్ప పథకాన్ని కేంద్రం మూడు సంవత్సరాల క్రితమే అంకురార్పన చేసినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం దీనిపై రైతలుకు అవగాహన కల్పించకపోవడం గర్హనీయం అన్నారు. ఈ పతకం ద్వారా యేటా వేలాది మంది రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది. ఇదే జరిగితే బిజెపికి పేరొస్తుందని అక్కసుతో కెసిఆర్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతుండటం సిగ్గు చేటు అన్నారు.

## ప్రధాని మోడీ నోబెల్‌కు అర్హులే.. ఏ కేటగిరీలో మరి?

### మంత్రి కెటిఆర్ ప్రశ్న

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోబెల్ బహుమతికి అర్హులే అని, మరి ఏ కేటగిరిలో దక్కొం చంటూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. కొవిడ్ వ్యాక్సిన్ కనుగొన్నం దుకు మెడిసిన్ విభాగంలో ఇవ్వాలా? నోట్ల రద్దు, స్విస్ బ్యాంకుల్లో నల్లధనం తీసుకుని వచ్చినం దుకు ఆర్థిక శాస్త్రంలో ఇవ్వాలా? రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆరుగంటలపాటు ఆపినందుకు శాంతి విభాగంలో ఇవ్వాలా? రాడార్ థియరీకి ఫిజిక్స్‌లో ఇవ్వాలంటూ అంటూ మంత్రి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ కంటె ముందు మంత్రి కెటిఆర్ మరో ట్వీట్ చేశారు. కొవిడ్ వ్యాక్సిన్‌ను మన దేశంలో మోడీనే కనిపెట్టారంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల విడియోను కెటిఆర్ ట్వీట్ చేశారు. ఇక కొవిడ్ వ్యాక్సిన్‌ను కనిపెట్టిన మోడీకి నోబెల్ బహుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడిసిన్, సైన్స్‌లో నోబెల్ కోసం పోరా టం చేయాలన్నారు. కొవిడ్ వ్యాక్సిన్‌ను మోడీ కనుగొన్నాడని ఆయన కేబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి చెప్పిన విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు. మోడీ కేబినెట్ మిత్రులందరూ చాలా తెలివివంతులన్నారు. ఇది అంగీకరించాల్సిన విషయం అన్నారు. ముఖ్యంగా కిషన్‌రెడ్డి తెలివిమంతుడూ అంటూ ట్వీట్ చేశారు.



## ఇతర రాష్ట్రాల వాహనాలకు తెలంగాణలో రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల వాహనాలు తెలంగాణలో తిరగాలంటే ఇక్కడి రిజిస్ట్రేషన్ తప్పనసరిగా ఉండాలనే నిబంధనను రవాణా శాఖ తప్పనిసరి చేసింది. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సైతం ఇతర రాష్ట్రాల వాహనాలు ఇబ్బడి ముబ్బడిగా తిరుగుతున్నాయి. హైదరాబాద్‌లో అయితే రోజు రోజుకూ ఇతర రాష్ట్రాలకకు చెందిన వాహనాలు కోకొల్లలుగా వస్తున్నాయి. వీటిలో కొన్నింటికి ఆయా రాష్ట్రాల రవాణా శాఖ అధికారుల వద్ద నుండి నిరభ్యంతర పత్రాలు (ఎన్ఒసి) తీసుకొచ్చి తెలంగాణలో స్వేచ్ఛగా తిప్పుతున్నారు. ఈ విధంగా ఒక్క హైదరాబాద్‌కు ఏటా దాదాపు 20 వేల వాహనాలు వస్తున్నట్లు అంచనా. వీటిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవే కావడం విశేషం. అయితే ఇది ఏమాత్రం సరికాదని తెలంగాణ రవాణా శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వాహనాలు కొతీసుకువస్తే సంబంధిత వాహనదారుని చిరునామా ఆధారంగా రవాణా శాఖ కార్యాలయంలో వీటి వివరాలను తెలియచేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పన్ను బకాయిలు, పీజులు పెండింగ్‌లో ఉంటే వాటిని చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ చెల్లించిన తదుపరి తెలంగాణ రిజిస్ట్రేషన్‌కు సైతం వెంటనే మార్పు కోవాలని వివరిస్తున్నారు. తమ రాష్ట్రాల్లో వాహానానికి లైఫ్ టాక్స్ చెల్లించామని, తెలంగాణలో మళ్లీ ఎందుకు కట్టాలంటూ పలువురు రవాణా శాఖ నిబంధనలను విస్మరిస్తున్నారు. కానీ అక్కడ లైఫ్ టాక్స్ చెల్లించినా తెలంగాణలోకి వచ్చాక వాహనం ఖరీదు ఆధారంగా పన్ను కట్టాల్సిందేనని తేల్చిచెబుతున్నారు.

**తమ రాష్ట్రంలో లైఫ్ ట్యాక్స్ చెల్లించినా, ఇక్కడా కట్టాల్సిందే : రవాణా శాఖ**

## గణనీయంగా పెరుగుతున్న ఖనిజ ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు నెలల్లో ఖనిజ ఉత్పత్తి 6.1 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాది ఇదే కాలానికి ఖనిజ ఉత్పత్తి 3.3 శాతం తక్కువగా ఉంది. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం) తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం జూలైలో ముఖ్యమైన ఖనిజాల ఉత్పత్తి స్థాయి బొగ్గు 603 లక్షల టన్నులు, లిగ్నైట్ 33 లక్షల టన్నులు, సహజ వాయువు 2811 మిలియన్ క్యూబిక్ మీటర్లు, పెట్రోలియం (ముడి) 25 లక్షల టనునలు, బాక్సైట్ 1,526 వేల టన్నులు, క్రోమైట్ 192 వేల టన్నులు, కాపర్ కాంక్ 9 వేల టన్నులు, బంగారం 93 కిలోలు, ఇనుప ఖనిజం 155 లక్షల టన్నులు, లీడ్ కాంక్ 29 వేల టన్నులు, మాంగనీస్ ఖనిజం 153 వేల టన్నులు, జింక్ కాంక్ 127 వేల టన్నులు, సున్నపురాయి 306 లక్షల టనునలు, ఫాస్ఫరైట్ 160 వేల టన్నులు, మాగ్నసైట్ 10 వేల టన్నులు, డైమండ్ 22 క్యారెట్లు చొప్పున ఖనిజం ఉత్పత్తి అయింది. ఈ ఏడాది జూలై నెలలో గత ఏడాది ఇదే నెలకన్నా సానుకూల వృద్ధిని చూపుతున్న ముఖ్యమైన ఖనిజాల్లో ఫాస్ఫొరైట్ 39.3 శాతం, బొగ్గు 11.2 శాం, కాపర్ కాంక్ 8.8 శాతం, జింక్ కాంక్ 5.9 శాతం వృద్ధి సాధించింది. అయితే ఇదే సమయంలో వివిధ ఖనిజాల ఉత్పత్తిలో ప్రతికూల వృద్ధి రేటు నమోదు అయ్యింది. అటువంటి ప్రతికూల వృద్ధి రేటు చూపిన ఇతర ముఖ్యమైన ఖనిజాల్లో ఇనుప ఖనిజం -21.5 శాతం, మాంగనీస్ -17.9 శాతం, లిగ్నైట్ -16.6 శాతం, బంగారం -10.6 శాతం, మాగ్నసైట్ -10.5 శాతం, క్రోమైట్ -9.0 శాతం, బాక్సైట్ -1.4 శాతం, సహజ వాయువు -0.3 శాతం మేర ప్రతికూల వృద్ధి రేటు నమోదయినట్లు బ్యూరో ఆఫ్ మైన్స్ వెల్లడించింది.

# నైజీరియాలో వరదల బీభత్సం

### 600 మంది మృతి, లక్షలాదిమంది నిరాశ్రయులు



**అబూజా, అక్టోబరు 17:** నైజీరియాలో వరదలు విలయ తాండవం చేస్తున్నాయి. వరదల వల్ల 600 మందికిపైగా ప్రజలుప్రాణాలు కోల్పోయారు. పట్టణాలు, గ్రామాలు నీట మునిగి లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు. అక్కడి ప్రజ లు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అక్కడి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలను కాపాడే పనిలో పడ్డారు. నైజీరియా మానవతా వ్యవహారాలు విపత్తునిర్వహణ మంత్రి సదియా ఉమర్‌ఫరూక్ వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించేప్రజలను సురక్షిత ప్రాంతాకలు తరలించాలని అధికారులను ఆదేశించారు. దురదృష్టవశాత్తు 603 మంది ప్రాణాలు కోల్పోయారని, 82వేలకంటే ఎక్కువ ఇళ్లు, 1.10 లక్షల హెక్టార్ల పంట భూమి పూర్తిగా నాశనం అయిందని ఆయన తెలిపారు. ఇప్పటికే లక్షలాది మంది తమ ఇళ్లను విడిచి పెట్టి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. దేశంలోని 36 రాష్ట్రాల్లో 27 రాష్ట్రాలపై ఈ వరద ప్రభావం పడింది. అయితే ఇంతస్థాయిలో వరదలు సంభ వించడానికి భారీ వర్షాలు వాతావరణమార్పులే కారణమని సంబంధిత అధికారులు చెపుతున్నారు. నవంబరు చివరివరకూ వరదలు ఉంటాయని నైజీరియా వాతావరణ సంస్థ హెచ్చరించింది. పదేళ్లక్రితం ఇలాగే వరదలు సంభవించి సుమారు 360 మంది చనిపోగా రెండులక్షలమంది నిరాశ్రయులయ్యారు.



## స్వీడన్‌లో సంకీర్ణ ప్రధానిగా ఉల్ఫ్‌క్రిస్టర్‌సన్

**స్టాక్‌హోమ్, అక్టోబరు 17:** స్వీడన్ పార్లమెంటులో జరిగిన ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వ అధిపతిగా కన్సర్వేటివ్ మోడ రేట్ పార్టీ నేత ఉల్ఫ్‌క్రిస్టర్‌సన్‌ను ఎన్నుకున్నారు. సంకీర్ణ ప్రభు త్వంలో ఈసారి క్రిస్టర్‌సన్‌కు విప్లవ అతివాద పార్టీకూడా మద్దతిచ్చింది. 59 ఏళ్లక్రిస్టర్‌సన్ 176 మంది సభ్యులున్న పార్లమెంటులో 173 మంది ఎన్నుకున్నారు. మంగళవారం ఆయన లాంఛనంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తారు. మూడు పార్టీల సంకీర్ణ కూటమిగా ఏర్పడిన ఈప్రభుత్వంలో క్రిస్టర్‌సన్‌కు భారీ మెజార్టీ లభించింది. క్రిస్టర్‌సన్ తన పార్టీతోపాటే లిబరల్స్, క్రిస్టియన్ డెమొక్రాట్లతోకూడా ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అతివాద సిద్ధాంతాలతో ఒకరకంగా చెప్పాలంటే ఉగ్రవాద తరహాలో స్వీడన్ డెమొక్రాట్లపార్టీ 1980లో వెలుగులోకి వచ్చింది. 2005లో జిమ్మీ అకేస్సన్ పార్టీ బాధ్యతలుస్వీకరించిన తర్వాత విప్లవ హింసాత్మక భావాలున్న సభ్యులను నిష్కర్షగా బహిష్కరించి పార్టీని ప్రక్షాళనచేసారు. అలాగే క్రిస్టర్‌సన్‌తో జరిగిన ఒప్పందంలో స్వీడన్ డెమొక్రాట్లకు కేబినెట్‌స్థానాలు ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా తెచ్చారు. వలసవిధానాలు, నేరన్యాయవ్యవస్థపై తన పార్టీచేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం ఏర్పాటులో ప్రభావితంచేసింది. ప్రస్తుత ప్రధానిగా ఉన్న మాగ్దెలేనా అండర్సన్‌స్థానంలో ఇపుడు కొత్తప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఇప్పటివరక సోషల్ డెమొక్రాట్లు అధికారంలో ఉంటే ఇపుడు వారంతా ప్రతిపక్షంలోకి వెళ్లాల్సి వస్తోంది.

# దురంతో ఎక్స్‌ప్రెస్ రైల్‌లో భారీ దోపిడీ

- మంగళసూత్రాలుసహా విలువైన వస్తువుల్ని ఎత్తుకెళ్లిన దొంగలు



**పాట్నా, అక్టోబరు 17 :** ఢిల్లీ..హౌరా మార్గంలో ప్రయాణించే దురంతో ఎక్స్‌ప్రెస్ రైల్లో భారీ దోపిడీ జరిగింది. ఆదివారం తెల్లవారుజామున 2..3 గంటల మధ్య జరిగిన ఈ ఉదంతం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. పాట్నా స్టేషన్ నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. దోపిడీకి ముందు రైలు నిలిపివేయబడింది. ఎవరో ఎమర్జెన్సీ చైన్ లాగడంతో రైలు నిలిపివేసినట్లు సిబ్బంది తెలిపారు. ఆయుధాలు ధరించిన దాదాపు 35మంది దొంగలు బయట నుంచి ఒక్కసారిగా బోగీల్లోకి చొరబడి ప్రయాణికులను బెదిరించి దోపిడీకి పాల్పడ్డట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రయాణికుల వద్ద ఉన్న విలువైన వస్తువుల్ని ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకించి మహిళా ప్రయాణికుల నుంచి మనీ పర్సులు, మంగళసూత్రాలుసహా విలువైన వస్తువుల్ని దొంగలు ఎత్తుకెళ్లారు. దోపిడీ ఘటనను రైల్వే అధికారులు ధ్రువీకరించారు. మొత్తం 6,7 బోగీల్లోని ప్రయాణికులను దొంగలు దోచుకున్నారు. ఎసి, నాన్ ఎసి బోగీల్లోనూ దోపిడీ జరిగింది. ఒక్కో బోగీలోకి ఐదు నుంచి 8మంది వరకూ దొంగలు చొరబడి ప్రయాణికులను తుపాకులతో బెదిరించి దోపిడీకి పాల్పడ్డారు. బాధితుల్లో పదిమంది వరకూ వేలాది రూపాయాల విలువైన వస్తువుల్ని కోల్పోయినట్లు తెలుస్తోంది. దోపిడీ అనంతరం సాయుధులైన దొంగలు అక్కడి నుంచి చీకటి ప్రాంతంలోకి పారిపోయారని ప్రయాణికులు తెలిపారు. ఈ సంఘటనతో బీహార్ మరోసారి జంగిల్ రాజ్‌ను తలపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ అనలిటిక్స్ అండ్ టెక్నాలజీ ఎక్సలెన్స్ సెంటర్

### మంత్రి కెటిఆర్‌తో రోచేఫార్మా ఎండి, సిఇఒ ఇమ్మాన్యుయేల్ సమావేశం




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** హైదరాబాద్‌లో గ్లోబల్ అనలిటిక్స్ అండ్ టెక్నాలజీ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు రోచే ఫార్మా సంస్థ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో రెండో డేటా అనలిటిక్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. నగరంలో డేటా సైన్స్,అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ సంబంధిత సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టనుంది. ఇందులో భాగంగా సోమవారం ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో రోచే ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సింపన్స్ ఇమ్మాన్యుయేల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ... రోచే ఫార్మా తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లను స్థాపించడానికి హైదరాబాద్‌ను ఎంచుకోవడం గర్వ కారణంగా ఉందన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థలను, అత్యంత నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన నిపుణులు, అత్యాధునిక మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. ప్రభుత్వం గ్లోబల్ ఇన్నోవేషన్,కెపాబిలిటీ సెంటర్‌లకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

# పార్టీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌లో వర్గపోరు

### గాంధీభవన్ వద్ద మాజీ మంత్రులు పొన్నాల, దామోదర నిరసన

### సర్ది చెప్పిన జానారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గపోరు బహిర్గతం అయింది. ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జనగామ కాంగ్రెస్‌లోని వర్గపోరు బయటకు వచ్చింది. ఓటర్ల జాబితా అంశంలో ఏర్పడిన గందరగోళం ఉద్రికతతు దారి తీయడంతో పాటు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహలు గాంధీభవన్ ముందు బైఠాయించారు. వివరాల్లోకి వెళితే ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జనగామ కాంగ్రెస్‌లో వర్గ పోరు బయటకు వచ్చింది. జనగామ నియోజకవర్గం నుంచి ఓట్లు వేసే నేతల జాబితా మార్పుపై మాజీ మంత్రి పొన్నాల ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ నియోజకవర్గం నుంచి ఓటు వేసేందుకు పొన్నాల లక్ష్మయ్య, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డికి ఏఐసిసి అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించి కార్డును జారీ చేసింది. ఆ ఇద్దరు నేతలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాంధీభవన్‌లోని పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. చివరి నిమిషంలో ఓటరు జాబితా నుంచి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పేరు తొలగించి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి పేరుతో చేర్చారు. దీంతో శ్రీనివాస్‌రెడ్డితో పాటు కొమ్మూరు ప్రతాప్‌రెడ్డిలు ఇద్దరు ఓటు వేసేందుకు వచ్చారు. అయితే శ్రీనివాస్‌రెడ్డి పేరు తొలగించడంతో పొన్నాల లక్ష్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నాలకు మాజీ మంత్రి జానారెడ్డి సర్ధి చెప్పారు. ఈ గందరగోళం పరిస్థితుల్లో శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిల పేర్లను నిలిపివేశారు. ఈ క్రమంలో గాంధీభవన్ మెట్ల ముందు పొన్నాల లక్ష్మయ్య, దామోదర రాజన్సింహలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఓటర్ల జాబితా గందరగోళంగా ఉందన్నారు. గాంధీభవన్ మెట్లపై నిరసన తెలిపే దౌర్భాగ్య పరిస్థితి రావడం అవమాన కరం అన్నారు. 55 సంత్సరాల నుంచి కాంగ్రెస్ జెండా పట్టుకుని ఉంటున్న తమను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి 11గంటలకు తనతో పాటు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డికి కార్డులు ఇచ్చారని 24గంటలు గడవక ముందే మార్చేసారన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఇలాంటి వ్యవస్థ ఉండకూడదని, కార్డులు ఇచ్చి ఎందుకు అవమానించారంటూ ప్రశ్నించారు. ఏ కారణం పేరుతో పేరు తొలగించారో కాంగ్రెస్ కార్యకర్తలకు వివరణ ఇవ్వాలన్నారు. దీనిపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## నాలాంటి హోంగార్డు ప్రచారానికి ఎందుకు?

### నేను ప్రచారానికి వెళ్లను: ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త** మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారానికి వెళ్లే అంశంపై భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి స్పష్టత నిచ్చారు. తాను ప్రచారానికి వెళ్లడం లేదన్నారు. మునుగోడులో తనలాంటి హోంగార్డులు ప్రచారం అవసరం లేదన్నారు. ఎస్పీస్థాయి వెళ్లే వెళ్తారంటూ వ్యాఖ్యానించారు. 100 కేసులు పెట్టినా సరే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని తీసుకుని వస్తానని ఓ నాయకుడు చెప్పాడని, ఆయనే మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాడన్నారు. మాతో పనిలేదన్నారు. మాజీ మంత్రి కడియం శ్రీహరి నన్ను విమర్శించే స్థాయిలేదన్నారు. రాజయ్యను అడిగితే కడియం శ్రీహరి చరిత్ర చెబుతాడు అన్నారు. తాను ఎప్పుడు విదేశాలు వెళ్లేది మంత్రి కెటిఆర్‌ను అడగాలన్నారు.



## కమికాజే డ్రోన్‌లతో ఉక్రెయిన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న రష్యా

**కీవ్, అక్టోబరు 17:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా ప్రమాదకర ఆయుధాలను రంగంలోకి దించింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను కమికాజే డ్రోన్లతో ముట్టడిస్తోంది. ఈ డ్రోన్ల ధాటికి కీవ్ నగరంలోని పలు పౌర, వాణిజ్య సముదాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సోమవారం ఉదయం రష్యా సైన్యం కమికాజే డ్రోన్లతో కీవ్‌పై విరుచుకుపడింది. ప్రా ణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. వారం రోజుల వ్యవది లో రష్యా కమికాజే డ్రోన్లను ప్రయోగిం చడం ఇది రెండోసారి. కమికాజే పదానికి రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యంతో సంబంధం ఉంది. అప్పట్లో జపాన్ యుద్ధ విమానాల పైలెట్లు తమ విమానాల నిండా పేలుడు పదార్థాలు నింపుకుని నేరుగా వెళ్లి ప్రత్యర్థి స్థావరాలపై విమానాలను క్రాష్ ల్యాండింగ్ చేసే వారు. దాంతో ఆ స్థావరాలు పేలిపోయి తీవ్రనష్టం వాటిల్లేది. అటు జపనీస్ పైలెట్లు కూడా చనిపోయారు. ఇది ఆత్మాహుతి దాడి వంటిదే. ఈ దాడినే జపనీస్ భాషలో కమికాజే అంటారు. ఇప్పుడీ కమికాజే డ్రోన్లు కూడా శత్రుస్థావరాలపై పడి నాశనం చేస్తాయి. తాము కూడా పేలిపోతాయి. కాసేపు శత్రు స్థావరం చుట్టూ తిరిగి, ఒక్కసారి తమ లక్ష్యాన్ని నిర్ధాఇంచుకున్నాక నేరుగా వచ్చి వాటిపై కూలిపోతాయి. దాంతో అక్కడ పెను విధ్వంసం చోటు చేసుకుంటుంది. కమికాజే డ్రోన్లు చాలా నిదానంగా ప్రయాణిస్తాయి. అయితే వాటిలోని పేలుడు పదార్థాలతో ఓ క్షిపణితో సమానంగా విధ్వంసం సృష్టించవచ్చు. అందుకే ఇప్పుడు రష్యా బలగాలు ఉక్రెయిన్‌పై దాడుల్లో వీటిని విరివిగా ఉపయోగిస్తున్నాయి. ఈ కమికాజే తరహా దాడుల కోసం రష్యా, ఇరాన్ తయారీ షాహెద్ డ్రోన్లను వినియోగిస్తోందని ఉక్రెయిన్ సైన్యం చెబుతోంది. ఇవి 1980 నుంచే వాడకంలో ఉన్నా, వీటిలో బిపిఎస్ సాంకేతికతలను పొందుపరిచాక శత్రుభీకరంగా మారాయి.

వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

## ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

తెలుగు రాష్ట్రాల ప్రజానీకాన్ని వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా వరుణదేవుడు విరుచుకుపడడంతో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రధానంగా మెట్టపంటలు ఇప్పటికే దెబ్బతిన్నాయి. గోదావరి, కృష్ణాతోపాటు చిన్నచిన్న నదులు, వాగులు, వంకలు, పొంగి పొర్లడంతో వందలాది గ్రామాలు జలమయ్యమయ్యాయి. నిత్యం కరవుతో అల్లాడే రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామాల్లో నీరు ప్రవేశించింది. శాశ్వత కరవు నిలయమైన పాలమూరు జిల్లాలో ఈసారి ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాలు, కుంభవృష్టితో అనేక ప్రాంతాలు వరద తాకిడికి గురయ్యాయి. రాజధాని నగరం హైదరాబాద్‌ను కూడా వానదేవుడు వదిలిపెట్టలేదు. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల విలువచేసే రహదారులు దెబ్బతిన్నాయి. ప్రకృతితోపాటు ప్రభుత్వాలు కూడా ప్రజానీకంతో ఆడుతున్న నాటకాల దుష్ఫలితం ఇది. వేడిసోకిన మైనం ముద్దలాగా నీటితడి తగలగానే చెరువుకట్టలు తెగడం, కాలువలకు గండ్లుపడడం, రోడ్లు కొట్టుకుపోవడం మనిషికి మనిషి చేస్తున్న ద్రోహం. రాజకీయజోక్యం కొందరి ఇంజినీర్ల అసమర్థత, అవినీతి, కాంట్రాక్టుల కక్కుర్తి వల్ల వందలాది నీటివనరులు నిరుపయోగంగా మిగిలిపోతున్నాయి. ఇప్పటికే పంటలకు అపారనష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో వానాకాలం పంటలు కోతల దశకు వచ్చాయి. పత్తి ఏరివేత అక్కడక్కడ ఆరంభమయింది. అయినా వర్షాలు వదిలిపెట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా చూసినా ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి వర్షాలు ఆరంభమయ్యాయనే చెప్పొచ్చు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో ఏదోఒక ప్రాంతంలో ప్రతిరోజూ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. కొన్ని చోట్ల ముసుర్లతో పరిమితం కాగా, మరికొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తున్నది. ఇప్పుడు వరి, మెట్టపంటల కోతలు రైతులకు సమస్యగా మారిపోయింది. పోనీ వరిపంటను అలాగే కొంతకాలం ఉంచితే ధాన్యం రంగు మారుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో కోతకు వచ్చిన సోయాపంటను పొలాల్లోనే వదిలివేస్తున్నారు. పత్తి తీసే దశకు చేరుకున్నా వర్షాలతో రైతులు ముందుకు అడుగువేయలేకపోతున్నారు. ఈ యేడాది వానాకాలంలో కోటినలభైమూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాలని అధికారవర్గాలు నిర్ణయించాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయిలో వరి పంట సాగు అయింది. వరిసాగు లక్ష్యం నలభైఐదు లక్షల ఎకరాలు కాగా, లక్ష్యాన్ని మించి దాదాపు మొత్తం అరవైనాలుగు లక్షల యాభైవేల ఎకరాల్లో వరిసాగు చేశారు. పత్తి డెబ్బైలక్షల ఎకరాలు సాగు చేయాలని అధికారులు నిర్ణయిస్తే యాభై లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు అయింది. పత్తి దిగుబడి గణనీయంగా తగ్గే పరిస్థితి కన్పిస్తుంది. ఇక మొక్కజొన్న రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వర్షాలకు తడవడంతో మొలకలు వస్తున్నాయి. మొత్తం మీద అధికవర్షాలు, వరదలతో పంటలకు భారీ నష్టం ఇప్పటికే జరిగింది. రాబోయే వారం పదిరోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వార్తలు రైతులను కుదిపేస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల నాలుగు రోజుల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. మరోకపక్క కోస్తాకు తుఫాన్ గండం పొంచి ఉందని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరించింది. రాబోయే రెండు రోజుల్లో అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడనున్న అల్పపీడనం, వాయుగుండంగా, తుఫాన్‌గా బలపడి ఈ నెల 22 తర్వాత కోస్తా దిశగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వాయుగుండం థాయిలాండ్ మీదుగా ఈ నెల 18కల్లా ఉత్తర అండమాన్ సముద్రంలోకి ప్రవేశించి ఉపరితల ఆవర్తనంగా మారే అవకాశం ఉందని మరొక అంచనా. ఇది పశ్చిమ వాయువ్యగా ప్రయాణించి క్రమంగా బలపడి వాయుగుండంగా ఆ తర్వాత తుఫాన్‌గా మారుతుందని వాతావరణ శాఖ చెప్తున్నది. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో వానలు ఆగడం లేదు. మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఈ వానాకాలంలోనే రైతుల బలవన్మరణాలు నిత్యకృత్యమైపోయాయి. పంటలు విఫలమైతే పెట్టిన పెట్టుబడి రాక, తిరిగి అప్పుపుట్టక, వడ్డీవ్యాపారుల ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా గత రెండు,మూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం, పొరుగనే ఉన్న జపాన్, చైనా, తైవాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక, వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి, మూడు దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. ఎరువులు,పురుగుమందులు వాడకంలో మెలుకువలు కనిపెట్టడం లేదు. కనిపెట్టినా అవి రైతులకు అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నారు. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలి. అదొక ఉద్యమ స్థాయిలో జరిగితే తప్ప గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడే పరిస్థితి కన్పించడం లేదు.

> పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

> చెవిటి ప్రభుత్వం, మూగ ప్రజలు ఉంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లలేదు.



రాజగోపాలాచారి

## ప్రజావాక్కు



### ఇవేం దారుణాలు

**పట్టణాలలో** రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి. ముఖ్యంగా బస్తీలలో మరీ దారుణంగా ఉన్నాయి. చినుకుపడితే చాలు రహదారులన్నీ చెరువులను తలపిస్తాయి. దీని ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులన్నీ కంకర తేలి ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తూ ప్రజల ఒల్లును, వాహనాలను గుల్ల చేస్తున్నాయి. గతుకుల రోడ్లు చిన్న వర్షానికే బురద గుంటలా మారుతున్నాయి. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాల బారిన పడటం జరుగుతోంది. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. రోడ్లకు వందల కోట్లుఖర్చు చేస్తున్నామని ఆర్భా ప్రకటనలు చేస్తున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో చూస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లను బాగు చేయించడంలో చొరవ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### తీర్మానం ఎందుకు ఉపసంహరించుకున్నారు?

**రాష్ట్రరాజధాని** విషయంలో పాలకుల తీరు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉంది.ఎన్నికలకు ముందుఅమరావతే రాజధాని అన్నారు. వచ్చిన తర్వాత మూడు రాజధానులంటూ అసెంబ్లీలో తీర్మానంచేశారు. మరల తీర్మానాన్ని ఉపసంహరించుకుని అదే విషయం న్యాయస్థానానికి తెలిపారు. మూడు రాజధానులు కావాలంటూ తుళ్లూరులో ఓ శిబిరాన్ని పెట్టి తామాషా చేశారు. ఇప్పుడా శిబిరంలేదు. అక్కడ కావాలని ఆందోళన చేసే వారులేరు. మరల విశాఖలో మూడు రాజధానులు అంటూ కొత్త డ్రామాకు తెరలేపారు. మీ నాటకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. మూడు రాజధానులు అంటున్న మూడు ప్రాంతాలలో ఎక్కడైనా ఆ దిశగా అభివృద్ధి జరిగిందా? ప్రజల ను ఎల్లకాలం మభ్యపెట్టలేమన్న వాస్తవాన్ని గుర్తించకపోతే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సైబర్ వల

**ఈమధ్య** కొందరు మోసగాళ్లు కేవైసి (నో యువర్ కస్టమర్) డిటేయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ, లేదంటే బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అవుతుందని భయపెడుతూ బురిడి కొట్టిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఆ లింకులు తెరచి తమ వివరాలు పొందుపరిచిన వెంటనే వారి ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. ఆ మాయగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### రైతులను అవమానపరచడం సరికాదు!

**అమరావతి** రాజధాని రైతులయాత్ర న్యాయస్థానం అనుమతితో, రైతులు పోలీసుల గుర్తింపు కార్డులతో యాత్ర చేస్తుంటే కొంత మంది ఫేక్‌రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటూ ప్లకార్డులు, నల్ల బెలూన్లతో ఘర్షణ వాతావరణం సృష్టించడం సరైన విధానంకాదు.ఇదిరైతులను అవమానించడమే. అందరూ ఆమోదించిన తరువాతేరైతులు భూములు ఇచ్చారు. ప్రభుత్వం రైతులతో చేసుకున్న ఒప్పందం షరతులను ప్రభుత్వం ఉల్లంఘించడం ధర్మకాదు. వారుచేస్తున్నది అరసవల్లి సూర్యభగవానుని న్యాయం చేయమని వేడుకోవడానికే చేస్తున్న పాదయాత్ర. దానికి వక్రభాషాలు చెప్పి,ప్రజలను తప్పుదారి పట్టించే కుయుక్తులు సమాజానికి మంచిది కాదు. విశ్వసనీయత లేని పాలకుల వలన ఆ రైతులే కాదు, రాష్ట్ర ప్రజానీకం మొత్తం నష్టపోతున్నది. ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రచారానికే పథకాలు!

**రాష్ట్ర ప్రభుత్వం** గత ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేస్తామని వాగ్దానం చేసి అమలు చేయకుండా అటకెక్కించింది. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నందునా, ఆయాలబ్దిదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోనూ మరల అమలు చేయడానికి తెరలేపారు. అయితే ఆయా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు లేవు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాల అమలుకు అప్పు తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్హులను ఎంపిక చేయడానికి ఆచరణసాధ్యంకాని అనేక నిబంధనలు పెట్టి మసిపూసిమారేడు కాయ చేస్తున్నారు. ఈనిబంధనలతో ఆశపడి వస్తున్నవారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ప్రచారం కోసం తప్పితే పేదల సంక్షేమం నీటి మీద రాతలే!

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కోర్టు అనుమతి అవసరం లేదా?

**అమరావతి** రైతుల పాదయాత్రను అడ్డుకోవద్దు, వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేసుకోమని వైకాపా వారికి రాష్ట్ర డిజిపి విన్నవిస్తున్నారు.రైతుల పాదయాత్రకు పోలీసులు శాంతి భద్రతలు నెపంతో అనుమతి ఇవ్వలేదు. రైతులు కోర్టు అనుమతి తెచ్చుకునే పాదయాత్ర చేస్తున్నారు. మరి నిరసన ప్రదర్శనలకు పోలీసులు ఎలా అనుమతి ఇస్తారు? పోలీసులు చెప్పిన శాంతి భద్రతల సమస్య ఏమైనట్లు? నిరసన ప్రదర్శనలు చేయడానికి కోర్టు అనుమతి అవసరం లేదా? ఇదెక్కడి ద్వంద్వ నీతి?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వ్యవసాయ బోర్లకు మీటర్ల ఏర్పాటు సబబేనా?

**పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి. దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారుతున్నది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు అతివృష్టి అనావృష్టి తో పంట నష్టం ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవ్వడం దుర్మార్గమైన చర్య. రైతులు వినియోగించే విద్యుత్‌కు అయ్యే ఖర్చును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులకు 9 గంటలు విద్యుత్ అందించాల్సిందిపోయి, 7గంటలు మాత్రమే అందిస్తున్నారు. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమబాట పట్టాలి.**

**డాక్టర్ యం. సురేష్‌బాబు**

మాది రైతు సంక్షేమ ప్రభుత్వం అని జబ్బలు చరుచుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్రం దగ్గర అప్పుపుడితే చాలు సంస్కరణల పేరుతో రైతులకు ఉరితాళ్లు బిగించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడున్నర సంవత్సరాల క్రింద అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి ఆర్థిక, సాంకేతిక, సుస్థిరమైన శక్తివంతమైన సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించాలి అన్న మాటలకు విరుద్ధంగా పనిచేస్తున్నది.మొదట్లో మేకపోతు గంభీర్యం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంస్కరణల్లో భాగమయింది. నిర్దేశిత మూడు విద్యుత్ సంస్కరణలు అమలు చేసి, మధ్యప్రదేశ్ తర్వాత విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన రెండో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. తద్వారా జిఎస్‌డిపిలో 0.15 శాతం మేర అంటే రూ.1,515కోట్ల మేర అదనపు రుణాలు స్వీకరించేందుకు కేంద్ర ఆర్థికశాఖ అనుమతి పొందింది. కొవిడ్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థపై చూపిన ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా జిఎస్‌డిపిలో రెండు శాతం అదనంగా రుణాలు తీసుకునేందుకు పరిమితిని పెంచింది. అయితే ఇందులో 1 శాతానికి షరతులు విధించింది. పౌర కేంద్రీకృత సంస్కరణలు అమలు చేస్తే ఈ ఒక శాతం రుణ పరిమితినీ వాడుకోవచ్చని పేర్కొంది.విద్యుత్ సంస్కరణలు మూడింటలో ఒకటైన విద్యుత్ సబ్సిడీల ప్రత్యక్ష నగదు బదలీని 2020 డిసెంబర్ 31లోపు ఒక్క జిల్లాలోనైనా పూర్తి చేస్తే జిఎస్‌డిపిలో 0.15 శాతం మేర అదనపు రుణాలు అర్హత లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంస్కరణలను అమలు చేసింది. 2020 సెప్టెంబర్ నుంచి విద్యుత్ రాయితీలను ప్రత్యక్ష నగదు బదలీ ద్వారా ఇస్తూ శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ ఒకటి కల్లా అన్ని జిల్లాల్లో ఇలాగే అమలు చేయనుంది. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ అమలు చేసిన సంస్కరణల కారణంగా రూ.9,190 కోట్ల మేర అదనపు రుణాలకు అర్హత లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఏపితోపాటు పది రాష్ట్రాలకు అదనంగా అప్పులు చేసుకునేందుకు కేంద్రం అమనుతిచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తున్నందుకు వీలుగా ఈ వెసులుబాటు కల్పించింది. మొత్తంగా పది రాష్ట్రాలకు రూ. 28,204 కోట్లు అదనపు అప్పులు చేయడానికి అనుమతి ఇచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఎఫ్ఆర్‌బిఎం పరిమితి అరశాతం పెంచినట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. అదనంగా అప్పు చేసేందుకు కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. సుమారు 25వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ తాము కేంద్ర విద్యుత్ సంస్కరణలను అమలు చేయలేమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అదనంగా అప్పులు చేసుకునేందుకు అనుమతిచ్చిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ రాష్ట్రం లేదని తెలుస్తోంది. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రాని రాష్ట్రాలకు రుణాలివ్వడం నిలిపివేయాలని కేంద్రప్రభుత్వం ఆర్థిక



సంస్థలను ఆదేశించింది. తెలంగాణ జెన్‌కోకు జాతీయ విద్యుత్ ఆర్థికసంస్థ (పిఎఫ్‌సి), గ్రామీణ విద్యుత్ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఇసి)ల నుంచి రూ.20వేల కోట్ల రుణాల పంపిణీ నిలిచిపోయింది. కేంద్రప్రభుత్వ నూతన సంస్కరణలు రైతుల పాలిట శాపంగా మారనున్నాయా? అంటే అవుననే సమాధానమేవస్తోంది. కేంద్రం చెప్పిన సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు అందుతుండడంతో ఈ సంస్కరణలు తప్పనిసరి అయ్యాయి. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రుణాల కోసం ఈ నిబంధనలు తప్పనిసరిగా మారాయి. ఇన్నాళ్లు రైతులకు ఉచిత విద్యుత్ అందగా కేంద్ర సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించనున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్‌కు ఇక నుంచి లెక్క పక్కా కానుంది. ఇప్పటికే విద్యుత్ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ లెక్కను తేల్చేపనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్ల బిగింపు కార్యక్రమం మొదలైంది. ఈనేపథ్యంలో వ్యవసాయ బోర్లకు మీటర్లను బిగిస్తే రైతులకు ఉచిత విద్యుత్ అందుతుందా? లేదా? మీటర్లు బిగిస్తే రైతులు బిల్లులు చెల్లించాల్సిందేనా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లు బిగిస్తే ఒక్కో బోరు మోటారు ఎంత విద్యుత్‌ను వినియోగిస్తోందన్న లెక్కలు తేలడంతోపాటు అందుకు సంబంధించిన బిల్లులు సైతం రానున్నాయి. దీంతో రైతులకు కొత్త చిక్కులు ఎదురుకానున్నాయి. గతంలో 2004కు మునుపు రైతులు సర్‌ఛార్జీలు, ఇతర ఛార్జీలను వ్యవసాయ బోర్లకు చెల్లించేవారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ పేరిట అన్నింటినీ మాఫీ చేసింది.2004 నుంచి ఇప్పటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతూ వస్తోంది.వ్యవసాయ బోర్లకు రైతులు నయాపైసా చెల్లించకుండా పంటలు పండించుకుంటున్నారు. కానీ అలాంటిది తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లను బిగించే ప్రక్రియ మొదలై రైతులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఈ కొత్త నిబంధనలు ఉచిత విద్యుత్‌కు దూరం చేస్తాయా? అన్న సందేహాలను కలిగిస్తున్నాయి. కేంద్రం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందానా అంటున్నది. రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేయకుండా బిల్లుల భారం తప్పదని ప్రజలు గ్రహించాలి. మీటర్ల బిగింపు ప్రక్రియ మొదలు కావడంతో రైతుల్లో దడమొదలైంది. అయితే ఉచిత విద్యుత్‌కు బ్రేకులు పడితే కేంద్రప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఎంతైనా ఉంది. బిజెపి ప్రభుత్వం గద్దె నెక్కేందుకు బూటకపు హామీలు ఇచ్చి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నడుచుకుంటుంది. పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి. దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారుతున్నది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు అతివృష్టి అనావృష్టితో పంట నష్టం ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవ్వడం దుర్మార్గమైన చర్య. రైతులు వినియోగించే విద్యుత్‌కు అయ్యే ఖర్చును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులకు 9 గంటలు విద్యుత్ అందించాల్సిందిపోయి, 7గంటలు మాత్రమే అందిస్తున్నారు. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమబాట పట్టాలి. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలుగా యువత

**కామిడి సతీష్‌రెడ్డి**

నేడు యువత సామాజిక మాధ్యమాల బారినపడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ ఉన్నారు. కొంత మందికి క్రికెట్ పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూఉన్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమలు, క్రికెట్ బెట్టింగులు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. తల్లిదండ్రులు కొనిఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ఫ్లాట్‌ఫాం,యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం,రాత్రి నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పేపాఠాలు వారికి అర్థం కావడం లేదు.ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు.అనారోగ్య సమస్యలు తలెత్తాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండడంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై



దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తుపదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అటవాటుపడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటిచూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపిఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్తవిషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణ ఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం, సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి తర్వాత దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా ఉండాలి. విద్యార్థులు, యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంత మంది చేస్తున్నారని సామాజికవేత్తల అభిప్రాయం వెలిబుచ్చుతూ ఉన్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్రలేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి. యువత సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండి మితంగా వాడాలి. అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలి. ●

# ఇక భాగ్యసీమగా భారతదేశం!



**వుప్పల నరసింహం**
**సీనియర్ జర్నలిస్టు**


భారతదేశమిప్పుడు భాగ్యసీమగా మారుతోంది. నైపుణ్యం, ఆధునిక సాంకేతిక మూలస్తంభాలుగా దేశ శీఘ్రగతిన అభివృద్ధి చెందుతోంది. పిఎం గతిశక్తి విధానం ఇందుకు ఉపకరిస్తోంది. పరిణితి చెందిన నాయకత్వం దిశానిర్దేశం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. సమాజంలోని చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందేందుకు మార్గం మరింత సుగమం అవుతోంది. ఇది అద్భుతమంటే అతిశయోక్తి అవదు. ప్రపంచంలో ఎక్కడాలేనంతగా భారతదేశంలో సృజన శక్తిగల యువత ఉంది. ఇదోవరం. బంగారు భవిష్యత్‌కు సోపానం. సాంకేతికత, నైపుణ్యాలను ఒడిసిపట్టడానికి ఈ యువతే కీలకం. ఆ శక్తి గతిశక్తిగా రూపాంతరం చెందుతూ ఉండడంతో దేశ భాగ్యసీమగా పరిఢవిల్లుతోంది. ఇందుకు సంబంధించిన అన్ని శుభశకునములు ఇప్పుడు ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ జియో స్పేషియల్ ఇన్ఫర్మేషన్ సదస్సులో వాటి ఛాయలు కొన్ని దర్శనమిచ్చాయి. ఈ ప్రతిష్టాత్మక నాలుగు రోజుల సదస్సును ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తూ ప్రపంచ స్టార్టప్ హబ్‌లలో భారత యువతనే అగ్రస్థానంలో ఉందనీ, ఆవిష్కరణల్లోనూ ముందువరుసలో నిలిచామని పేర్కొన్నారు. సాధికారత, స్వావలంబన అన్న మాటలు ఇప్పుడు ఉత్ప్రేరకంగా పనిచేస్తున్నాయి. యువత తమ స్వప్న సాకారం కోసం సమస్త శక్తుల్ని ఒడ్డుతున్నారు. అందులో ఈ జియో స్పేషియల్ డేటా కీలక భూమిక వహిస్తోంది. అభివృద్ధికిది ఇరుసుగా ఉపకరిస్తోందని ప్రధాని అభిప్రాయపడ్డారు. నూతన సాంకేతికత సమాచారం సమాజ పరివర్తనకు అత్యంత కీలకమేగాక అదొక 'టూల్'గా సాధనంగా ఉపయోగపడుతోందని కూడా అని ప్రధాని చెప్పారు. కీలక రంగాలైన ఇస్రో, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఐసి లాంటి జాతీయ సంస్థలు జియో ఇన్ఫర్మేషన్ ఆధారంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించాయి. గ్రామీణ అభివృద్ధి రోడ్లు, పంచాయతీల మ్యాపింగ్ సమర్థవంతంగా కొనసాగుతోంది. ఇదంతా గ్రామ సీమల్ని భాగ్యసీమలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతోంది. ఇటీవల ప్రారంభమైన 5-జి సాంకేతికత ఆధారంగా అనేక కొత్త అవకాశాలు ఉబికి వస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల అంతరిక్ష సాగర సంపద పరిశోధనల్లోనూ వేగం పెరుగుతోంది. ఈ రంగాలలో ఇప్పుడు ప్రైవేట్ సంస్థలు ప్రవేశించడంతో అవకాశాలు విస్తృతమవుతున్నాయి. ఇందుకు 'డేటాబేస్' ఊపిరిగా నిలుస్తోంది. భారత్‌ను భాగ్యసీమగా మార్చడంలో



భాగంగా దేశంలో 'వందే భారత్' రైళ్లు ప్రారంభమయ్యాయి. గతవారం ప్రధాని హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా రైల్వేస్టేషన్ నుంచి నాల్గవ వందే భారత్ రైలును ప్రారంభించారు. ఇది ఉనా 'హిమాచల ప్రదేశ్' నుంచి చండీగఢ్ మీదుగా ఢిల్లీకి చేరుకుంటుంది. అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా వేగంగా నడిచే ఈ రైళ్లు కొత్త తరానికి ప్రతీకగా కనిపిస్తున్నాయి. వచ్చే యేడాది స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశంలో 75 వందేభారత్ రైళ్లను నడిపేందుకు రైల్వేలు ప్రణాళికను సిద్ధం చేసింది. రానున్న ఐదేళ్లలో మొత్తం 400 వందే రైళ్లు దేశం నలుమూలలా తిరగనున్నాయి. గత నెలలో గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ముంబైకి వచ్చే రైలును ప్రధాని ప్రారంభించిన విషయం విదితమే. భారతమాల, సాగరమాల ద్వారా ఇప్పటికీ రోడ్లు- జలమార్గాల ప్రయాణం రవాణాలో విప్లవాత్మక మార్పు కనిపిస్తోంది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంలో ఆత్మనిర్భర్ భారత్‌లో అంతర్భాగంగా భారత ప్రజలకు ప్రణమిల్లే ఈ వందే భారత్ ప్రాజెక్టు కొత్త చరిత్రను సృష్టిస్తోంది. వీటిని సెమిస్పీడ్ రైళ్లుగా తీర్చిదిద్దారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. దక్షిణాదిన శ్రీ పెరంబదూర్‌లో ఉత్తరాదిన లక్నో తదితర ప్రాంతాల్లో వేలాది మందికి దీనివల్ల ఉపాధి లభిస్తోంది. అభివృద్ధికి ఊతం అందుతోంది. విస్తృత అవకాశాలకు మార్గం ఏర్పడుతోంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడుల వరద ఇటు తెలంగాణలో, అటు గుజరాత్, రాజస్థాన్‌లో కొనసాగుతోంది. ఆయా పరిశ్రమలు ఆధునిక సాంకేతికత-నైపుణ్యం కేంద్రంగా ఆవిర్భవిస్తూ ఉండటం విశేషం. హైదరాబాద్‌లోని ఔషధ జీవరసాయనాల కంపెనీల రాక, ఫార్మ్యానూనె శుద్ధి కర్మాగారంగాని, జినోమ్ వ్యాలీలో జంతువుల కోసం టీకా తయారీ ఇతర రంగాల్లో పెట్టుబడి అంతా ఓ అద్భుత ప్రపంచపు ఆనవాళ్లుగా కనిపిస్తున్నాయి. ఐటి, సేవల రంగంలో స్టార్టప్స్‌లలో అనూహ్యమైన, ఎమర్జింగ్ టెక్నాలజీలతో కొత్త-సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నాయి. ఈ జీవనాడిని పట్టుకోవడంలో ఎవరు విఫలమైనా వారు వెనుకబడటం ఖాయం. భారత్‌లో ఐఫోన్ తయారీకి టాటాలు ముందుకు రావడం విప్లవాత్మక పరిణామం. ఇంధన, సౌర విద్యుత్, పవన విద్యుత్, హరిత హైడ్రోజన్ తయారీకి నూతన టెక్నాలజీ దోహదపడుతోంది. దీనికి సంబంధించి ముఖ పారిశ్రామిక-వాణిజ్యవేత్త అదానీ రాజస్థాన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడితో 10వేల హెక్టార్లలో ఓ అత్యద్భుత ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ఇటీవల ప్రకటించారు. పునరుత్పాదక విద్యుత్, హైబ్రిడ్ ఇంధనం తయారీ శకం ప్రారంభం కాబోతోంది.ఇది పూర్తిగా పర్యావరణహితం కావడం గమనార్హం. వీటిని చౌకగా ఉత్పత్తి చేయడమంటే ప్రజలకు, వినియోగదారులకు ఎంతో ప్రయోజనం. మేలు ఒనగూరనున్నదన్నమాట. చైనాను వెనక్కినెట్టేసి భారత్ వృద్ధి గాథ ఘనంగా ముందుకెళ్తోంది. మాంద్యం కొంత కనిపించినా అమెరికా,చైనా కన్నా భారత్ వృద్ధి రేటు ఇప్పుడు చాలా ఎక్కువ అన్న విషయం విస్మరించరానిది. అందుకే భారత్ భాగ్యసీమ బంగారుసీమ అని అంటున్నది. ●

# ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఇంటిపై దాడి
# కార్లు ధ్వంసం చేసిన దుండగులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ ఇంటిపై సోమవారం కొందరు దుండగులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ ఇంట్లో ఉన్న కార్లను ధ్వంసం చేశారు. ఈ ఘటనను ఓ ట్వీట్ ద్వారా మలివాల్ వెల్లడించారు, ఆ సమయంలో తానుగానీ, తన తల్లిగానీ ఇంట్లో లేమని, ఉండిఉంటే ఏమి జరిగి ఉండేదోనని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇద్దరి కార్లను ధ్వంసం చేశారంటూ..ఆ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఓ నిందితుడిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఉత్తర ఢిల్లీలోని సివిల్ లైన్స్ ఏరియాలో స్వాతిమలివాల్ నివాసమున్నది. ఈ ఘటనపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి బాగాలేదన్నారు. బహిరంగంగానే హత్యలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ పోలీసులు అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) ఆదేశాలకనుగుణంగా పని చేస్తారన్నది గమనార్హం. ఢిల్లీలో లా అండ్ ఆర్డర్ ఎల్‌జి చేతుల్లోనే ఉంటాయి. స్వాతి ఇంటిపై దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఆమె ఇటీవల చేసిన కామెంట్స్‌పై



కొందరు తీవ్రంగా స్పందించారు. దాంతో, ఆ వర్గాలకు చెందిన వారెవరైనా దాడికి పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీ మిరండా హౌస్ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె ఒక ట్వీట్ చేసిన కొన్ని గంటలకే ఈ దాడి ఘటన జరిగింది. ఈ నెల 14న మహిళా కళాశాల ప్రాంగణం మిరండా హౌస్‌లో దివాళీ మేళా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి పురుషులకు అనుమతి లేదు. కాగా, కొందరు యువకులు కళాశాల గోడలు ఎక్కి సెక్సియెస్ట్ నినాదాలు చేశారని, విద్యార్థినులను వేధించారన్న ఆరోపణలొచ్చాయి. దీనిపై ఆగ్రహించిన స్వాతిమలివాల్ ఢిల్లీ పోలీసులతోపాటు యూనివర్సిటీ అధికారులకు నోటీసులు జారీ చేశారు.

విద్యార్థినులకు తగిన భద్రత కల్పించకపోవడాన్ని తప్పు పట్టారు. కొన్నిరోజుల క్రితం రియాల్టీ షో బిగ్‌బాస్ నుంచి బాలీవుడ్ దర్శకుడు సాజిద్‌ఖాన్‌ను తొలగించాలని కోరుతూ స్వాతిమలివాల్ కేంద్రానికి లేఖ రాశారు. దానిపై ఆగ్రహించిన కొందరు తనను రేప్ చేస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు సాజిద్‌ఖాన్‌పై ఆరోపణలున్నాయి.

# పోటీ నుంచి తప్పుకున్న
# అంధేరి ఈస్ట్ బిజెపి అభ్యర్థి



**ముంబయి, అక్టోబరు 17:** మహారాష్ట్రలోని అంధేరి తూర్పు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలో తమ పార్టీపరంగా అభ్యర్థిని పోటీకి నిలపడంలేదని పార్టీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే తెలిపారు. దీనితో ప్రస్తుతం ఉద్ధవ్‌థాకరే వర్గానికిచెందిన శివసేన అభ్యర్థి రుతుజా లత్కే ఎలాంటి పోటీలేకుండా ఎన్నికయ్యేందుకు అవకాశం ఏర్పడింది. మహారాష్ట్రలో సుదీర్ఘకాలంగా అనుసరిస్తున్న సాంప్రదాయాన్ని గౌరవించి ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్‌సిపి, రాజ్‌థాకరే, ఇతర పార్టీలనుంచి కూడా పార్టీల సాంప్రదాయాన్ని గౌరవించాలని, రుతుజా ఏకగ్రీవ ఎన్నికకకు సహకరించాలని విజ్ఞప్తులుచేయడంతో బిజెపిపరంగా అభ్యర్థిని పోటీకి దించడంలేదని చంద్రశేఖర్‌వెల్లడించారు. బిజెపినుంచి నామినేషన్ దాఖలుచేసిన ముర్జిపటేల్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకుంటారని ఆయన స్పష్టంచేసారు. శివసేన ప్రస్తుత ఎమ్మెల్యే రమేష్ లత్కే దుబాయిలో ఆకస్మిక మృతిచెందడంతో ఈనియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఏక్‌నాథ్‌షిండే ఎంవిఎ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత మొట్టమొదటి ఉప ఎన్నికగా జరుగుతోంది. గతంలోజరిగిన ఇలాంటి ఉప ఎన్నికల్లోనే బిజెపి కూడా పోటీచేయలేదని చంద్రశేఖర్ వెల్లడించారు. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన చీఫ్, ఉద్ధవ్‌సోదరుడు రాజ్‌థాకరే, ఎన్‌సిపి చీఫ్‌శరద్‌పవార్‌లు కాషాయం పార్టీకి తమ అభ్యర్థిని ఉపసంహరింపచేయాలని విజ్ఞప్తిచేసారు. దివంగత ఎమ్మెల్యేకు గౌరవ సూచకంగా ఎలాంటి పోటీ లేకుండా రుతుజాను ఎన్నిక చేయాలని కోరారు. బిజెపి మహారాష్ట్ర ఇన్‌ఛార్జి సిటిరవికూడా ఇదే అభిప్రాయం వెల్లడించారు.

అంతకు ముందురోజే మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఉప ఎన్నికలో అభ్యర్థిపోటీ విషయమై పార్టీ హైకమాండ్‌తో సంప్రదింపులు జరుపుతామని, అలాగే ముఖ్యమంత్రితో కూడా చర్చలు జరుపుతామని తెలిపారు. అందుకు అనుగునంగానే షిండేవర్గం ఎమ్మెల్యే ప్రతాప్ సర్నాయక్ ముఖ్యమంత్రి షిండేను బిజెపితో మాట్లాడి బరిలో ఉన్న అభ్యర్థిని ఉపసంహరింప చేయాలని కోరారు. దీనితో లత్కేసతీమణి ఏకగ్రీవ ఎన్నికకు వీలు కలుగుతుందన్నారు.



# గంగూలీని తొక్కేస్తున్నారు
## మీరు జోక్యం చేసుకోండి
## మోడీకి మమతా బెనర్జీ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రెండో పర్యాయం బిసిసిఐ అధ్యక్షుడిగా కొనసాగాలని భావించిన సౌరవ్ గంగూలీకి బోర్డులో వ్యతిరేకత ప్రతి కూలంగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అటు ఐసిసి చైర్మన్‌గా వెళ్లేందుకు అవసరమైన మద్దతు కూడా గంగూలీకి లభించడం లేదని ప్రచారం జరుగుతోంది. దాంతో గంగూలీ చివరికి తన సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ క్రికెట్ సంఘం కార్యకలాపాలు చూసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. సౌరవ్ గంగూలీ అణచివేతకు గురవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగూలీని అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్‌గా పంపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. 'ఏం తప్పు చేశాడని గంగూలీని తొక్కేస్తున్నారు? ఈ పరిణామాల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. గంగూలీ పరిస్థితి పట్ల దిగ్భ్రాంతికి కూడా గురయ్యాను. సౌరవ్ ఎంతో ప్రజాదరణ ఉన్న వ్యక్తి. భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించినవాడు. భారత క్రికెట్‌కు ఎంతగానో సేవలందించాడు. అతడు బెంగాల్‌కు మాత్రమే కాదు, భారతదేశానికే గర్వకారణం. ఎందుకు అతడిని ఇంత అమర్యాదకర రీతిలో సాగనంపుతున్నారు? అంటూ మమతా బెనర్జీ ఆవేదక వ్యక్తం చేశారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సౌరవ్ గంగూలీ విషయంలో ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలని, ఐసిసి పదవి కోసం పోటీపడేందుకు గంగూలీకి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బిసిసిఐ అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీ త్వరలోనే పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ బోర్డు పాలనా పగ్గాలు అందుకోనున్నారు.

# భారత్‌లో నాలుగురోజులపాటు ఇంటర్‌పోల్ వార్షిక సమావేశాలు
## తొలిరోజు సర్వప్రతినిధుల సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రాజధానిలోని ప్రగతిమైదాన్‌లోజరిగే 90వ ఇంటర్‌పోల్ సర్వసభ్యసమావేశంలో ప్రధానిమోడీ ప్రసంగించనున్నారు. 25 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ నేరదర్యాప్తుసంస్థ ఇంటర్‌పోల్ తన సర్వసభ్యసమావేశాలను భారత్‌లోనిర్వహిస్తోంది. ఈనెల 18 నుంచి 21వ తేదీవరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. మొత్తం 195 ఇంటర్‌పోల్ సభ్యదేశాలనుంచి ప్రతినిధులు, మంత్రులు, ఆదేశాల పోలీస్‌చీఫ్‌లు, వివిధ దేశాల సెంట్రల్ బ్యూరోలు, సీనియర్‌పోలీస్ అధికారులు పాల్గొంటారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇంటర్‌పోల్ పనివిధానం మెరుగుపరచుకునేందుకు ఏడాదికి ఒకసారి సమావేశం అవుతుంది. వివిధ అంశాలపై చర్చలు అనంతరం కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. 1997లో భారత్‌లో నిర్వహించిన తర్వాత మళ్లీ ఈనెల్లోనే జరుగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల సందర్భంగానే ఇంటర్‌పోల్ అంతర్జాతీయ సమావేశాలను భారత్‌లోనిర్వహించాలని భారత్‌ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఐక్యరాజ్యసమితిలోకూడా పూర్తిమెజార్టీతో ఆమోదం పొందింది. భారత్‌లోని



శాంతిభద్రతల వ్యవస్థను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ సమావేశాలు వేదిక అవుతాయని పిఎంఒ వెల్లడించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఇంటర్‌పోల్ అధ్యక్షుడు అహ్మద్ నాసర్ ఆల్ రైసీ, సెక్రటరీజనరల్ జుర్గెన్‌స్టాక్, సిబిఐ డైరెక్టర్లు కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటారు. ప్రధానిమోడీ తొలిరోజు సమావేశాలను ప్రారంభిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముగింపు సమావేశాల్లో 21వ తేదీ పాల్గొంటారు. జనరల్ అసెంబ్లీ అనేది ఇంటర్‌పోల్‌కు సుప్రీం పాలకమండలి మొత్తం 195 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. సాలీనా సమావేశాలు నిర్వహిస్తుంది. ప్రతిదేశంనుంచి ఒకరు లేదా కొందరుప్రతినిధులు పాల్గొంటారు. వీరంతా మంత్రులు, పోలీస్ చీఫ్‌లు, ఇంటర్‌పోల్ నేషనల్ సెంట్రల్ బ్యూరోల చీఫ్‌లు, ఇతర సీనియర్ మంత్రిత్వశాఖల అధికారులు మాత్రమే పాల్గొంటారు.

# ప్రపంచదేశాల్లో 63 కోట్లకుపైబడిన వైరస్ కేసులు
## 65.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 63కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 65.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరో 38,611 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.15 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటేవారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7777మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.25 కోట్లకుపైగా నమోగయ్యాయి. మరో 31.84 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.18కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు.మరో 9520 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.59 కోట్లకుపైగా నమోదుకాగా 44.99 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు.

# కోతుల పేరిట 32 ఎకరాల భూమి

**ముంబై, అక్టోబరు 17:** ఎక్కడైనా మనుషుల పేరిట, వివిధ సంస్థల పేరుమీద, ఆలయాల పేరుమీద భూములు రిజిస్ట్రేషన్ అయి ఉండడం ఎవరైనా చూసి ఉంటారు. కానీ జంతువుల పేరు మీద భూముల రిజిస్ట్రేషన్ ఎక్కడా ఎవరూ చూసి ఉండరు. కానీ ఇది నిజం. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోని ఓగ్రామంలో మనుషుల పేరు మీద కాకుండా కోతుల పేరు మీద 32 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ అయి ఉంది. ఉస్మానాబాద్‌లోని ఉప్లా గ్రామంలో కోతుల పేరుమీద భూమి రిజిస్ట్రేషన్ అయి ఉండడం మనకు ఆశ్చర్యంగా అనిపించినా,



ఆ గ్రామస్తులలో మాత్రం ఎటువంటి ఆశ్చర్యం లేదు. అయితే ఈ భూమిని ఎవరు కోతుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేశాఓ తమకు తెలియదని, అది ఎప్పుడు జరిగిందో కూడా తెలియదని గ్రామ సర్పంచ్ బప్పా పడ్వాల్ తెలిపారు. అంతేకాకుండా తమ గ్రామంలోని ప్రజలకు కోతులపైన ఎనలేని అభిమానం ఉంటుందని, కోతులు ఎవరైనా ఇంటి గుమ్మం ముందుకు వస్తే వాటికి ఆహారం పెట్టకుండా పంపించరు అని చెబుతున్నారు. గతంలో పెళ్లిళ్లలో ప్రతి వేడుకలలోనూ కోతులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేవారమని వివరించారు. ఇళ్లల్లో శుభకార్యం జరిగితే ముందు కోతులకు బహుమానాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు. గతంలో తమ గ్రామంలో పెద్ద సంఖ్యంలో కోతులు ఉండేవని పేర్కొన్న గ్రామ సర్పంచ్, ప్రస్తుతం కోతుల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని వెల్లడించారు. ప్రస్తుతం గ్రామంలో 100 వరకు కోతులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇక కోతుల పేరుతో ఉన్న 32 ఎకరాల భూమిలో గతంలో ఫారెస్ట్ అధికారులు పెద్ద మొత్తంలో మొక్కలు నాటారని చెప్పారు. కోతుల పేరుతో భూములు ఉండడమే విశేషమైతే, సంవత్సరాలుగా ఆ భూములను ఎవరూ కబ్జా చేయకపోవడం మరింత ఆసక్తిని కలిగించే అంశం. మనుషుల పేరు మీద రిజిస్టర్ అయిన భూములనే కబ్జాలు చేస్తున్న ఈ రోజుల్లో, కోతుల పేరుతో ఉన్న భూమిని కబ్జా చేయకపోవడం ఒకింత ఆసక్తికరమైన అంశం.

## రాళ్లతో కొట్టి చంపుతారన్న అవమానంతో..
# అఫ్ఘాన్ మహిళ ఆత్మహత్య

**కాబూల్, అక్టోబరు17:** తాలిబన్ల చేతిలో అవమానకర మరణం ఇష్టంలేక ఓ మహిళ ముందుగానే ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అఫ్ఘానిస్థాన్‌లో జరిగింది. ఈ కథనాన్ని స్థానిక మీడియా ఖామా ప్రెస్ బహిర్గతం చేసింది. పెళ్లైన ఓ వ్యక్తిని ఇష్టపడిన మహిళ అతడితో కలిసి వెళ్లిపోయింది. ఆ తర్వాత ఆ జంట తాలిబన్ల చేతికి చిక్కింది. అతణ్ని ఈ నెల 13న తాలిబన్లు ఉరితీసి చంపారు. ఆ తర్వాత ఆమెను రాళ్లతో కొట్టి చంపాలని తీర్మానించారు. దాంతో, ఆమె వారి చేతిలో అవమానకరంగా చనిపోవడానికి ఇష్టంలేక చున్నీతో ఉరేసుకొని చనిపోయింది. ఈ ఘటన ఘోరీ రాష్ట్రంలో జరిగింది. ఆ రాష్ట్ర పోలీస్ చీఫ్ అబ్దుల్ రహ్మాన్ దీనిపై వివరణ ఇచ్చారు. మహిళలకు జైళ్ల కొరత ఉన్నందున బహిరంగంగా రాళ్లతో కొట్టి చంపాలని తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఘోరీ రాష్ట్రంలోని మహిళలు ఇండ్లు వదిలి పారిపోతున్న ఘటనలు ఎక్కువయ్యాయి. చిన్న పొరపాట్లకే తాలిబన్లు వారికి పెద్ద శిక్షలు విధించడమే అందుకు కారణమని భావిస్తున్నారు. విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లోనూ మహిళలపై తాలిబన్లు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత మీడియా రంగంలో 80 శాతంమంది మహిళలు ఉద్యోగాలు మానేశారు. వైద్య, సామాజిక సేవా రంగాల్లోనూ మహిళలను ఉద్యోగాల నుంచి తొలగించారు. తాలిబన్ల అనుమతి లేకుండా మహిళలు ట్యాక్సీల్లో వెళ్లడంపైనా నిషేధం ఉంది.

# సింగిల్ బ్రాండ్ భారత్‌తో అన్ని సబ్సిడీ ఎరువులు: మోడీ కొత్త స్కీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** కేంద్రం ప్రధాన మంత్రి భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన కొందో వన్ నేషనల్ వన్ ఫెర్టిలైజర్' అనే కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద అన్ని సబ్సిడీ ఎరువులను ఒకే బ్రాండ్ కింద మార్కెట్ చేయడం తప్పనిసరి చేశారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ సమ్మేళన్ 2022 సందర్భంగా జరుగుతున్న రెండు రోజుల కార్యక్రమంలో సింగిల్ బ్రాండ్ భారత్ పేరుతో ఈ కొత్త పథకాన్ని ప్రారంభించారు. సబ్సిడీ ఎరువుల అక్రమ మార్గంలో తరలింపుకు చెక్‌పెట్టేలా ఈ పథకాన్ని తీసుకువచ్చారు. ఈ పథకం కింద యూరియా, డి అమ్మోనియా ఫాస్ఫేట్ (డిఎపి), మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (ఎంఒపి), ఎన్‌పికె వంటివి ఒకే బ్రాంక్ కింద విక్రయాలు జరుగుతాయి. అంతేకాకుండా సుమారు 600 పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను (పిఎంకెఎస్‌కె) కూడా ప్రారంభించారు. ఇవి రైతులకు వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తులు అందించడమే కాకుండా బహుళ సేవలను అందించే ఒక షాపుగా పనిచేస్తుంది. దేశంలో దాదాపు 3.5 లక్షలకుపైగా ఉన్న రిటైల్ దుకాణాలను పిఎంకెఎస్‌కెగా మార్చాలని కేంద్రం భావిస్తోంది. ఈ కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటివి అందించడమే కాకుండా, మట్టి, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన పరీక్ష సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందిస్తుంది. మోడీ ఈ రెండు రోజుల కిసాన్ సమ్మేళన్ కార్యక్రమంలో "ఇండియన్ ఎడ్జ్" అనే ఈ మ్యాగజైన్ కూడా ప్రారంభించారు. దీనిలో దేశీయ, అంతర్జాతీయ ఎరువుల సమాచారం, ఇటీవల ఉన్న ధరలు అభివృద్ధి, వినియోగాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తదితరులు పాల్గొన్నారు. లక్షలకుపైగా ఉన్న రిటైల్ దుకాణాలను పిఎంకెఎస్‌కెగా మార్చాలని కేంద్రం భావిస్తోంది. ఈ కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటివి అందించడమే కాకుండా, మట్టి, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన పరీక్ష సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందిస్తుంది.

మోడీ ఈ రెండు రోజుల కిసాన్ సమ్మేళన్ కార్యక్రమంలో "ఇండియన్ ఎడ్జ్" అనే ఈ మ్యాగజైన్ కూడా ప్రారంభించారు. దీనిలో దేశీయ, అంతర్జాతీయ ఎరువుల సమాచారం, ఇటీవల ఉన్న ధరలు అభివృద్ధి, వినియోగాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తదితరులు పాల్గొన్నారు.



# అన్నాడిఎంకె ఫౌండేషన్‌డే
## ఒపిఎస్,ఇపిఎస్ వర్గాల పోటాపోటీ

**చెన్నై, అక్టోబరు 17:** అన్నా డిఎంకె 51వ వ్యవస్థాపక దినోత్సవంరోజున పార్టీ వైరివర్గాలు వేరువేరుగా వేడుకలునిర్వహించాయి. తాత్కాలి ప్రధాన కార్యదర్శి మాజీ సిఎం ఎడప్పాడి పళనిసామి, మాజీ కోఆర్డినేటర్ ఒ పన్నీర్‌సెల్వం వర్గాలమధ్య పోటాపోటీ వేడుకలునిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పళనిసామి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పన్నీర్‌సెల్వం పార్టీ వ్యవస్థాపకుడు ఎంజి రామచంద్రన్ స్మారకవనంలోకి వెళ్లి అక్కడ నివాళులర్పించారు. ఆర్కాట్ వీధిలోని స్మారకవనంవద్ద ఆయన పతాకావిష్కరణచేసారు. సరిగ్గా ఏడాదిక్రితం ఇక్కడే ఆనాటి పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వికెశశికళ ఎంజిఆర్ స్మారక ఇంటివద్దనే గోల్డెన్‌జూబ్లి వేడుకలునిర్వహించాలని నిర్ణయించారు. పన్నీర్‌సెల్వం ఇందుకు వీలుకాదని ధ్వజమెత్తారు. మిఠాయిలు పంచిన పళనిసామి ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్దిదారులకు ధోతీలు, చీరెలను పంపిణీచేసారు. కెపి మునుస్వామి, నాథన్ ఆర్ విశ్వనాథన్, డిజయకుమార్, ఇతర మాజీ మంత్రులందరూ పాల్గొన్నారు. పన్నీర్‌సెల్వంవైపు ఆయన సహచరులు ఆర్ వైతిలింగమ్, జెసిడి ప్రభాకర్ తదితరులు వచ్చారు. ఎంజిఆర్, జయలలిత హయాంలో పార్టీక ఇపనిచేసిన వారంతా కలిసిరావాలని పార్టీకోసం పనిచేయాలని పన్నీర్‌సెల్వం పిలుపునిచ్చారు. అసెంబ్లీ బిఎసికి హాజరైన తర్వాత మాజీ కోఆర్డినేటర్ సెల్వం మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బైలాలను సవరించడం ప్రమాదకరమైన చర్య అని అన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలను కూడా పార్టీకోసం గుర్తించిన పరిస్థితి ఉండేదని, ఇపుడు కొత్త నియమనిబంధనలు కేవలం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికోసం పుట్టించారని ఆరోపించారు. జులై 11వ తేదీ పార్టీ సర్వసభ్య మండలి సమావేశంలోనే ఈనిర్ణయాలు జరిగాయని ఆయన అన్నారు. అదేరోజు పన్నీర్‌సెల్వంను పార్టీనుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే.

# ఉత్తర-దక్షిణ కొరియాల మధ్య మళ్లీ యుద్ధ వాతావరణం

**ప్యాంగ్యాంగ్, అక్టోబరు 17:** ఎప్పుడూ ఉప్పు-నిప్పులా ఉండే శత్రు దేశాలు ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇరుపక్షాల సైనిక కార్యకలాపాలు రెండు దేశాల మధ్య వాతావరణాన్ని వేడెక్కించాయి. ఉత్తర కొరియా అణ్వాయుధాలు, క్షిపణులను పరీక్షించాలని చూస్తుండగా, దానికి దక్షిణ కొరియా దీటుగా స్పందించేందుకు సంసిద్ధం అవుతోంది. తమ ఆయుధ సామర్థ్యాన్ని పరీక్షించుకుంటోంది. ఈ క్రమంలో తమ వార్షిక హోగుల్ మిలటరీ డ్రిల్‌ను దక్షిణ కొరియా దళాలు సోమవారం ప్రారంభించాయి. అమెరికా, జపాన్ ఉమ్మడి మిలటరీ డ్రిల్స్ ఈ శనివారం ముగియనున్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ఈ యేడాది వేగంగా ఆయుధ పరీక్షలను నిర్వహిస్తోంది. భారీ ఆయుధాలతో కూడిన అంతర్-కొరియా సరిహద్దు సమీపంలో స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. దాంతో దక్షిణ కొరియా కూడా ఆయుధ పరీక్షలకు దిగింది. అమెరికాతో కలిసి దాయాది దేశం ఉమ్మడి సైనిక కార్యకలాపాలపై ఉత్తర కొరియా కోపంగా ప్రతిస్పందించింది. ఇది తమను రెచ్చగొట్టడం, ప్రతిఘటనలను పురిగొల్పడం అని పేర్కొంది. దక్షిణ కొరియా ప్రభుత్వం మాత్రం ఇది తాము నిర్వహించే రక్షణ కార్యక్రమాలు అని చెబుతోంది. గత వారం ఉత్తర కొరియా క్షిపణిని ప్రయోగించడం, దాదాపు 500 రౌండ్ల ఫిరంగులను కాల్చడంతో పాటు సముద్ర సరిహద్దు సమీపంలో అనేక యుద్ధ విమానాలను ఎగురవేయడంతో ఉద్రిక త్తలు చెలరేగాయి. ఈ చర్యను దక్షిణ కొరియా ఖండించింది. సరిహద్దు ప్రాంతంలో శత్రు చర్యలను నిషేధించే ఒప్పందాన్ని ఉల్లంఘించి నట్లు అభివర్ణించింది.

# పన్నుకోత నిర్ణయాలను రద్దుచేసిన బ్రిటన్ ఆర్థికమంత్రి
## పార్లమెంటులో సుదీర్ఘ ప్రకటన చేసేందుకు కసరత్తులు

**లండన్, అక్టోబరు 17:** బ్రిటన్ ఆర్థికమంత్రి జెరెమీ హంట్ ఎన్నికలకుముందు ప్రకటించిన పన్నులకోత నిర్ణయాలను పూర్తిగా వెనక్కి తీసుకున్నారు. రెండువారాలక్రితం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆదాయపు పన్నులో



కోత విధిస్తామని హామీలిచ్చినసంగతి తెలిసిందే. ఈ నిర్ణయం ఆర్థిక మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. మొత్తం అన్ని పన్నులకోతలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ వ్యయంలోకూడా కోతపెడుతున్నట్లు ప్రకటించారు. ఆదాయపు పన్నులో వ్యూహాత్మకంగా ఒక పర్సంటేజిపాయింట్‌కోతను వచ్చే ఏడాదినుంచి అమలుచేయాలని భావించామని, ఇకపై ఆ నిర్ణయం అమలుకాబోదన్నారు. అలాగే ఇంధన ధరలపై పరిమితులు విధించారు. దీనివల్ల గృహావసరాల వినియోగదారులు వారి బిల్లులను చెల్లించుకోగలుగుతారు. మరోసారి వచ్చే ఏప్రిల్‌లో సమీక్షచేస్తామని కూడా ప్రకటించారు. కొత్త ఆర్థికమంత్రిగా క్వాసి క్వార్టెంగ్‌ను తొలగించిన తర్వాత ప్రధాని లిజ్‌ట్రస్ హంట్‌ను ఆర్థిక మంత్రిగా నియమించారు. అంతకు ముందున్న క్వార్టెంగ్ కనీసం ఆరువారాలుకూడా పట్టుమని ఆర్థికశాఖలో లేరు. ఎన్నికల్లో 45 బిలియన్ పౌండ్లు అంటే 50 బిలియన్ డాలర్ల పన్నులకోతను తీసుకువచ్చే హామీలు గుప్పించారు. ఎన్నికలయిన తర్వాత అధికారంలోకి వచ్చినవెంటనే నిర్ణయాలపై సమీక్షచేయడంతో ఆర్థిక మార్కెట్లకు విఘాతం కలిగింది. దీనితో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అత్యవసర చర్యలు చేపట్టాల్సి వచ్చింది. భారీ ఆదాయవనరులున్న వారికి కూడా ఆదాయపు పన్నుల్లో తగ్గింపులపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

పౌండ్ మారకం విలువలు రికార్డుస్థాయికి పడిపోయాయి. దీనివల్ల ప్రభుత్వ రుణపరపతి కూడా పెరిగిపోయింది. ప్రభుత్వ బాండ్లను కొనుగోలుచేయడంద్వారా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ కొంతమేర ఆర్థికసంక్షోభాన్ని కట్టడిచేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ ఆండ్రూ బెయిలీ, ప్రధాని లిజ్‌ట్రస్‌లతో సుదీర్ఘచర్చలు కూడా జరిపారు. పార్లమెంటులో ఇందుకు సంబంధించి ఆర్థికమంత్రి ప్రకటన కూడా చేయనున్నారు. బ్రిటన్ కరెన్సీ పౌండ్ ఈ పన్నులకోత రద్దునిర్ణయాలతో 0.5శాతం పెరి గింది. లండన్‌లో ఒక పౌండ్‌కు 1.1229 డాల ర్లుగా చెలామణి అయింది. పదేళ్ల ప్రభుత్వ బాండ్లపై రుణపరపతి వ్యయాలు 4.060శాతంగా ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2056, మృతులు 6
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,30,888

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2675 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,23,997కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,68,557 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,857కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,699కి చేరగా, 79,76,507మంది వరకు కోలుకున్నారు. 1,48,372మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,17,127కి చేరింది. అందులో 67,40,959మంది కోలుకున్నారు.71,310మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,813కి చేరింది.

# విత్తన రాయితీలకు మంగళం

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. రానున్న యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## మరిన్ని ప్రాంతాలకు విస్తరించిన లంపీ స్కిన్ వైరస్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో లంపీ స్కిన్ వైరస్ మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తోంది. భూపాలపల్లి మినహా మిగిలిన అన్ని జిల్లాలకూ ఈ వ్యాధి ప్రబలింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పశు సంపదలో ఇప్పటి వరకూ 0.27 శాతం మేర లంపి స్కిన్ వ్యాపించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 5,220 పశువులకు ఈ లంపి స్కిన్ వైరస్ సోకినట్లు పశు సంవర్ధక శాఖ లెక్కకట్టింది. ఈ వ్యాధికి గురైన వాటిల్లో పలు పశువులు కోలుకోగా, 24 ఆవులు మృతి చెందాయి. ఇంకా లంపి స్కిన్ వైరస్ 2,485 పశువులు బాధపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా రాష్ట్రంలో ఇంత వరకూ 5,34,280 పశువులకు వ్యాక్సిన్లు వేశారు.

# మునుగోడులో బిజెపి గెలుపు ఖాయం

- టిఆర్ఎస్-కాంగ్రెస్‌లది డూప్ ఫైట్
- కాంగ్రెస్ పోటీ ఉనికిని చాటుకోవడం కోసమే
- బిజెపి ఎంపి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఖాయం అని, ఎక్కడ ప్రచారానికి వెళ్లినా ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని బిజెపి ఎంపి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ కుటుంబం చెప్తున్న గజకర్ణ, గోకర్ణ విద్యలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజలను, పాలన గాలిక వదిలేసి ఢిల్లీలో కెసిఆర్ చక్కర్లు కొడుతున్నారన్నారు. ఓటమి గ్రహిస్తూనే టిఆర్ఎస్ అప్రజాస్వామిక పనులకు తెగబడిందన్నారు. ఓటమి అని తెలిసి బిజెపి మీద దాడులు దిగుతున్నారన్నారు. చవకబారు టిఆర్ఎస్ ప్రచారాన్ని ప్రజలు చీదరిస్తున్నారన్నారు. మునుగోడును ఇప్పుడు దత్తత దేఇనికి ఇన్నేండ్లు ఏం చేశారన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో మీరిచ్చిన ఒక్క వాగ్దానం కూడా నెరవేరలేదన్నారు. మీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలిచినా పనిలేని దద్దమ్మనా అందుకే కెటిఆర్ఎస్ దత్తత తీసుకుంటున్నట్లు ఉందన్నారు. మందులు, విందులు, చిందులతో అధికార పార్టీ పగలి వేశగాళ్లలాగా ఉందన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో గట్టుప్పల్ మండలం వచ్చిందని, చర్లగూడెం భూ నిర్వాసితులకు డబ్బులు డిపాజిట్ చేశారని, ఇది రాజీనామా ద్వారా వచ్చిందన్నారు. బిజెపి ఉద్యమం, ఒత్తిడి వల్లనే గొల్ల, కురుమల నగదీ బదిలీ అయిందన్నారు. చండూరు, చౌటుప్పల్‌లో సిసి రోడ్లు, అంతర్గత రోడ్లు రాజీనామా ద్వారానే సాధ్యం అయిందన్నారు. గిరిజన బంధు పేరుతో మోసం చేయాలని, రిజర్వేషన్ పేరుతో నాటకాలు చేస్తున్నారన్నారు. కానీ అడవి బిడ్డ, గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన బిజెపి వైపే గిరిజన బిడ్డలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఉనికికి చాటు కోవడానికే అన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్‌లది డూప్ ఫైట్ అన్నారు. కాంగ్రెస్‌కు పడ్డ ఓటు మూసి మురికిల పడ్డట్లే అన్నారు. దేశమంతా రాహుల్‌గాంధీ ది కాంగ్రెస్ చోడో యాత్ర, తెలంగాణలో కాంగ్రెస్, టిఆర్ఎస్ జోడో యాత్ర అన్నారు. తొక పార్టీల తొక పట్టుకుని టిఆర్ఎస్ కుక్కతోక పట్టుకుని గోదారి ఈడినట్లు ఉందన్నారు. కమ్యునిస్టు కార్యకర్తలు కూడా కమ్యునిస్టు నాయకుల నిర్ణయంను జీర్ణించుకోలేక బిజెపిలో చేరుతున్నారన్నారు. తెలంగాణ పోయింది ఇప్పుడు దక్షిణ భారతం అంటూ నాటకాలు చేస్తున్నారన్నారు. మునుగోడు పలితం ద్వారా మీ ప్రభుత్వం పతనానికి నాంది పలకనుందన్నారు. ఉగ్రవాదుల మూలాల తెలంగాణ అడ్డా అవుతుంటే, ఇప్పుడు ఆర్థిక నేరాలకు కూడా అడ్వా అవుతుందన్నారు. రసాయన ఎరువులు రైతులకు మరింత చేరువ చేసే పనిలో మోడి ఉన్నారని, యూరిపై మోడీ సర్కార్ భారీ రాయితీలు ఇచ్చి రైతులకు అండగా ఉంటుందన్నారు.

## హైదరాబాద్ జిల్లా సిటీ కేడర్‌ను పాతపద్ధతిలోనే కొనసాగించాలి

### పాత పద్ధతిలోనే పదోన్నతులు, బదలీలు చేపట్టాలి

### తీర్మానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా సిటీ క్యాడర్‌ను పూర్వ పద్ధతిలోనే అదేవిధంగా ఉంచేలా చూడాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. పాత పద్ధతి లోనే పదోన్నతులు, బదలీలు చేపటా ్టలని తీర్మానం చేసినట్టు సంఘం ర్రాష్ట అధ్యక్షులు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారి తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలు సమస్యలపై చర్చించి.. పలు తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు. మార్చిలో జరిగే హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సంఘం పోటీ చేయాలని తీర్మానించినట్టు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న కాసం ప్రభాకర్‌ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు బ్రహ్మాచారి తెలిపారు. ఇందుకు సంబంధించి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు తెలిపారు. త్వరలో విధి విధానాలను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు చెప్పారు.

## కల్వకుంట్ల కుటుంబంతోనే నా జీవితకాల రాజకీయ ప్రయాణం

### డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

**హైదరాబాద్ (సికింద్రాబాద్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారం నిరాధారమైందని, ఈ తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. సోసియల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం జరుపుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే తాను ట్విట్టర్ ద్వారా ఖండించినట్లు పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబంతో తన జీవితకాల రాజకీయ ప్రయాణం ఉంటుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్, కేటీఆర్‌లు ఉన్నా, కేటీఆర్ కుమారుడు ముఖ్యమంత్రిగా ఉన్నా వారితోనే ఉంటామన్నారు. తన మనవళ్లు కూడా కల్వకుంట్ల కుటుంబంతోనే ఉంటారన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# మునుగోడులో కోట్లు కుమ్మరిస్తున్న బిజెపి, టిఆర్ఎస్

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మునుగోడులో కోట్ల రూపాయలను తీసుకుని వచ్చి ప్రచారం చేస్తున్నాయని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు అభ్యర్థి స్రవంతితో కలిసి మీడియాతో మాట్లాడారు. మునుగోడుకు సంబంధించిన వీడియోను చూసామని, అందులో టిఆర్ఎస్, బిజెపి ఏవిధంగా డబ్బులను ఖర్చుచేస్తుందో తెలిసిపోతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా మంత్రి మల్లారెడ్డి ఒక గ్రామంలో ఓట్ల కోసం రూ.12లక్షల ఇస్తాం అని చెప్పి రెండు లక్షలు ఇవ్వడంతో గ్రామస్తులు అడ్డుకున్నారన్నారు.

బాధ్యత కల్గిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు మునుగోడులో విచ్చల విడిగా ధన ప్రవాహం కొనసాగిస్తున్నారన్నారు. బిజెపి వాళ్ల కోట్ల రూపాయల మూటాలతో మునుగోడులో దిగారన్నారు. కార్లు, బండ్లు ఇస్తాం, లక్షల రూపాయలు ఇస్తామని చెబుతున్నారన్నారు. అనేక మంది యోధులు పోరాటం చేసి స్వాతంత్ర్య తీసుకుని వచ్చి అద్భుతమైన ఓటు హక్కును కల్పిస్తే టిఆర్ఎస్, బిజెపి వాళ్ల డబ్బులు పెట్టి ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారన్నారు. ఎవరూ విలువ కట్టలేనిది ఓటు అన్నారు పొరపాటును మల్లారెడ్డి, బిజెపి నేతలు కొనుగోలు చేస్తామంటే మునుగోడుకు అవమానం అన్నారు.

ప్రజాస్వామ్యంగా ఓటు హక్కును వినియోఇంచుకోవాలని కోరుతున్నామన్నారు. విచ్చల విడి ధనంలో వచ్చిన టిఆర్ఎస్, బిజెపిల మీద ఎన్నికల సంఘాన్ని కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వదిలేసి ధన బలం చూపిస్తున్నారు. ఇలాగే ఉంటే ఎన్నికలు జరగకుండా వేలం వేస్తే బాగుంటుందేమే అనిపిస్తుందన్నారు.

రాష్ట్రంలో దోచుకున్న సొమ్ము, అటు కేంద్ర నుంచి తెచ్చిన సొమ్ముతో రెండు పార్టీలు ధనం బలం చూపించి ఓట్లు కొంటున్నారన్నారు. భారతదేశంలతో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అధ్యక్ష పదవి ఎన్నికలు నిర్వహించడం శుభసూచికం అన్నారు. మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపిలు రెండు అధికార, ధన బలాన్ని ఉపయోగిస్తున్నాయన్నారు. అమ్ముడి పోని వారిని కూడా భయనభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

ఎన్నికల సంఘాన్ని, మునుగోడు ప్రజలకు చెబుతున్న ధన బలంతో వచ్చే నాయకులు ప్రజాసంక్షేమం గురించి ఆలోచించరని, నైతిక సిద్దాంతాలను చంపడానికి ఈ ఉప ఎన్నిక అన్నారు. ఓటర్లు తనను ఆదరిస్తారన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు.




## ఒకే దేశం.. ఒకే పెన్షన్

### పాత పెన్షన్ విధానానికి అన్ని పార్టీలు కట్టుబడి ఉండాలి

### జాతీయ పాత పెన్షన్ సాధన అసోసియేషన్ అధ్యక్షుడు బిపి రావత్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఒకే దేశం.. ఒకే పెన్షన్ విధానం అమలు చేయాలని జాతీయ పాత పెన్షన్ సాధన అసోసియేషన్ డిమాండ్ చేసింది. పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త సడక్ యాత్రను చేస్తున్నట్టు అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడబు బీపీ రావత్ తెలిపారు. దేశ వ్యాప్త సడక్ యాత్రలో భాగంగా ఇప్పటికే అసోసియేషన్ తరపున ఈ నెల 9న కాశ్మీర్ లాల్ చౌక్ నుంచి యాత్రను ప్రారంభించినట్టు తెలిపారు. సడక్ యాత్ర వివిధ రాష్ట్రాల మీదుగా సోమవారం హైదరాబాద్ చేరుకుందని జాతీయ పాత పెన్షన్ సాధన అసోసియేషన్ జాతీయ సలహాదారు, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయిన చిలగాని సంపత్ కుమార్ స్వామి తెలిపారు. పాత పెన్షన్‌ను సాధించడం దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులను జాగృతం చేయడం కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సడక్ యాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 9న కాశ్మీర్‌లోని లాల్ చౌక్ నుంచి ప్రారంభమైన సడక్ యాత్ర జలందర్(పంజాబ్), సహరాన్పూర్(ఉత్తర్‌ప్రదేశ్) హరిద్వారా(ఉత్తరాఖండ్), మీరట్(ఉత్తర్‌ప్రదేశ్) ఢిల్లీ, ఆగ్రా, గ్వాలియర్ (మధ్యప్రదేశ్), ఝాన్సీ(ఉత్తర్‌ప్రదేశ్), నాగపూర్(మహారాష్ట్ర) మీదుగా సోమవారం హైదరాబాద్ చేరుకుందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని అమరవీరులకు నివాళులర్పించారు. జాతీయ అధ్యక్షులు బీపీ రావత్ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి కట్టుబడి ఉండాలన్నారు. ఎవరైతే పాత పెన్షన్ అమలుకు నిర్ణయం తీసుకుంటారో వారికే దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుదని రావత్ స్పష్టం చేశారు. ఈ యాత్రలో భాగం పంచుకుంటున్న తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిలగాని సంపత్‌కుమార స్వామి మాట్లాడుతూ ఇప్పటికే దేశంలోని మూడు రాష్ట్రాలు సీపీఎస్‌ని రద్దు చేశాయని గుర్తు చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ జాతీయ పార్టీ స్థాపించారు కాబట్టి వారిని భారతదేశ ఉద్యోగ, ఉపాధ్యాయ బంధు కావాలని ఆకాంక్షిస్తూ.. పాత పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేకూర్చాలని కోరుతున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో టీఈఏ సెక్రటరీ జనరల్ జి నిర్మల, వినోద్ కనోజియా, భారతెందు యాదవ్, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ ఆదిత్య, జాజుల రంజిత్, గడ్డం బాలస్వామి, ఆనంద్, వేముల రాధిక, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 20న డిఎంహెచ్‌ఒ ఆఫీసుల ముందు ఎఎన్ఎంల ధర్నా

### తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిూస్ యూనియన్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఎఎన్ఎంలు, ఇతర సిబ్బంది అందరినీ యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న రాష్ట్రంలోని అన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ(డీఎంహెచ్‌వో) కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిూస్ యూనియన్ తెలిపింది.

సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని అలాగే ఇతర అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 20న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని నిర్ణయించినట్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాద నాయక్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన యూనియన్ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఎంలోని రెండవ ఏఎన్ఎంలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెటర్స్ ఏఎన్ఎంలతోపాటు ఇతర ఉద్యోగులు కూడా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. కానీ వీరికి ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా, ఉద్యోగభద్రత ఇతర చట్టబద్ద హక్కులు అమలు చేయకుండా నిర్లక్ష్యానికి గురి చేయడం సమంజసం కాదన్నారు.

వారు ఏక కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలా ఆరోగ్య పథకాలు సమర్థవంతంగా అందిస్తున్నారని తెలిపారు. ఇంత బాగా పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వీరి నుంచి శ్రమ దోపిడీ చేస్తుందని యూనియన్ నాయకులు మండిపడ్డారు. ఏ కాలంలో అనేక కార్యక్రమాలు చేయడం మూలంగా విపరీతమైన పని ఒత్తిడితో మానసికంగా, శారీరకంగా కుంగిపోయి తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారిన యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని డిమాండ్ చేశారు. అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 20న ధర్నాలు చేస్తున్నట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

# బిసి గణనపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం చేయాలి

- లేకుంటే రాహుల్ భారత్ జోడో యాత్రను అడ్డుకుంటాం
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారతజోడో యాత్ర ఈనెల 23న తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో దేశంలోని డైబ్బైకోట్లమంది బిసిల అస్థిత్వానికి సంబంధించిన బిసిగణనపై ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్‌పార్టీ పార్టీ తన రాజకీయ విధానాన్ని ప్రకటించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర పేరుతో రాహుల్‌గాంధీ పాదయాత్ర చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఇదే సమయంలో దేశజనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిల ఆకాంక్షలపైన రాహుల్ నేటివరకు స్పందించకపోవడంలో అంతర్యమేమింటని ప్రశ్నించారు. చేయాల్సిన కేంద్రప్రభుత్వం చేయడంలేదు ..అడగాల్సిన ప్రధాన ప్రతిపక్షం అడగటం లేదన్నారు. బిసిలంటే కాంగ్రెస్ బిజెపిలకు లెక్కలేదని బిసి గణనపై రెండుపార్టీలు నాటకాలాడుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే ఏడు రాష్ట్రాల అసెబ్లీలు తీర్మాణం చేసి ..ప్రధానికి లేఖరాసినప్పటికీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తనవైఖరి ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. బిసి కులాల లెక్కలు తీయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ గాంధీభవన్‌లో మీటింగ్‌పెట్టాలని .. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని లేనపక్షంలో రాహుగాంధీయాత్రలో బిసిల నిరసనను చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈసమావేశంలో బిసికులసంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, విద్యార్థి సంఘం అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు క్వాలిఫైయింగ్ మార్కులు లేవు

### ఖాళీలకు అనుగుణంగా 1:50 రేషియోలో మెయిన్స్‌కు ఎంపిక: టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష క్వాలిఫైయింగ్ మార్కులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) స్పష్టత ఇచ్చింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు మినిమమ్ క్వాలిఫైయింగ్ మార్కులంటే ఏమీ లేవంటూ కమీషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఏప్రిల్ 26, 2022న నోటిఫికేషన్ నంబర్ 04-2022ను జారీ చేసినట్టు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షను 3,42,954 మందికి నిర్వహించినట్టు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష అనేది కేవలం ఒక స్క్రీనింగ్ పరీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. జోన్‌లలో ఉన్న ఖాళీలు, రిజర్వేషన్ల ఆధారంగా మొత్తం ఉన్న పోస్టులలో ఒక్కో పోస్టుకు 50 మందిని చొప్పున షార్ట్‌లిస్టు చేపట్టనున్నారు. ఇందుకోసం ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. కేటగిరీ వారీగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు చేయనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం మెయిన్స్‌కు షార్ట్‌లిస్టు చేయడాకికే ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించినట్టు ప్రకటనలో తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ అమలు చేయాలి

### సిఎస్, కమిషనర్‌కు లారీ యజమానుల సంఘం నేతల భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నడుస్తున్న లారీలకు సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేయాలని లారీ యజ మానుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంత్రి శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో లారీ యజమాన్యాల సంఘాల అసోసియేషన్ నేతలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, రవాణా శాఖ కమిషనర్ శ్రీనివాస రాజుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేలాది లారీలు తిరుగుతున్నాయని, వీటికి ఒకే విధంగా సింగిల్ పర్మిట్‌తో నడిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాత లారీలకు గ్రీన్ టాక్స్ తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా లారీలు ఓవర్ లోడ్‌తో నడిపే డ్రైవరఢ్లు లైసెన్స్ సస్పెన్షన్‌ను పూర్తిగా రద్దు చేయాలని సూచించారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ, మున్సిపల్టీల పరిధిలో లారీల రవాణా రుసుమును వసూలఉ చేయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని లారీ యజమానుల అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నందారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్ యాదయ్యగౌడ్, తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాజేందర్‌రెడ్డి, ఇతర నేతలు చాంద్ పాషా, సలీం, లింగస్వామిగౌడ్, బాల్‌రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పనులను సత్వరమే పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** నగరంలో జరుగుతున్న నాలాల పనులను సత్వరమే పూర్తిచేయాలంటూ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన ఎస్ఎన్‌డిపి పనులను జోనల్, జలమండలి, ఎస్ఎన్‌డిపి, లేక్ అధికారులతో కలిసి సమీక్షించారు. నగరంలో పలు ప్రాంతాల కాలనీలు వరదముంపు వలన ఇబ్బందులు పడుతున్నామని తనకు ఫిర్యాదు వస్తున్నాయని మేయర్ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏ శాఖ చేపట్టినా అందరూ కలిసి యుద్ద ప్రాతిపదికన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒక్కొక్క పని ఎన్ని రోజులలో పూర్తిచేస్తారో ఆ లక్ష్యాన్ని నిర్ణయించుకుని పని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలు ఉంటే జోనల్ కమిషనర్‌లకు తెలపాలన్నారు. జోనల్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తీసుకోవాలని స్థానిక జోనల్ కమిషనర్ మమను కోరారు. పనులు అక్కడడక్కడ చేసి మధ్యలో వదిలేసి మరొక చోట పనులు చేపడుతున్న నేపథ్యంలో వర్షాల వల్ల లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇక నుంచి అలా కాకుండా చేపట్టిన పనులు నిరంతాయంగా అయ్యే విధంగా చేయాలన్నారు. కోర్టు కేసులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఎస్ఎన్‌డిపి పనులను నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కాంట్రాక్టర్ మెన్, మెటీరియల్ పెంచి నిరంతరాయంగా పనులు జరిగే విధంగా చూడాలన్నారు. సుభాష్‌నగర్ పైప్‌లైన్ పనులను, శివారెడ్డి నగర్ తదితర పనులను గోదావరి గాయంత్రి కాలనీ ప్రాంతాల్లో పలు కాలనీలకు సంబంధించిన ముంపు నివారణ పనులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ మమత, ఎస్ఎన్‌డిపి సిఈ వసంత, ఎస్ఈలు చిన్నారెడ్డి, ఆనంద్‌లతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# బ్రిటన్ ప్రధాని లిజ్‌ట్రస్‌పై అవిశ్వాస తీర్మానం!

సిద్ధమవుతున్న అధికార కన్జర్వేటివ్ పార్టీ



**లండన్, అక్టోబరు 17:** బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం తలెత్తే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ప్రధాని లిజ్‌ట్రస్‌ను పదవి నుంచి దించేందుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నట్లు బ్రిటన్ వార్తా పత్రికల్లో కథనాలు వెల్లువెత్తాయి. అధికార కన్జర్వేటివ్ పార్టీకి చెందిన దాదాపు 100 మంది పార్లమెంట్ సభ్యులు ట్రస్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం సమర్పించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అక్టోబరు 24లోగా ఆమెకు ఉద్వాసన పలికే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కన్జర్వేటివ్ పార్టీ ఎన్నికల కమిటీ హెడ్ గ్రాహమ్ బ్రాడీకి ఎంపిలు తమ అవిశ్వాస పత్రాలను సమర్పించనున్నట్లు డెయిలీ మెయిల్ పత్రిక వెల్లడించింది. ట్రస్ సమయం ముగిసిందని, అవిశ్వాస తీర్మానంపై తక్షణమే ఓటింగ్ నిర్వహించేందుకు వీలుగా నిబంధనలు మార్చేలా ఆదేశాలివ్వాలని ఎంపిలు కోరనున్నట్లు సమాచారం. అయితే ఇందుకు బ్రాడీ విముఖత వ్యక్తం చేసినట్లు సదరు పత్రిక పేర్కొంది. అక్టోబరు 31న ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో మరో ఆర్థిక వ్యూహాన్ని ప్రకటించేలా ట్రస్, ఆర్థిక మంత్రి హంట్‌కు మరో అవకాశం ఇవ్వాలని బ్రాడీ ఎంపిలకు సూచించినట్లు ఆ కథనం వెల్లడించింది. మరి దీనిపై ఎంపిలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ట్రస్ సారథ్యంలో ప్రవేశపెట్టిన మినీ బడ్జెట్‌తో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలై గందరగోళానికి దారి తీసిన విషయం తెలిసిందే. మినీ బడ్జెట్‌లో సంపన్నులకు పన్ను కోతలు విధించడం ఆందోళన నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం ఆ తర్వాత ఆర్థిక మంత్రిగా ఉన్న క్వాసీ కార్టెంగ్‌ను పదవి నుంచి తొలగించడం వంటి పరిణామాలతో లిజ్ ట్రస్‌పై పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తోన్న విషయం తెలిసిందే. పార్టీలో 62 శాతం మంది నేతలు తాము తప్పుడు అభ్యర్థిని ఎన్నుకున్నామనే భావనలో ఉన్నట్లు ది టైమ్స్ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడయింది. ఈ క్రమంలోనే ఆమెను పదవి నుంచి దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు బ్రిటన్ వార్తా పత్రికలు వెల్లడిస్తున్నాయి. ఆమెను తొలగించి ప్రధానిగా రిషి సునాక్‌కు తెరపైకి తెచ్చేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు బహిర్గతమైంది. అదే జరిగితే 2016లో ఐరోపా సమాఖ్య నుంచి బ్రిటన్ వైదొలిగిన తర్వాత ప్రధాని అర్ధంతరంగా పదవి నుంచి దిగిపోవడం ఇది మూడోసారి కానుంది.

# బాబు ఏక్ నంబర్.. బేటా దస్ నంబర్

- సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌పై పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధ్వజం

**మునుగోడు, అక్టోబరు 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాస్వామ్యం బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందుతారని ధన దాహం కాంట్రాక్టుల కొరకు కాంగ్రెస్ పార్టీని తాకట్టు పెట్టి కాంగ్రెస్ను తుంగలో తొక్కాలని చూస్తున్నారని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన నయవంచక రాజగోపాల్ రెడ్డి ని ఓడించి మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి, కెసిఆర్ కేటీఆర్ హరీష్ లాంటి మాయగాళ్లు వస్తున్నారు వాళ్ల మాటలు నమ్మవద్దని బాబు ఏక్ నెంబర్ బేటా దస్ నెంబర్ అని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం శుక్రవారం ఆయన హాజరై మునుగోడు ఉప ఎన్నిక బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థితో కలిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎనిమిది ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అప్పుల ఊబిలో ముంచెత్తారు. బంగారు తెలంగాణను బొందల గడ్డ తెలంగాణగా కెసిఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు మార్చారు. నీ ఊరు కాదు ఆకు రౌడీలతో కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరిస్తే చెట్టుకు కట్టేసి కొడతామని రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. బీజేపీ పార్టీ విగ్రహం కోసమే ఎన్నికల్లో తెచ్చింది అన్నారు ప్రజలను రెచ్చగొట్టే విధంగా, భావోద్వేగాలతో మాట్లాడడం సరైంది కాదన్నారు. పోడు భూములు సమస్యలు తీరాలన్న, నిత్యావసర ధరలు తగ్గాలన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి అన్నారు. అనంతరం పుట్టపాక గ్రామంలో ప్రసంగించారు. నల్గొండ గడ్డ మన ఆడబిడ్డ పాల్వాయి స్రవంతిని ఆశీర్వదించండి ఆలోచన చేయండి నల్గొండ జిల్లా పోరాటాలకు మారుపేరు మునుగోడు గడ్డ పోరాటానికి మారుపేరు అట్లాంటి ప్రాంతాన్ని బిజెపి టీఆర్ఎస్ నాయకులు సీసాలు తెచ్చి, మూటలతో వచ్చి మాయ మాటలు చెప్పి ఇక్కడ ప్రజలను మందు పోస్తారు అంట పైసలు ఇస్తారంట మన ఓట్లు కొల్లగొడతారంట వీళ్ల ధైర్యం నిన్నటి ఒకాయన వచ్చిండు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని అన్నారు. ములుగులో సీతక్క మునుగోడులో స్రవంతి ఉంటే సమ్మక్క సారక్కలా ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైతే శాసనసభలో మీ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తారని చెబుతున్న అదిపెద్దయారు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ రాజగోపాల్ రెడ్డికి ఏం అన్యాయం చేసిందన్నారు. ఈ మాయలోడి మాటలు నమ్మి మునుగోడు ప్రజలు మోసపోవద్దని తెలంగాణ ఇచ్చింది తెలంగాణను



అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీని అని రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, చల్ల మల్ల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, రోహిత్ చౌదరి, బండ్రు శోభారాణి, వంగూరి సత్య యాదవ్, గణం అంజయ్య ,కాంగ్రెస్ నాయకురాలు బుజ్జి,పున్న కైలాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డిలు కోవర్టు రెడ్డిలే: మాజీమంత్రి కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** 2014లో మోడీ ప్రధాని అయినప్పుడు డాలర్ విలువ 58 రూపాయలు ఉండేదని, ఇప్పుడు డాలర్ 82 రూపాయలకు పడిపోయిందని మాజీ మంత్రి కడియం శ్రీహరి మండిపడ్డారు. ద్రవ్యోల్బణం పెరిగిపోతుందని,ఆర్థిక వృద్ధి రేటు తగ్గుతోందని, 2014లో ఆర్థిక వృద్ధి రేటు 7శాతం ఉంటే ఇప్పుడది 5శాతానికి దిగజారిందని ఎద్దేవా చేశారు. సోమవారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎంపీ లింగయ్య యాదవ్, ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్సీలు విజి గంగాధర్‌గౌడ్, యెగ్గె మల్లేశంలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2014లో భారత్ స్థాయి 121 దేశాల్లో 55వ స్థానంలో ఉండేదని, ఇప్పుడు 107 స్థానానికి పడిపోయిందన్నారు. అన్నింటిలో భారత్ స్థాయిని మోడీ పాలన దిగజార్చిందని మండిపడ్డారు. తెలంగాణపై బిజెపి కక్ష కట్టిందని, నిధులు రాకుండా అడ్డుగా ఉంటుందని, తెలంగాణ బిజెపి నేతలు దద్దమ్మలుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బిజెపి నేతలకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటారా? అని నిలదీశారు.

తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బండి సంజయ్ ఏం చేస్తున్నారని కడియం ప్రశ్నించారు. ప్రశ్నించే వాళ్లను అర్బన్ నక్సల్స్‌గా ముద్ర వేస్తున్నారని, ప్రత్యర్థి పార్టీలపై ఇడి, సిబిఐల చేత ప్రతిపక్ష పార్టీలను వేధిస్తుందని మండిపడ్డారు. బిజెపి అధికార దాహం,రాజగోపాల్‌రెడ్డి అహంకారం మునుగోడు ఉప ఎన్నికకు కారణంగా ఉన్నాయని, కాంగ్రెస్‌లో ఉంటూ రాజగోపాల్‌రెడ్డి బిజెపికి కోవర్టుగా పనిచేయడంతో 18వేల కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవర్టు అంటే రాజగోపాల్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. మునుగోడులో కోమటిరెడ్డి ఎందుకు ప్రచారం చేయడం లేదని,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా కోవర్టు రెడ్డి అని పిలువక ఏమని పిలువాలని కడియం అడిగారు. డబ్బు ఉందనే అహంకారంతో కోమటిరెడ్డి బ్రదర్స్ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని,మునుగోడు ప్రజలు వారికి రాజకీయంగా సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. సిఎం కెసిఆర్ తెలంగాణ రక్షకుడుగా ఉన్నారని, మునుగోడు ప్రజలు ఆ కోణంలోనే తీర్పును ఇవ్వాలని కోరారు.

# మంత్రి సబితా ఇంద్రారెడ్డికి చుక్కెదురు

నిందితుల డిశ్చార్జ్ పిటిషన్ల కొట్టివేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో నిందితులకు సిబిఐ కోర్టులో చెక్కుదురైంది. కేసు నుంచి తొలగించాలని కోరుతూ ఐదుగురి డిశ్చార్జ్ పిటీషన్లను సిబిఐ న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి,గనుల శాఖ రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృపానందం,మాజీ డైరెక్టర్ విడి రాజగోపాల్,గాలి జనార్ధన్‌రెడ్డి పిఏ అలీఖాన్ అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి గనుల లీజుల కేటాయింపులో అక్రమాలు జరిగాయన్న అభియోగాలపై 2012లో న్యాయస్థానంలో సిబిఐ అభియోగపత్రాలు దాఖలు చేసింది. కాగా, చార్జ్‌షీట్ నుంచి తమ పేర్లు తొలగించాలని నిందితులు గాలి జనార్ధన్‌రెడ్డితో పాటు మంత్రి సబితా ఇంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, కృపానందం,వీడీ రాజగోపాల్, అలీఖాన్ డిశ్చార్జ్ పిటీషన్లు దాఖలు చేశారు. గాలి జనార్ధన్‌రెడ్డి గతంలోనే తన డిశ్చార్జ్ పిటీషన్‌ను వెనక్కి తీసుకున్నారు. మిగతా నిందితుల పిటీషన్లపై సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఈ నిందితులంతా అధికార దుర్వినియోగానికి పాల్పడి గాలి జనార్ధన్‌రెడ్డితో కుమ్మక్కయ్యారని సిబిఐ అభియోగం,అయితే సిబిఐ తమను అనవసరంగా ఇరికించిందని,చార్జ్‌షీట్ నుంచి తొలగించాలని నిందితులు సిబిఐ కోర్టులో వాదించారు. తాము విధులు మాత్రమే నిర్వర్తించామని, ఓఎంసీతో ఎలాంటి సంబంధం లేదని ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని చెప్పారు. కానీ నిందితులందరి ప్రమేయంపై ఆధారాలు,సాక్షుల వాంగ్మూలాలు ఉన్నాయని సిబిఐ తెలిపింది.

# చేనేత కార్మికులు బిజెపికి బుద్ధి చెప్పాలి

**నేత వస్త్రాలపై పన్ను వేసిన తొలి ప్రధాని మోడీ**

**మునుగోడు నేత కార్మికులతో మంత్రి కెటిఆర్ టెలీకాన్ఫరెన్సు**

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా చేనేత, టెక్స్‌టైల్ రంగానికి తీరని ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి మునుగోడు నేతన్నలు గట్టిగా బుద్ధి చెప్పాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మునుగోడు నియోజకవర్గంలోని నేతన్నతలతో టెలికాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. నేతన్నల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న నష్టాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణలోని నేతన్నలకు కొత్త గుర్తింపు, గౌరవం లభించిందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యేడాదికి రూ.1200కోట్ల రూపాయల భారీ నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా భారీగా యార్ సబ్సిడీని చేనేత మిత్ర పథకం ద్వారా అందిస్తున్నామన్నారు. నేతన్నకు చేయూత పొదుపు కార్యక్రమం ద్వారా చేనేత కార్మికుల పొదుపు మొత్తానికి రెట్టింపుగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా కోవిడ్ సంక్షోభం కాలంలో సుమారు రూ.100కోట్ల రూపాయలను రాష్ట్రంలోని నేతన్నలకు కాలపరిమితి కంటే ముందుగానే అందించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. నేత కార్మికులకు జరిగిన భారీ లబ్ధి నేపథ్యంలో మరొసారి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేనేతపై కేంద్రం కక్ష కట్టిందన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రధాని మంత్రి చేనేత వస్త్రాలపై పన్ను వేయాలేదన్నారు. కానీ ప్రస్తుత బిజెపి ప్రధానమంత్రి నరేంద్రమోడి మాత్రం జిఎస్‌టి వేశారన్నారు. ప్రస్తుతం ఉన్న ఐదు శాతాన్ని 12శాతానికి పెంచే కుట్రలను సైతం బిజెపి చేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలోని కొమ్ములగూడెం, పుట్టపాకతో పాటు పలు కేంద్రాలలో ఉన్న నేతన్నల సంక్షేమం కోసం చేస్తామని హామి ఇచ్చారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని '20న ఢిల్లీలో ధర్నా'

- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని ఈనెల 20న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా జరపాలని నిర్ణయించినట్లు జాతీయ బిసి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

సంక్షేమసంఘం అధ్యక్షులు ,ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు సోమవారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన కాచిగూడలో నిర్వహించిన కార్యక్రమంలో చలోఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలోని రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాసంఘాలు బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై నోరుమెదపకపోవడం విచిత్రంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ఎవరి వాటా వారికి ఇవ్వాలని నాయకులు దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కులాలను నిర్మూలించాలని మాట్లాడుతున్న మేధావులు దేశంలోని 70కోట్లమంది బిసిలను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఈదఫా పార్లమెంట్‌లో ధర్నాచేయడంతో పాటు కేంద్రమంత్రులు, అలాగే బీహార్, రాజస్థాన్, తమిళనాడు, కేరళా ముఖ్యమంత్రులను కలిసి బిసిల డిమాండ్లు పరిష్కరించాలని ఒత్తిడి తెస్తామన్నాని పేర్కొన్నారు.

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కె.నర్సింహులు**

బిసిసంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శిగా మేడ్చల్ మల్కాజ్‌గిరికి చెందిన కె.నర్సింహులు నియమించబడ్డారు .ఈమేరకు జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ రాబోయే రోజుల్లో జరిగే బిసిపోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొంటానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోట్ల శ్రీనివాసులు, నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, మట్టజయంతిగౌడ్, ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టలేం: హైకోర్టు

గుర్తులపై ఇసి స్పందించడం లేదంటూ టిఆర్ఎస్ పిటిషన్

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** మునుగోడు ఉప ఎన్నికల్లో గుర్తులపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటీషన్ దాఖలైంది. సోమవారం ఉదయం అధికార పార్టీ టిఆర్ఎస్ ఈ పిటీషన్‌ను దాఖలు చేసింది. కాగా, లంచ్ మోషన్ పిటీషన్‌ను విచారించేందుకు ధర్మాసనం నిరాకరించింది. అత్యవసర విచారణ చేపట్టలేమి తేల్చి చెప్పింది. నవంబర్ 3న ఎన్నికలు ఉన్నందున ఎన్నికల సంఘం ఇంకా నిర్ణయం తీసుకోలేదని టిఆర్ఎస్ కోర్టుకు తెలిపింది. దీంతో ఈ పిటీషన్‌పై మంగళవారం విచారిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో అభ్యర్థులకు ఎన్నికల సంఘం ఇండిపెండెంట్లకు కేటాయించే గుర్తులు తికమకకు గురి చేసే అవకాశం ఉందని టిఆర్ఎస్ భావిస్తోంది. కారు గుర్తును పోలిన మరికొన్ని గుర్తులు ఉన్న నేపథ్యంలో తమ ఓట్లు ఇతరులకు పడే అవకాశం ఉందని భావనలో ఉంది. కారును పోలిన 8 గుర్తులను తొలగించాలని ఎన్నికల సంఘానికి లేఖ కూడా ఇచ్చింది. కానీ ఈసీ స్పందించలేదు. దీంతో టిఆర్ఎస్ కోర్టును ఆశ్రయించింది. చపాతీ రోలర్,డోలీ,రోడ్ రోలర్,కెమెరా, సబ్బు,టీవీ, మిషన్,ఓడ గుర్తులు టిఆర్ఎస్ కారు గుర్తును పోలి ఉన్నాయని, వీటిని తొలగించాలని టిఆర్ఎస్ కోరుతుంది. ఈ పిటీషన్‌పై హైకోర్టు ఎలాంటి తీర్పును ఇవ్వనుందో వేచి చూడాలి.

# దేశమంతా ఆకలి, నిరుద్యోగం, ఆత్మహత్యలు

- హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ప్రస్తుతం దేశమంతా ఆకలి, నిరుద్యోగం, ఆత్మహత్య లతో కొట్టుమిట్టాడు తోందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవవారం ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు వనం సుధాకర్ అధ్యక్షతన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే, పార్టీ వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా 'కులగణన చేపట్టాలి– చట్టసభల్లో రిజర్వేషన్‌లు కల్పించాలి' అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా పక్షోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులలో భాగంగా జరిగిన రాష్ట్రసదస్సులో జస్టిస్ చంద్రకుమార్ ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం వారి వారి అవసరాల కోసం ఎన్నికలను సృష్టించి కోటానుకోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న దోపిడీ పాలకపార్టీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. బహుజన లెఫ్ట్‌ఫ్రంట్(బిఎల్ఎఫ్) చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మనువాద భావ సిద్ధాంతం దేశంలో వ్యాపించిన విషయాన్ని నాలుగు దశాబ్దాల కిందే మాజీ ఎమ్మెల్యే, ఎంసిపిఐ వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ గుర్తు చేసిన వారిని,మనువాద భావజాలం వల్ల శూద్రుడు, అతిశూద్రులు అంటరానివారై దేశాభివృద్ధికి శ్రామిక రూపంలో పాటుపడ్డారని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు కూడా సామాజికంగా వెనుకబడినవర్గాలకు ఏఏది పాటుపడకుండా వారి శ్రమవల్ల మనుగడ కొనసాగించుకుంటూ వచ్చాయని, వీటి రాజకీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఓంకార్ బహుజన ఆకాంక్షతో పాటు బీసీ కులగణన జరిగే వరకు ఆ సామాజికవర్గాలకు అన్ని విధాల న్యాయం జరిగే వరకూ చట్టసభల్లో రిజర్వేషన్‌లు సాధించే వరకు ఎంసిపిఐ పోరాటాలు మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుకుపల్లి సీతారాములు, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే, మద్దికాయల ఓంకార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి బి.చంద్రకుమార్, మద్దికాయల అశోక్ తదితరులు

# 'కట్టల గుట్ట'లు!

ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి డబ్బులు చేరవేయడం హవాలా నిర్వహణలో ముఖ్యమైన వ్యవహారం. ఇందుకోసం నిర్వాహకులు తీసుకుంటున్న కమీషన్ అర్ధ రూపాయి నుంచి రూపాయిలోపే వుండడం చెప్పుకోదగ్గ అంశం. ఉదాహరణకు ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్‌లో వున్న తన కుటుంబీకులకు పది ల క్షల రూపాయలు అర గంట లేదా గంట వ్యవధిలో పంపాలంటే పోస్టాఫీస్, స్పీడ్ పోస్టు లేదా బ్యాంకుల ద్వారా లావాదేవీ నిర్వహణ అంటే సవాలక్ష నిబంధనలు, అం తకు మించిన నియమాలు వుండడం తెలిసిందే. బ్యాంకు ద్వారా ఇంత పెద్ద మొత్తం డబ్బు పంపాలంటే బ్యాంకుల అధికారులు అడిగే యక్ష ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పడంతో పాటు ఐటి రిటర్స్ వివరాలు, పాన్ కార్డుతో పాటు అనేకానేక ఆధారాలు, రుజువులు ఇవ్వాల్సి వుండడం విదితమే. వీటన్నింటిని చూపినా బ్యాంకు అధికా రులు నగదు బదలాయింపు చేస్తారనే నమ్మకం లేదు. ఒకవేళ చేసినా భారీ ఎత్తున ఛార్జీలు వసూలు చేస్తారు. ఇదే సమయంలో ఏదైనా తేడా వచ్చి ఈ డబ్బుకు సంబంధించిన లెక్కల్లో బ్యాంకు అధికారులకు అనుమానం వస్తే వెంటనే ఐటి అధికారులు రంగంలో దిగి ఈ నగదును జప్తు చేయడంతో పాటు దీనికి సంబంధించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ పేరిట రోజుల తరబడి ఇబ్బందులకు గురిచేస్తుండడం మరో కీలకాంశం. ఈ నేపథ్యంలోనే నగదు బదలాయింపులో చాలా మంది హవా లా మార్గాన్ని ఆశ్రయిస్తున్నారు. తమకు చెందిన నగదును పలానా ప్రాంతానికి చేరవేయాలని హవాలారాయుళ్లను కోరితే నిర్వాహకులు వెంటనే రంగంలో దిగి వ్యవహా రాన్ని చక్కబెడతారు. తాము ఎవరికైతే నగదు ఇవ్వాలో...? వారికి భద్రంగా డబ్బులను చేరవేస్తారు. ఇందుకోసం సీక్రేట్ కోడ్ ఎంచుకుంటటారు. ఆ తరువాత డబ్బులు ఇచ్చిన వ్యక్తికి, తీసుకున్న వ్యక్తితో ఫోన్ చేయించి అంతా ఒకే అనిపిస్తారు. ఇది హవాలా రాకెట్‌లో వు న్న అసలు కిటుకు. ఇందులో ఏదైనా తేడా వస్తే హవాలా రాకెట్ నిర్వాహకులు బాధ్యత తీసుకుని సంబంధీకులకు డబ్బులు అందచేస్తుంటారు. దేశ వ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా నిమిషాల వ్యవధిలో కోరినంత డబ్బులు హవా లా ద్వారా చేరిపోవడం గమనార్హం. ఆ మాటకు వస్తే ప్రపంచంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి కూడా గంటల వ్యవధిలో ఎంత డబ్బులు కావాలన్నా హ వాలా రాయుళ్లు చేరవేస్తుండడం మరో ప్రత్యేకత. బహుషా హవాలారాయుళ్లకు వున్న నెట్ వర్క్ పోలీసులకు కూడా వుండదనుకుంటే అతిశయోక్తి కాదేమో. హవాలా రా కెట్ వల్ల వ్యాపార, రాజకీయ వర్గాలతో పాటు ఇంకొన్ని వర్గాల వారికి ప్రయోజనం కలుగుతున్నా దీనివల్ల కేంద్రానికి పన్నుల రూపంలో అందాల్సిన కోట్లాది రూపాయ లు అందకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో హవాలారాయుళ్ల భరతం పట్టేం దుకు కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చాలా కాలం క్రితమే చట్టాలు తీసుకు వచ్చి నా ఇవేవి హవాలా రాకెట్‌ను కట్టడి చేయలేక పోతున్నాయి. హవాలా రాకెట్‌లో వున్న వారు బడాబాబులు కావడం, వీరంతా ప్రపంచ వ్యాప్తంగా నెట్ వర్క్ కలిగి వుండడం, వీరికి పోలీసు, రాజకీయ వర్గాలతో అత్యంత చనువు వుండడం మరో ముఖ్యాంశం. వాస్తవానికి హవాలారాయుళ్ల భరతం పట్టడంలో కేంద్రం ఆధ్వర్యంలో ప నిచేసే సిబిఐ, ఈడి, ఐటి విభాగాలు పెద్దన్న పాత్ర వహించాల్సి వుంది.

హవాలా రాకెట్ నిర్వాహకులపై సిబిఐ, ఈడి, ఐటి విభాగాలు నేరుగా దాడులు చేసిన సందర్భాలు ఇటీవల కాలంలో లేవనే చెప్పాలి. స్థానిక పోలీసులు హవాలారాయు యుళ్లను పట్టుకుని నగదుతో సహా నిందితులను ఐటి విభాగానికి అప్పగిస్తుండడం తప్పించి కేంద్ర విభాగాలు నేరుగా వీరిపై చర్యలు తీసుకుంటున్న ఘటనలు లేవు. ఇదే సమయంలో హవాలారాయుళ్ల గురించి రాష్ట్ర పోలీసు విభాగానికి కేంద్ర విభాగాల నుంచి పెద్దగా సమాచారం వస్తున్న దాఖలాలు కూడా లేవని చెప్పాలి. ఈ నేపథ్యం లోనే హవాలారాయుళ్లు రెచ్చిపోతూ కోట్లాది రూపాయలను అక్రమంగా తరలిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా నష్టం చేకూరుస్తున్నారు. రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నికల వేళ ప లుచోట్ల ఇప్పటి వరకు నాలుగు కోట్ల రూపాయలకు పైగా నగదు దొరికిపోగా ఏడుగురు అరెస్టయ్యారు.



సుజాత, సిద్ధార్థ, రమ్యశ్రీ (ఫైల్)

# నిండు కుటుంబాన్ని హతమార్చిన అనుమానం

- భార్య, పిల్లలను కత్తెరతో పొడిచి ఉరేసుకున్న భర్త
- మూడు రోజుల తర్వాత వెలుగులోకి..

**హైదరాబాద్ (సైబరాబాద్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** కట్టుకున్న భార్యపై అతడు పెంచుకున్న అనుమానం పెనుభూతంగా మారింది. సభ్య సమాజానికి జుగుప్సను కలిగించే విధంగా తన భార్యతోపాటు ముక్కుపచ్చలారని ఇద్దరు పిల్లలను కసిదీరా కత్తెరతో పొడిచేసి తానూ ఉరేసుకునేలా చేసింది. హైదరాబాద్ నగరంలోని చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఉదంతం మూడు రోజుల అనంతరం వెలుగులోకి వచ్చింది. స్థానికంగా తీవ్ర కలకలం రేపిన ఈ హృదయవిదారక ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ గ్రామానికి చెందిన నాగరాజు(42) ఏడేళ్ల క్రితం తన భార్య సుజాత(36), కొడుకు సిద్దార్థ, కుమార్తె రమ్యశ్రీ(7)తో కలిసి నగరానికి వలసవచ్చాడు. చందానగర్‌లో పేద ప్రజల కోసం నిర్మించిన రాజీవ్‌గృహకల్ప సముదాయంలోని 18వ బ్లాకులో ఒక ఇంటిని కొనుగోలుచేసుకొని తన కుటుంబంతో నివాముంటున్నాడు. పిల్లలిద్దరూ స్థానికంగావున్న స్కూలుకు వెళుతుండగా అతని భార్య సుజాత ఇంటివద్దే కుట్టుమిషన్‌తో భర్తకు ఆర్థికంగా సహాయపడుతోంది. నాగరాజు ద్విచక్రవాహనంపై సమీపానవున్న కిరాణా దుకాణాల్లో సరుకులు సరఫరా చేస్తున్నాడు. అయితే కొన్నేళ్లుగా నాగరాజు తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగివుందన్న అనుమానాన్ని పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే తరచుగా భార్యతో గొడవపడుతున్నాడు. ఇటీవల మరింతగా అనుమానం పెంచుకున్న నాగరాజు తాను చేస్తున్న పనిని సైతం మానేసి ఇంటివద్దనే ఉంటూ భార్యను వేదిస్తున్నాడు. ఈక్రమంలోనే ఈనెల 14వతేదీ శుక్రవారం రాత్రి సమయంలో అతను తన భార్య ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తాగేలా బలవంతం చేశాడు. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన ముగ్గురు ఇంకా చనిపోలేదని నిర్ధారించుకొని అక్కడే అందుబాటులో ఉన్న కత్తెరను తీసుకొని భార్యా పిల్లలపై విచక్షణారహితంగా దాడిచేశాడు. తీవ్ర రక్తస్రావం అనంతరం వారు మృతిచెందారని నిర్ధారించుకున్న అతను సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసికొని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల అనంతరం సోమవారం ఉదయం సదరు ఇంటిలోంచి దుర్వాసన వస్తుండడంతో అనుమానం వచ్చిన స్థానికులు వెళ్లిచూడగా లోపల నుంచి గడియ పెట్టివుంది. దీంతో తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లి చూడగా నలుగురు విగతజీవులుగా పడివున్నారు. ఈవిషయమై చందానగర్ పోలీసులకు సమాచారమందించగా ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రోరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**భార్యపట్ల ఉన్మాదిలా ప్రవర్తించేవాడు..**

తన భార్యమీదున్న అనుమానంతో నాగరాజు తరచుగా ఒక ఉన్మాదిగా ప్రవర్తించేవాడని సమీపాన నివాసముంటున్నవారు తెలిపారు. ప్రతినిత్యం భార్యను మానసికంగా, శారీరకంగా హింసించేవాడని పేర్కొన్నారు. నాగరాజు సుజాత పిల్లలు చివరిసారిగా తమకు శుక్రవారం కనిపించారని, సెంట్రల్ డోర్‌లాక్ ఉండడంతో వారు ఇంటికి తాళం వేసి ఎక్కడికైనా వెళ్లివుండొచ్చని భావించామన్నారు. సోమవారం ఉదయం వారి ఇంటిలోంచి విపరీతమైన దుర్వాసన వస్తుండడంతో అనుమానం వచ్చి తలుపులు బద్దలుకొట్టి విషయాన్ని పోలీసులకు తెలిపామన్నారు. నాగరాజు ఇంత ఘాతుకానికి పాల్పడుతాడని తాము ఎన్నడూ భావించలేదని కన్నీటిపర్యంతమయ్యారు. అయితే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో గాని, వైవాహిక జీవితంలో విపరీతమైన అనుమానంతో గాని ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకునే అవకాశముందని చందానగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రోరెడ్డి తెలిపాడు. భార్యాభర్తలిరువురు సంపాదిస్తున్న కారణంగా ఈ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లుగా కనిపించడంలేదన్నారు. ఇరుగుపొరుగువారు తెలిపిన ప్రకారం కేవలం భార్యమీద అనుమానంతోనే ఆమెను హతమార్చి వుంటాడన్నారు. అయితే పిల్లలు పుట్టకముందునుంచే నాగరాజుకు తన భార్యపై అనుమానం ఉండివుండవచ్చని, ఈ కారణంతోనే పిల్లలను సైతం అతి కిరాతకంగా హత్యచేశాడని స్థానికులు పేర్కొన్నారు.

# 'నా నటజీవితంలో దిబెస్ట్ మూవీ'

## రాజేంద్రప్రసాద్

'నటకిరీటీ' రాజేంద్రప్రసాద్, నరసింహరాజు ప్రధాన పాత్ర ల్లో నటిస్తున్న చిత్రం 'అనుకోని ప్రయాణం' ఆపిల్ క్రియేషన్స్ బ్యానర్‌పై డాక్టర్ జగన్‌మోహన్ డి.వై. నిర్మాతగా వెంకేటష్ పెదిరెడ్ల దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది.. బెక్కం వేణుగోపాల్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం అక్టోబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వ హించారు. యూనిట్‌తోపాటు సోహెల్, దర్శకులు వీరభద్రమ్, ఎస్వీకృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, విజయభాస్కర్, కె.నందిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ, నా నట జీవితంలో చేసిన చిత్రాల్లో ది బెస్ట్ అనుకోని ప్రయాణం అన్నారు. కెరీర్‌లో తొలిసారి ఒక సినిమా విషయంలో టెన్షన్‌గా ఫీలయ్యానని అన్నారు. అద్భుతమైన కథ అన్నారు. మనసుకు ఎంతగానో నచ్చి నటించిన చిత్రమన్నారు. ఆ నలుగురు తర్వాత విడుదలైనపుడు కొంత టెన్షన్‌పడ్డానని అన్నారు. ట్రైలర్, పోస్టర్ లో నేను సీరియస్‌గా కన్పిస్తే అందుూ కాస్త సర్‌ప్రైజ్ అయ్యారన్నారని అన్నారు. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత తన పరిస్థితి ఎలా ఉంటుందో చూపించే కథ అన్నారు. అందరూ నవ్వినవ్వి వందరోజులు చూశారని అన్నారు. అనుకోని ప్రయాణం కూడ అంతే పెద్ద విజయం అందుకుంటుందన్నారు. ప్రాణానికి ప్రాణమైన ఇద్దరు స్నేహితులు మధ్య జరిగే అద్భుతమైన కథ అన్నారు. ఒరిస్సా నుంచి రాజమండ్రి వరకు జరిగే అనుకోని న ప్రయాణం అన్నారు. ఇది బాధలు చూపించే సినిమా కాదని, గోల గోల చేసే సినిమా అన్నారు.. కచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారన్నారు. ఈసినిమా కోసం చాలా కష్టపడి చేశానన్నారు.. ప్రేక్షకులు ఎంతమంది చూస్తే అంతమంది సంతోషపడతారని అన్నారు.. నరసింహరాజుగారు ఈచిత్రంలో నటించటమే విజయం అన్నారు.. ఆయన అనుభవం ఈసినిమాలో ఎంతగానో ఉపయోగపడిందన్నారు..నరసింహరాజు మాట్లాడుతూ, రాజేంద్రప్రసాద్‌గారు లేకపోతే ఈసినిమా లేదన్నారు. వైవిధ్యమైన సినిమాలు చేయటంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. షూటింగ్ సమయంలో మాకు ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. కార్యక్రమంలో నిర్మాత డాక్టర్ జగన్‌మోహన్ మాట్లాడుతూ మంచి ఎమోషన్ కూడ ఉంటుందన్నారు. సినిమా అందరికీ నచ్చుతుంద న్నారు. దర్శకుడు వెంకటేష్ పెదిరెడ్ల, సోహెల్, విజయభాస్కర్.కె, ఎస్వీకృష్ణారెడ్డి, బెక్కం వేణు గోపాల్, నందినిరెడ్డి మాట్లాడారు.







# 'ఢీ' కంటే 10 రెట్లు ఎక్కువ విజయం సాధించాలని కోరుకుంటున్నా:

## మోహన్‌బాబు



విష్ణు మంచు టైటిల్ పాత్రలో నటిస్తున్న చిత్రం జిన్నా. తెలుగు హిందీ, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రమిది. అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈషాన్ సూర్య దర్శకత్వం వహించిన ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లేను స్టార్ రైటర్ కోన వెంకట్ అందించారు.. పాయల్‌రాజ్‌పుత్, సన్నీ లియోన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. దీపావళికానుకగా జిన్నామూవీని అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు పాల్గొన్నారు. 560కి సినిమాల్లో పైగా యాక్ట్ చేశానని, 75 సినిమాలను నిర్మించినట్టు తెలిపారు. విష్ణు ఎంతగొప్పగా నటించాడనేది సినిమాలో నటించినవారు, టెక్నీషియన్లు చెప్పారన్నారు.. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఈ మూవీ అద్భుతమైన విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఢీ తర్వాత 10 రెట్లు సక్సెస్ సాధించాలన్నారు. తను ఇప్పటి వరకు చేయని విధంగా రిస్కీ షాట్స్ చేశాడని అన్నారు. చాలా కష్టపడ్డాడని అన్నారు. దర్శకుడు చాలా గొప్పగా చిత్రీకరించినట్టు తెలిపారు. హీరోయిన్లు సన్నీలియోన్, పాయల్‌రాజ్‌పుత్ చక్కగా నటించారని అభినందించారు. విష్ణు మాట్లాడుతూ, జిన్నా విషయంలో ముందుగా కోన వెంకట్‌గారికి ధన్యవాదాలు అన్నారు. ఆయన వల్లే ఈప్రాజెక్టు సెట్ అయ్యిందన్నారు. ప్రతిఒక్కరికీ పేరు పేరునా థాంక్స్ అని అన్నారు.. 21న రిలీజ్ అవుతున్న ఈసినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో కోన వెంకట్, చిత్ర దర్శకుడు ఈషాన్ సూర్య, జి..నాగేశ్వర్‌రెడ్డి, సినిమాటోగ్రాఫర్ చోటాకె.నాయుడు తదితరులు ప్రసంగించారు.

# తీన్మార్ స్టెప్పులతో రచ్చ




స్టార్‌భామ కీర్తిసురేష్ ప్రస్తుతం నాచురల్‌స్టార్ నాని సరసన 'దసరా' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు.. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది ఈచిత్రం.. కాగా కీర్తిసురేష్ పుట్టినరోజు సందర్భంగా దసరా చిత్రంలో ఆమె లుక్ ఎలా ఉంటుందో రివీల్ చేశారు. ఈచిత్రాలో నాని మాస్ పాత్రలో కన్పించబోతున్నట్టుగా తెలుస్తోంది.. తాజాగా కీర్తి సురేష్ పోస్టం కూడా అలాగే ఉంది.. ఇందులో ఆమె మరో సారి తన ప్రతిభను చూపించబోతోందని తెలిసింది.. ఈ సినిమాలో కాస్త డీగ్లామర్‌గా కన్పించి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కన్పించబోతోంది.. ఈచిత్రం వచ్చే ఏడాది మార్చి30న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు.

# 'పెద్దహిట్టవ్వాలని కోరుకుంటున్నా: రామ్‌చరణ్



విశ్వక్‌సేన్, మిథిలా పాల్కర్, ఆశా భట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఓరి దేవుడా'.. ఈసినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరి దృష్టిని ఆకర్షించింది.. ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా, అశ్వత్ మారి ముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. స్టార్ హీరో వెంకటేష్, ఇందులో దేవుడ పాత్రలో కన్పించ బోతున్నారు. ఈసినిమాను దీపావళి కానుకగా అక్టోబర్ 21న విడుదల చేస్తున్నారు.. ఈ క్రమంలో తాజాగా రాజమండ్రిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, పివిపి సంస్థ ఎపుడు మంచి సినిమాలను నిర్మిస్తుందన్నారు. ఈచిత్రం కోసం తాను కూడ ఎదురుచూస్తున్నానని అన్నారు.. మా వెంకటేష్‌గారు చేసిన రోల్ చాలా ఇంపాక్ట్‌గా ఉందన్నారు. వెంకటేష్ కోసమైనా ఈచిత్రాన్ని చూస్తానని అన్నారు. నటీనటులందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.. తెలుగు రాష్ట్రాల్లో విశ్వక్‌సేన్ గురించి తెలియని వారు లేరన్నారు.. ఆయనకు చాలా మంది అభిమానులున్నారని అన్నారు. ఈచిత్రానికి అందరి ఆశీస్సులు ఉండాలన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రామ్‌చరణ్‌లా ఎంతో క్రమశిక్షణతో ఉండాలని అనుకుంటానని అన్నారు.. ఇది నా లైఫ్ టైం గుర్తుపెట్టుకుంటానన్నారు.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వంశీ కాక, డైరెక్టర్ అశ్వత్ , మిథిలా పాల్కర్, సంగీత దర్శకుడు లియో జేమ్స్, కెమెరామెనన విదు అయ్యన తదితరులు మాట్లాడారు.



# కొత్త కంటెంట్.. సమంత 'యశోద'

పాన్‌ఇండియా స్టార్ సమంత ప్రధానపాత్రలో నటించిన సినిమా 'యశోద'. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రొడక్షన్ ,నెం14గా శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. హరి, హరీష్ ఈచిత్రానికి దర్శకులు.. నవంబర్ 11న తెలుగు, తమిళ, కన్నడ మలయాళ, హిందీ భాషలోన్ల ఈచిత్రాన్ని విడుదల చేయనున్నట్టు వెల్లడించారు.. కథ,కథనం, నిర్మాణ విలువల్లోనే కాక చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌లోకూడ రొటీన్‌కు భిన్నంగా వెళ్తున్నయూనిట్ విడుదల తేదీ పోస్టర్‌ను వినూత్నంగా అభిమానులు ద్వారా విడుదల చేశారు.. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఇదొక న్యూఏజ్ థ్రిల్లర్ మూవీ అన్నారు. సాధారణంగా థ్రిల్లర్ అంటనే మిస్టరీ అనుకుంటారని, కానీ ఇందులో హ్యూమన్ ఎమోషన్స్ ఉన్నాయన్నారు. మహిళా ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలున్నాయన్నారు. వినూత్నమైన కథతో రూపొందిన సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అన్నారు. యశోద టైటిల్ పాత్రలో సమంత అద్భుతంగా నటించిందన్నారు. యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె శిక్షణ తీసుకున్నట్టు తెలిపారు. మణిశర్మ సంగీతం అందించారు.. ఈ వారంలో సెన్సార్ పూర్తవుతుందని, సాంకేతికంగా ఎక్కడా రాజీపకుండా ఖర్చుకు వెనుకాడకుండా భారీనిర్మాణ వ్యయంతో 100 రోజుల్లో చిత్రాన్ని పూర్తిచేశామన్నారు. కొత్త కంటెంట్ కావాలని కోరుకునే ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, కథనం యశోదలో ఉంటాయన్నారు. నవంబర్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# 'సలార్'లో వరదరాజ్ మన్నార్...



పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ 'సలార్'.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి నిర్మాత విజయ్ కిరగందూర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మలయాళ సూపర్‌స్టార్ పృధ్వీరాజ్ సుకుమారన్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా సలార్‌లో ఆయన చేస్తున్న వరదరాజ్ మన్నార్ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.. మలయాళంలో పృధ్వీరాజ్ సుకుమార్‌కు ఉన్నక్రేజ్ అందరికీ తెలిసిందే.. అలాంటి ఓ స్టార్ యాక్టర్ సలార్ సినిమాలో నటిస్తుండటం అనేదిసినిమాపై ఆసక్తి పెంచుతోంది.. సలార్ చిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.. వరదరాజ్ మన్నార్ పాత్రలో ఆయన కన్పించారు. ఈ పాత్ర ప్రభాస్ పాత్రకు ధీటుగా ఉంటుందని అంటున్నారు. ఇద్దరు హీరోల మధ్యల గొప్ప డ్రామాను ఈచిత్రంలోచూపించబోతున్నామని మేకర్స్ తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, మలయాళంలో సూపర్‌స్టార్ పృధ్వీరాజ్‌గారు మా చిత్రంలోచేయటం ఆనందంగా ఉందన్నారు. ఇద్దరు ప్రముఖ నటులను డైరెక్టు చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ అని అన్నారు. ఈచిత్రం కోసం అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు.. జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియారెడ్డి తదితరులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.వచ్చే ఏడాది సెప్టెంబర్ 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'తెలిసినవాళ్లు' రాబోతున్నారు



సిరెంజ్ సినిమా పతాకంపై కెస్వీ సమర్పణలో విప్లవ్ కోనేటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తెలిసినవాళ్లు..విభిన్న కథాంశంతో రొమాన్స్, ఫ్యామిలీ, థ్రిల్లర్ జోనర్స్ కలిసి ఒక కొత్త తరహా కథనంతో రూపొందుతున్న ఈచిత్రంలో హీరోగా రామ్‌కార్తీక్ నటిస్తున్నారు. ఆయన సరసన హీరోయిన్‌గా హెబ్బాపటేల్ నటిస్తోంది. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. ఇదివరకే ఈచిత్రం నుంచి వచ్చిన శశివదనే పాటకు మంచి స్పందన వచ్చింది. అలాగే ఫ్యామిలీ సూసైడ్ నేపథ్యలో వచ్చిన ఈచిత్రం టీజర్ కూడ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. త్వరలో సెన్సార్ పనులు పూర్తిచేసుకోనుంది.. నవంబర్ నెలలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'ప్రేక్షకుల మదిని దోచేలా 'మది' ట్రైలర్



ఆర్‌వి రెడ్డి సమర్పణలో ప్రగతి పిక్చర్స్ బ్యానర్‌పై శ్రీరామ్ నిమ్మల , రిచా జోషి జంటగా నాగ ధనుష్ దర్శకత్వంలో రామ్‌కిషన్ నిర్మిస్తున్న చిత్రం 'మది'.. ఆర్వీ సినిమాస్ సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా త్వరలోనే విడుదల కాబోతోంది.. పివిఆర్ రాజా సంగీతం అందిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం సెన్సార్ జరుపుకుంటోంది.. ఈ సందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. సీనియర్ నటుడు సుమన్, నటి ఆమని ట్రైలర్‌ను విడుదల చేశారు.. మండలి' సభ్యుడు దయానంద్ గుప్తా, కిరణ్, బిసి కమిషన్ ఉపేంద్ర, ఫుడ్ కమీషన్ గోవర్ధనరెడ్డి, నటి నవీన రెడ్డి, దర్శకుడు జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. సుమన్‌మాట్లాడుతూ, మంచి యూత్‌ఫుల్ కథతో వస్తున్న ఈచిత్రం ట్రైలర్, పాటలు బాగున్నాయన్నారు. దర్శకుడు, నిర్మాత ఇద్దరూ చక్కటి కథను ఎంచుకున్నారన్నారు. నేటి యువతకు నచ్చేలా ఉంటుందన్నారు.. ఈచిత్రం బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆమని మాట్లాడుతూ, మది ట్రైలర్ అందరి మదిని దోచేలా ఉందన్నారు. దర్శకుడు నాగ ధనుష్‌మాట్లాడుతూ, యువత ఆలోచనా విధానానికి అద్దం పట్టేలా సినిమా ఉంటుందన్నారు.. ఆర్‌విరెడ్డిగారు మాకు సపోర్ట్‌గా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాత రామ్ కిషన్ మాట్లాడుతూ, ఆర్టిస్టుగా అవుదామనుకుని వచ్చిన తాను నా ఫ్రెండ్ బాధ చూడలేకనే నిర్మాతగా మారటం జరిగిందన్నారు.. ఆర్‌విరెడ్డి గారికి ధన్యావాదాలు అని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈచిత్రం ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర హీరో శ్రీరామ్ నిమ్మల, హీరోయిన్ రీచా జోషి, తదితరులు పాల్గొన్నారు.

# 'హంట్' టైటిల్ మాదే అంటున్న నిక్షిత్



శ్రీ క్రియేషన్స్ పతాకంపై నిక్షిత్ హీరోగా, దర్శకుడిగా నర్సింగ్ రావు నిర్మాతగా నిర్మితమవుతున్న చిత్రం హంట్... ఈ చిత్రం మోషన్ టీజర్‌ను విడుదల చేశారు.. అయితే హంట్ అనే పేరుతో హీరోసుధీర్‌బాబు చిత్రం కూడ విడుదలకు సిద్ధంగాఉంది.. చిత్ర వివరాలు తెలియ జేయటానికి మీడియాతో మాట్లాడారు.. ఎంఎస్ ఆర్ట్స్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ తల్లాడ సాయికృష్ణ, హీరో, దర్శకుడు నిక్షిత్, డాన్స్‌మాస్టర్ బషీర్, నిర్మాత నర్సింగ్‌రావు పాల్గొన్నారు.. హీరో, డైరెక్టర్ నిక్షిత్ మాట్లాడుతూ, మేం హంట్ చిత్రం మోషన్ టీజర్ ను విడుదల చేశామన్నారు. షూటింగ్ జరుగుతోందన్నారు. హంట్ అనే టైటిల్ ను 6 నెతలల క్రితం ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేయటం జరిగిందన్నారు. ఇపుడు అదే చిత్రం టైటిల్‌తో భవ్యక్రియేషన్స్ వారు సుధీర్‌బాబు హీరోగా పెట్టి సినిమా చేస్తున్నారని అన్నారు. ఫిలింఛాంబర్‌లో మా సమస్యను వెళ్లబుచ్చా మన్నారు. మేం రిజిస్టర్ చేసుకున్న తర్వాత భవ్యక్రియేషన్స్ బ్యానర్‌వారు ఎలా హంట్ చిత్రం టైటిల్ ను వాడుకుంటారని మేం ప్రశ్నిస్తున్నామన్నారు. మాకు న్యాయం కావాలన్నారు.



# సోయగాల విందు

'నటసింహ' నందమూరి బాల కృష్ణతో కలిసి 'రూలర్' సినిమాలో మెప్పించింది వేదిక.. తెలుగుతోపాటు ఇతర భాషా చిత్రాల్లో కూడ ఆమె నటించింది. కాగా సినిమాల విషయం పక్కన పెడితే సోషల్‌మీడియాలో అమ్మడు చాలా యాక్టివ్.. నిత్యం ఫొటో షూట్లతో అంతర్జాలాన్ని హీటెక్కిస్తోంది.. అందాలను ఆరబోస్తూ అభిమానులకు నిండైన సోయగాలను వడ్డిస్తూ ఉంటోంది.. తాజాగా కొత్త ఫొటోను అభిమానులతో పంచుకుంది.. నాభి అందా లను చూపిస్తూ కుర్రకారు మతి పోగొడుతోందనే కామెంట్లు విన్పి స్తున్నాయి.. యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా ఈమె మారే ఛాన్స్ ఉందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# 'బాగ్ సాలే' నుంచి 'కూత రాంప్' సాంగ్

నేటితరం యువతను ఆకట్టుకునే సరికొత్త కథతోకొత్త దర్శకుడు ప్రణీత్‌సాయి నేతృత్వంలో యువ నటుడు శ్రీసింహా హీరోగా రూపొందుతున్న చిత్రం బాగ్ సాలే... ఫస్ట్‌లుక్ నుంచే ఈచిత్రంపై ఆసక్తి పెంచుతూ తాజాగా విడుద లచేసిన కూత రాంప్ పాట యువతకు ఈజీగా కనెక్ట్ అయ్యేలా ఉంది.. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ మంచి సంగీతం అందించిన ఈపాటకు కెకె అంఆందించిన లిరిక్స్ క్రేజీగా ఉన్నాయి. ఈ లిరికల్ వీడియోలో హీరోవేసిన హుక్ స్టెప్ చాలా కొత్తగా ఉంది.. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్ సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేని , కళ్యాణ్ సింగమనల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్ విజయ్, నందిని రాయ్ విలన్‌పాత్రల్లో నటిస్తున్నారు.



# పిల్లల్లో సృజనాత్మకత పెంచండి



**చిన్నారులకు చదువొక్కటే కాదు, ఆగపాటలూ కావాలి. ముఖ్యంగా వాళ్లకి యాంత్రికత బొత్తిగా నచ్చదు. రొటీన్‌కు భిన్నమైన వ్యవహారాలను పరిచయం చేయండి. ఆగపాటల్లో కొత్తదనాన్ని ప్రోత్సహించండి.**

చిన్నారులకు అలరించేందుకు లెక్కలేనన్ని కళాత్మక మార్గాలున్నాయి. దళసరిగా ఉండే చార్ట్ పేపర్‌ను ముక్కలు చేసి వాటి మీద బొమ్మలేయమనండి లేదా పెయింట్ చేయమనండి. నున్నటి కాగితం, కాస్త బరగ్గా ఉండే అట్టముక్క, చెక్క, వస్త్రం.. ఇలా వివిధ టెక్స్చర్లను బట్టి వాటి మీద బొమ్మలు విభిన్నంగా భాసిస్తాయి.

**మట్టి తవ్వకాలు అదుర్స్..** పిల్లలకు మట్టిలో ఆడటం అంటే బోల్డంత ఇష్టం. అందుకే మట్టి లేదా ఇసుకలో గుంతలు తవ్వమనండి. దాన్ని పారతో లాగడం, తోయడం, గంపల్లోకి ఎత్తడం లాంటి పనులతో కండరాలు బలాన్ని పుంజుకుంటాయి. ఆ శారీరక శక్తిలోంచి అనేక అద్భుత ఆలోచనలు పుట్టుకొస్తాయి.

**డ్యాన్స్ బేబీ డ్యాన్స్..** పిల్లల నైపుణ్యాలను మెరుగుపరచడానికి నృత్యం అమోఘంగా ఉపయోగపడుతుంది. గాలి వీచే శబ్దం, వర్షపు ధ్వనితోబాటు సంగీత సమ్మేళనాలతో నృత్యం చేయించండి. ఉత్సాహంతో ఉరకలేస్తారు.

సంగీతంతో సంబరం.. చిన్నారుల్లో మొహమాటాల్లాంటివి ఉండవు. ఎలాంటి బెరుకూ లేకుండా హాయిగా ఆడి పాడతారు. కనుక పాటల విషయంలోనూ వాళ్లను ప్రోత్సహించండి. ఉల్లాసంగా పరవళ్లు తొక్కుతారు. ఊహలకు ప్రాణం పోయండి.. పిల్లలకు ఏమీ తెలియదనుకుంటాం. నిజానికి వాళ్ల ఊహలకు రెక్కలు తొడిగితే అద్భుతంగా ఉంటాయి. పిల్లినో కుక్కనో కొంగొత్తగా ఆడిస్తారు. వాటితో కలిసి పరిగెడతారు. నేస్తాలతో పోటీ పెట్టుకుని పార్కుల్లో పరుగులు తీస్తారు. ఏనుగులా, పులిలా, సింహంలా శబ్దాలు చేస్తారు. ఇలాంటివి పిల్లల్లో చురుకుతనాన్ని మేధస్సును పెంచుతాయి. వీలైతే మీరు కూడా కలిసి ఆడండి. ఆపకండి.. పిల్లలను పార్కుల్లో ఆడుకోనివ్వండి. ప్రకృతిలో లీనమవుతూ హుషారుగా గెంతుతుంటే ఎంతమాత్రం ఆపకండి. చుట్టుకొమ్మ లెక్కడం, కప్పల్లా గెంతడం లాంటి కొంటె చేష్టలను అడ్డుకోకండి. మీ ప్రోత్సాహంతో వాళ్ల ఉత్సాహం రెట్టింపవుతుంది. ❑

# బెల్లం చిరుతిళ్లతో.. కోటి వ్యాపారం !



**పౌష్టికాహారం గొప్పతనం తెలిసినా.. వాటిని తయారుచేసుకొనే తీరిక, ఓపిక నేటితరం మహిళలకి ఉండటం లేదు. అలాగని బజారులో దొరికేవన్నీ నాణ్యమైనవే అని చెప్పలేం. మార్కెట్లో ఉన్న ఈ అవసరాన్ని గుర్తించి సేంద్రియ బెల్లంతో.. ఆరోగ్యకరమైన చిరుతిళ్ల తయారుచేస్తూ కోటిరూపాయల టర్నోవర్‌తో విజయపథంలో నడుస్తున్నారు విశాఖపట్నానికి చెందిన శిలపరశెట్టి గౌరీ సుజాత..**

టీచర్‌గా తన కెరియర్‌ని మొదలుపెట్టిన సుజాత.. వ్యాపారవేత్తగాబలపడటానికి కారణం కొవిడ్ అంటే ఆశ్చర్యంగా ఉంటుంది. ఎన్నో వ్యాపారాలకు గడ్డు రోజులు తెచ్చిన కొవిడ్ సుజాతకి మాత్రం విజయాన్ని అందించింది. అదెలాగంటే.. అనకాపల్లి అంటే టక్కున గుర్తుకొచ్చేది రుచికరమైన బెల్లం. అక్కడ తయారైన బెల్లాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే కుటుంబాల్లో సుజాత కుటుంబం కూడా ఒకటి. అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో వాళ్లకో దుకాణం ఉంది. చెరకు దిగుబడులు తగ్గడంతో వాళ్ల వ్యాపారం కూడా ఢీలా పడింది. దాంతో ఆరోగ్యప్రియులను ఆకర్షించేందుకు రసాయనాల్లేకుండా సేంద్రియ ఎరువులతో పంట పండించారు సుజాతా భర్త. అయినా వ్యాపారంలో పెద్ద మార్పేం రాలేదు. 'ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తే తప్ప వ్యాపారం నిలబడదనుకున్నా. అందుకే బెల్లాన్ని దిమ్మల రూపంలో కాకుండా.. దాన్ని పౌష్టికాహారంగా మార్చి అమ్మాలనుకున్నా, అప్పటి వరకు ఓ ప్రైవేటు బడిలో టీచర్‌గా పనిచేసేదాన్ని. టీచర్‌గా పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో.. పోషకాహార లోపం గురించి నాక్కొంత అవగాహన ఉంది. అందుకే సేంద్రియ బెల్లంతో వాళ్ల తినేందుకు అవసరం అయిన.. కొబ్బరి ఉండలు, సున్నుండలు, అరిసెలు వంటి చిరుతిళ్ల తయారీ మొదలుపెట్టా. రూ.10 వేల పెట్టుబడితో మార్కెటింగ్ మొదలుపెట్టా. వీటిని సూపర్ బజార్లు, డిపార్టు మెంటల్ స్టోర్లకు తీసుకెళ్లే.. చాలామంది 'వీటినెవరుకొంటారండి?' అన్నారు మొహంపైనే. కొంతమంది మొహమాటానికి.. స్టాక్ తీసుకున్నా వారం తిరక్కుండానే వెనక్కి పంపించేశారు. ఎందుకిలా అవుతోందని ఆరా తీశా. నేనే స్వయంగా వెళ్లి సూపర్ బజార్, మాల్స్ ముందు నిలబడి వచ్చిపోయే వారికి మా ఉత్పత్తులను ఉచితంగా రుచి చూపించి, నచ్చితేనే తీసుకోండనేదాన్ని. నష్టాలు వచ్చినా కొన్ని రోజులు అలానే ప్రారంచేశా. నా శ్రమ వృధా కాలేదు. వినియోగదారులు మా బ్రాండ్ గురించి ఆరా తీయడం మొదలు పెట్టారు. నెమ్మదిగా మాల్స్ ఆర్గానిక్ స్టోర్లు ఆర్డర్లు పెంచాయి. అది సరిపోదనిపించి.. ఎక్కడ ఫుడ్ ఫెస్టివల్ జరిగినా అక్కడికి వెళ్లి పాల్గొన్నేదాన్ని. డిఆర్‌డిఎ తరఫున ప్రభుత్వ వేడుకల్లో స్టాల్స్ పెట్టేదాన్ని. దీంతో పొదుపు సంఘాల ద్వారా వ్యాపార విస్తరణకు రుణం దొరికింది. లోన్ తీసుకుని.. 'క్యూ వన్ ఇంటర్నేషనల్ ఆగ్రో ఫుడ్స్' పేరిట కుటీర పరిశ్రమను ఏర్పాటుచేసి.. 'అనకాపల్లి బెల్లం రుచులు' పేరుతో పప్పుండలు, కొబ్బరి ఉండలు, అరిసెలు, సిమ్మిలి, పాకుండలు, మినప సున్నుండలు, రాగి, ఉలవ, అవిశ లడ్డూలు.. ఇలా సేంద్రియ పదార్థాలతో చేసిన 40 రకాల పౌష్టికాహారాలను తయారుచేస్తున్నా. తయారీ, నాణ్యత నా బాధ్యత అయితే మార్కెటింగ్ మావారు శ్రీనివాసరావు చూస్తున్నారు' అంటూ వ్యాపారాన్ని విస్తరించిన విధానం గురించి చెప్పుకొచ్చారు సుజాత.

**కొవిడ్‌తో డిమాండ్...** కొవిడ్ కారణంగా ఎన్నో వ్యాపారాలు నష్టపోయాయి. కాని అదే మా వ్యాపారానికి దారిచూపింది అంటారు సుజాత. 'మా ఉత్పత్తులన్నీ వ్యాధినిరోధక శక్తి ఉన్నవి కావడంతో కొవిడ్ సమయంలో ఎక్కువ వ్యాపారం జరిగింది. స్థానికంగా అమ్మకాలు పది రెట్లు పెరిగాయి. అలాగే ఢిల్లీలోని ఆంధ్రాభవన్, తెలంగాణ భవన్ సమీపంలోని స్టోర్లలో, పలు విశ్వవిద్యాలయాల క్యాంటిన్లలోనూ, ప్రధాన నగరాల్లోని స్టోర్లలో మా ఉత్పత్తుల్ని ఉంచాం. దేశవ్యాప్తంగా మా ఉత్పత్తులకు ఆదరణ పెరగడంతో ఇప్పుడు రోజుకి యాభైవేల రూపాయల సరకు కూడా అమ్ముతున్నాం. ఒకప్పుడు నెలకి రూ.50వేలు అమ్మడం కష్టమయ్యేది. ప్రస్తుతం మా యూనిట్‌లో 26మంది మహిళలకు పని కల్పించాం. ప్యాకింగ్‌లోనూ పర్యావరణ హితంగా ఉండాలనుకున్నాం. అందుకే అరిటి ఆకుతో తయారు చేసిన ప్లేట్లను వినియోగిస్తుంటాం. వెదురు బుట్టలు, మట్టి కుండలను కూడా ప్యాకింగ్‌కోసం వాడుతున్నాం. దీనివల్ల చేతివృత్తులవారికి కూడా పని కల్పించగలుగుతున్నాం. కొవిడ్ సమయంలో ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులని అందించినందుకు పలు పురస్కారాల్ని అందుకున్నాం. రూ.10వేల పెట్టుబడితో మొదలైన మా వ్యాపారం నేడు రూ.కోటి వార్షిక టర్నోవర్‌కు చేరుకుంది' అంటున్నారు సుజాత. ❑

# ప్రశ్నలు కావవి.. సమస్యలు..

**కొంత మంది ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక, ఎంపిక కాలేకపోయింది. కొన్ని ఇంటర్వ్యూలలో గత ఉద్యోగంలో ఎదురైన సమస్యలు ఈ సారి ప్రశ్నలుగా మారతాయి.**

వాటిని అభ్యర్థి ఎలా పరిష్కరించారన్న దాని ఆధారంగా ఎంపిక జరుగుతుంది. గత అనుభవాల ద్వారా పొందిన నైపుణ్యాలే కొత్త ఉద్యోగానికి అర్హతలవుతాయంటున్నారు నిపుణులు.



అభ్యర్థిలోని నైపుణ్యాలను గుర్తించడానికి కొన్ని చోట్ల బిహేవియరల్ ఇంటర్వ్యూ ప్రశ్నలు ఎదురవుతాయి. ఆయా సందర్భాల్లో అభ్యర్థి స్పందన, పరిష్కరించిన విధానాన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తారు. అందుకే ప్రశ్న అర్థం చేసుకోవాలి. గతంలో ఎదురైన సమస్యను ఎలా దూరం చేయగలిగారో విడమర్చి చెప్పాలి. అందులో నిజాయతీ ఉండాలి. ఏ మాత్రం నిజం లేకపోయినా.. ఆ తర్వాత వెరిఫికేషన్‌లో తెలిసిపోతుంది. అది ఉద్యోగ భవిష్యత్తుకు మచ్చలా మారే ప్రమాదం ఉంది.

**ఇలా ఉండొచ్చు..** ఓ బృందంలో సభ్యులుగా పని చేస్తున్నప్పుడు ఎటువంటి సంఘర్షణ ఎదుర్కొన్నారు. దాంట్లోంచి ఎలా బయటకొచ్చి 'మీ బాధ్యతలు సరిగా నిర్వర్తించాలా' అనే ప్రశ్న అడిగారనుకోండి. వెంటనే సహోద్యోగుల మీద ఫిర్యాదులు చెప్పకూడదు. అలాగని ఈ గురించి ఈరే గొప్పగానూ మాట్లాడకూడదు. ప్రాజెక్టుకు కేటాయించిన సమయం మించిపోతున్నప్పుడు తీవ్ర ఒత్తిడి కలిగిన మాట వాస్తవమే అయినా అందరికీ పని పూర్తి చేయాలన్న బాధ్యతను గుర్తుచేసి, ప్రోత్సహించి విజయవంతంగా పూర్తిచేసిన విధానాన్ని వివరించాలి. ఆ తర్వాత వచ్చిన ప్రశంసలన్నీ మీవే అన్నట్లు కాకుండా, అది అందరి కృషికీ ఫలితం అంటే చాలు. ఆ విజయంలో కృషిలో మీ భాగస్వామ్యాన్ని, మీ నైపుణ్యాల్ని గుర్తిస్తారు.

**కెరియర్‌లో..**

గత ఉద్యోగ బాధ్యతల్లో ఏదైనా అత్యంత క్లిష్టమైన సమస్య నెదుర్కొన్నారా.. దాన్ని ఎలా దాటగలిగారని అడిగితే సమాధానం తప్పనిసరి. ఒసారి ఊహించయని విధంగా క్లైంట్ తన ఆలోచన మార్చుకోవడమతో అప్పటి వరకు చేసిన మీ ప్రాజెక్టు వృథా అయ్యే సందర్భం ఎదరైతే దాన్ని తిరిగి ఉపయోగపడేలా ఎలా చేశారో వివరించాలి. క్లైంట్‌తో చర్చించి మొత్తం ప్రాజెక్టు రద్దు చేయకుండా తనకు కావాల్సిన విధంగా ఎలాంటి మార్పులు చేర్పులు చేసి అందించారన్నది విడమర్చి చెప్పాలి. లేదంటే అది మీ కెరియర్‌ను ప్రభావితం చేసి ఉండేదని నిజాయతీగా వివరించాలి. మీరు చెప్పే విధానమే అవతలివారిని మెప్పిస్తుంది. ఆక్లిష్టమైన సందర్భంలో క్లైంట్స్‌ను ఒప్పించగలిగిన మీ చాతుర్యమే కొత్త ఉద్యోగానికీ అర్హత కల్పిస్తుంది. ❑

# శిరోజాలకు పాల మృదుత్వం..

జుట్టు బలంగా, ఆరోగ్యంగానే కాదు, మృదువుగా పట్టులా జారాలంటే వారానికొకసారి మాస్క్ వేయాలంటూన్నరు నిపుణులు. సహజసిద్ధమైన పదార్థాలతో ఇంట్లోనే ఎలా వేసుకోవచ్చో చెబుతున్నారు.



నాలుగైదు చెంచాల పాలల్లో చెంచా తేనె కలిపిన మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు, మాడుకు మృదువుగా రాసి పావుగంట ఆరనివ్వాలి. గాఢత తక్కువగా, రసాయనరహితమైన షాంపుతో రుద్ది, గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. పొడారిన జుట్టును ఈ మాస్క్ మృదువుగా మారుస్తుంది. పాలల్లోని ప్రొటీన్లు శిరోజాలను బలంగా చేస్తాయి. వీటిలోని కాల్షియం జుట్టు పెరగడానిక దోహదపడితే, విటమిన్ ఏ, పొటాషియం వంటివి మెరుపునిస్తాయి.

**బాదం నూనెతో...** ఒక అరటిపండును గుజ్జుగా చేసి, ఆరేడుచుక్కల బాదంనూనె కలిపి మిక్సీలో మెత్తగా చేయాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి షవర్ కవర్ వేసుకొన ఇఅరగంట ఆరనివ్వాలి. జుట్టులోకి ఈ ప్యాక్ బాగా ఇంకిన తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ మాస్క్ మాడుపైన కణాలకు రక్తప్రసరణను మెరుగుపరు స్తుంది. చుండ్రు, దురదవంటి సమస్యలను దూరం చేస్తుంది. శిరోజాల చివర్ల ఏర్పడే పగుళ్ల తగ్గి, మృదువుగా మారతాయి. కండిషర్‌లా పనిచేసి, మెరిసేలా చేస్తుంది.

**బాదం నూనెతో...** ఒక అరటిపండును గుజ్జుగా చేసి, ఆరేడుచుక్కల బాదంనూనె కలిపి మిక్సీలో మెత్తగా చేయాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి షవర్ కవర్ వేసుకొని అరగంట అరనివ్వాలి. జుట్టులోకి ఈ ప్యాక్ బాగా ఇంకిన తర్వాత గోరుమెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ మాస్క్ మాడుపైన కణాలకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చుండ్రు, దురదవంటి సమస్యలను దూరం చేస్తుంది. శిరోజాల చివర్ల ఏర్పడే పగుళ్ల తగ్గి, మృదువుగా మారతాయి. కండిషనర్‌లా పనిచేసి, మెరిసేలా చేస్తుంది.


**గ్రీన్ టీతో..** ఒక అరటిపండును గుజ్జుగా చేసి, ఆరేడుచుక్కల బాదంనూనె కలిపి మిక్సీలో మెత్తగా చేయాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి షవర్ కవర్ వేసుకొని అరగంట ఆరనివ్వాలి. జుట్టులోకి ఈ ప్యాక్ బాగా ఇంకిన తర్వాత గోరువెచ్చన నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ మాస్క్ మాడుపై కణాలకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చుండ్రు, దురదవంటి సమస్యలను దూరం చేస్తుంది. శిరోజాల చివరవ్ల ఏర్పడే పగుళ్ల తగ్గి, మృదువుగా మారతాయి. కండిషనర్‌లా పనిచేసి, మెరిసేలా చేస్తుంది.

**గ్రీన్‌టీతో..** ఒక గిన్నెలో కోడిగుడ్డు పచ్చసొనను విడిగా తీయాలి. ఇందులో రెండు చెంచాల గ్రీన్‌టీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి 20 నిమిషాల తర్వాత షాంపుతో స్నానం చేస్తే చాలు. ఇది కుదుళ్ల, శిరోజాలకు పోషకాలను అందించి, ఉండ్రు సమస్యను తగ్గిస్తుంది. శిరోజాల రాలడాన్ని తగ్గించి మృదువుగా మెరిసేలా చేస్తుంది. **మయో నైజ్‌తో...** పావుకప్పు వయోనైజ్‌కు నాలుగైదు చుక్కలు ఏదైనా ఎస్సెన్షియల్ ఆయిల్ లేదా గుడ్డు కొట్టి బాగా కలపాలి. ముందుగా కుదుళ్ల నుంచి ఈ మిశ్రమాన్ని పట్టించి, ఆ తర్వాత దువ్వెనతో మృదువుగా దువ్వాలి. అరగంట ఆరనిచ్చి స్నానం చేయాలి. జుట్టుకు ఈ మాస్క్ మాయిశ్చరైజర్‌లా పనిచేసి, మృదుత్వంతోపాటు మెరిసేలా చేస్తుంది. ❑

**చెలి చిట్కా**

**ఈ కాలంలో అసలే చీమల బెడద ఎక్కువ. తేనె కనిపిస్తే దానిలోకీ చేరిపోతుంటాయి. ఈ సీసాలో నాలుగైదు మిరియాలు వేసి చూడండి.** ❑

# పండక్కి.. సిద్ధమా ?



**పండగంటే ఆనందం కంటే పనే ఎక్కువ. ఇల్లు సర్దడం, డెకరేషన్.. చాలా మిగిలున్నాయంటూ హైరానా పడుతున్నారా? ఈ చిట్కాలు పటించేయండి.**

- వేడుకేదైనా ఇంటి శుభ్రత తప్పనిసరి. ఇప్పుడు లోతైన శుభ్రత వైపు వెళ్లకండి. కనిపించే దుమ్ము దులపడం, వస్తువులను సరైన స్థానాల్లో ఉంచడం, ఇల్లు తుడవడం వరకే పరిమితమైతే సరి. సోఫా కవర్లు, దుప్పట్లు మార్చేయండి. లుక్ మారిపోతుంది.
- దివాన్, సోఫాల్లో దిండ్లకు ముదురు రంగుల్లో కవర్లను వేయండి. గోడలకి పువ్వులు, రంగు రంగుల చున్నీలను వేలాడదీస్తే పండగ కళ వచ్చేస్తుంది. అక్కడక్కడా మొక్కల కుండీలను ఉంచితే ఆకట్టుకుంటాయి.
- పండగలంటేనే పిండి వంటలు. ఏం చేయాలన్నది ముందే నిర్ణయించేసుకోండి. వాటికి అవసరమైనవీ సిద్ధం చేసుకుని ఉంటే మరుసటి రోజు పని సులువు. పూజ సామాగ్రి చెక్ చేసుకోవడం, లేనివి తెప్పించుకోవడం, పూజ గది అలంకరణ వంటివీ ముందే చూసుకుంటే మంచిది.
- మనం మాటలు, పనిలో పడితే పిల్లలకు బోర్ కొట్టదూ! అందుకే మన పనిలో అడ్డు పడుతుంటారు. వాళ్ల కోసం స్వీట్లు, చిన్న ఆటలు వంటివి ప్లాన్ చేసుకుంటే మనల్ని పూజ వగైరా ప్రశాంతంగా చేసుకోనిస్తారు. వాళ్లూ హాయిగా ఆడుకుంటారు. రంగుల కాగితాలు, క్లే వంటివి ఇచ్చి నచ్చిన బొమ్మలు చేయమంటే సరి. వాటిని అక్కడక్కడా ఇంట్లో అంటిస్తే.. అదో అందం కూడా.
- వేడుకల వేళ నలుగురూ ఒకచోట చేరడం మామూలే. కొన్నిసార్లు అనుకోకుండా అతిథులు వస్తుంటారు. దానికీ సిద్ధమైపోండి. తక్కువ సమయంలో స్నాక్స్, వంట పూర్తిచేసేలా ప్యూరీలు, కూరగాయల ముక్కలు వంటివి సిద్ధం చేసుకొని ఉంటే వాడావుడి పడాల్సిన పనుండదు. లేదూ ఇప్పుడు రెడీ టూ కుక్ బోలెడు దొరకుతున్నాయి. వాటిని తెచ్చి ఉంచుకున్నా సరే! మిగిలిపోతాయన్న కంగారూ అవసరం లేదు. తర్వాతా చక్కగా వాడుకోవచ్చు.

# అమృతరసం

**మనిషిని అత్యధికంగా బాధించేది రోగం, దారిద్ర్యం, ఆదిశంకరులవారు దారిద్ర్య** నిర్మూలనకు కనకధారా స్తోత్రమ్‌ను వినియోగించారని, రోగనివారణకు సౌందర్య లహరీని సూచించారని కొందరంటారు. పరమ గురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు ఇలా అంటారు. 'ఆది శంకరులు తమ సౌందర్య లహరీలో (20శ్లో) అమ్మవారిని చంద్రకాంత శిలావర్ణమూర్తిగా, అమృతరసం ఆమె అన్ని అవయవాలనుండి ప్రవహిస్తున్నట్లుగా ఏ భక్తుడు అమ్మవారిని ధ్యానిస్తాడో వానికి గరుత్మంతుడు పాము విషాన్ని పోగొట్టునట్లు చేయగలడని వ్రాసారు. అట్టి భక్తునకు అమృతనాడి ఉద్భవిస్తుందని, అట్టి వాడు జ్వరగ్రస్తుణ్ణి చూసినా ఆరోగ్యవంతునిగా తీర్చిదిద్దగలడని వ్రాసారు. ఈ శ్లోకాన్ని చదివినా కూడా జ్వరాన్ని పోగొట్టవచ్చు. సౌందర్యలహరిలో ఒక్కొక్క శ్లోకాన్ని ఒక్కొక్క రోగానికై పఠించవచ్చు. కేరళలో నారాయణ భట్టాద్రి, నారాయణీయం వ్రాసి తన ఉదరబాధను పోగొట్టుకొన్నట్లు ఉన్నది. తిరుప్పుగళ్‌లో కూడ ఆరోగాలను పోగొట్టే పద్యం ఉంది. సంబంధస్వామి పాండురాజు రోగాన్ని త్రుసీర్ట్రుప్పదిగం పఠించి విభూతితో మంత్రించి పోగొట్టినట్లు అంటారు. మంత్రాన్ని పఠిస్తూ విభూతి ధరించాలి. జలాన్నిగాని, తేనె గాని గ్రహించాలి. రోగి పఠించలేకపోతే అతని బదులు మరొకడు మంత్రాన్ని పఠించి ఆ మంత్ర జలాన్ని రోగికి ఈయాలి. మంత్ర రాజమైన గాయత్రి మంత్రాన్ని కూడా రోగనివారణార్థం పఠించవచ్చు. వైద్యం ఎంతో ఖరీదైన ఈ రోజుల్లో స్వామి వారు చెప్పి పై విషయాలను మూఢ విశ్వాసాలుగా 'కొట్టివేయకుండా ఏ మహాత్ములైన ప్రయోగాత్మకంగా చేసి, పేదవారిని ఆదుకొంటే ఎంతో సమాజసేవ చేసినట్లవుతుంది. భారతీయ విజ్ఞానపు విలువ లోకానికి తెలుస్తుంది.



\- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# స్ట్రెస్ హార్మోన్‌తో..

పని నుంచి బంధాల వరకూ ఏదైనా కూడా ఒత్తిడికి కారణం కావొచ్చు. కానీ చాలామందికి తెలియని విషయం ఏమిటంటే దీర్ఘకాల ఒత్తిడి ఆరోగ్యాన్ని చిన్నాభిన్నం చేయడమే కాదు దాని ప్రభావం చర్మం, వెంట్రుకల మీద బాగా పడుతుంది. అదెలాగంటే..

- ఒత్తిడి వల్ల కోర్టిసాల్ అనే హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. దీన్ని స్ట్రెస్ హార్మోన్ అని కూడా అంటారు. ఇది. చర్మం ముడతలు పడడానికి కారణమవుతుంది.
- ఒత్తిడి హార్మోన్ శరీరమంతటా మంటపుట్టిస్తుంది. దీని వల్ల మనం తొందరగా బ్రేకవుట్ అవుతుంటాం. ఒత్తిడి వల్ల చర్మంపై యాక్నే తలెత్తుతుంది.
- స్ట్రెస్ కారణంగా చర్మంలో రకరకాల సమస్యలు తలెత్తుతాయి. ఎగ్జిమా లేదా సొరియాసిస్ వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి అధికమవుతే సమస్యలు మరింత తీవ్రతరమవుతాయి.
- ఒత్తిడి కారణంగా చర్మం మీద శ్రద్ధ తీసుకోం. అంటే ఎక్స్‌ఫొయిలేషన్, మాయిశ్చరైజేషన్, సన్‌స్క్రీన్ విషయాలలో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోలేము. ఫలితంగా చర్మం బాగా డల్ అయి రూపురేఖలు కాంతి విహీనంగా మార తాయి.
- ఒత్తిడి కారణంగా మాడుకు రకరకాల సమస్యలు తలెత్తుతాయి. ఒత్తిడి వల్ల మాడు పొడారినట్టవుతుంది. లేదా బాగా జిడ్డుగా తయారవుతుంది. దీని వల్ల చుండ్రు, దురద లాంటి సమస్యలు తలెత్తుతాయి. ❑



# బేసన్ లడ్డూ

**కావలసిన పదార్థాలు :** వనగపిండి– కప్పు, రవ్వ–అరకప్పు, చక్కెర– అరకప్పు, నెయ్యి– ముప్పావు కప్పు, బాదం – అర కప్పు, యాలకుల పొడి –। అర స్పూను

**తయారు చేసే విధానం :** ఓ బాణలిలో నెయ్యివేసి బాదం పలుకులను వేయించాలి. ఇవి చల్లారాక మిక్సీలో వేసి పొడిగా చేసుకోవాలి. మరో మందపాటి బాణలిలో నెయ్యి వేసి కాగాక శనగ పిండి, రవ్వ వేసి బంగారు రంగు వచ్చే వరక వేయించాలి. ఆ తరవాత బాద పొడిని కూడా కలిపి వేయించి పక్కన పెట్టాలి కాస్త చల్లారాక ఇందులో యాలకుల పొడి, చక్కెర కూడా వేసి బాగా కలిపి కాస్త అలంకరిస్తే అందంగా ఉంటుంది. ❑



# టి20 ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ విక్టరీ

## ఆరుపరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలోని గబ్బా వేదికగా జరిగిన తొలిప్రాక్టీస్ మ్యాచ్‌లోభారత్ విక్టరీని నమోదు చేసింది. టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ ముందు బౌలింగ్ ఎంచుకోగా రాహుల్, సూర్య కుమార్‌లు అర్ధసెంచరీలు చేయడంతో భారత్ 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 186 పరుగులు చేసింది. ఒకమాదిరి లక్ష్యంతోబరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఫించ్ 79, మార్ష్ 35పరుగులతో రాణించినప్పటికీ చివరిలో తడబడి 20 ఓవర్లలో 180 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు కెఎల్‌రాహుల్ 33 బంతుల్లో 57 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 15 పరుగులతో ఓపెనింగ్ ఇచ్చాడు. భారత్ పవర్‌ప్లే ముగిసేసరికి 69 పరుగులుచేసింది. తర్వాత రోహిత్ వరుస ఓవర్లలో ఔట్ కావడంతో భారత్‌కష్టాల్లోపడింది. హార్దిక్ పాండ్య రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. కోహ్లీ 19, కార్తీక్ 20 పరుగులతో కుదురుకునే సమయంలో పెవిలియన్ చేరడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. మరోఎండ్‌లో దూకుడుగా ఆడిన సూర్యకుమార్ యాదవ్ 32 బంతుల్లో అర్థ శతకం నమోదు చేసాడు. చివరి ఓవర్‌లో సూర్యతో పాటు సిక్స్ బాదిన అశ్విన్ ఔట్ అయ్యారు. దీనితో 20 ఓవర్లలో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 186 పరుగులుచేసింది. 187 లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచేల్ మార్ష్18 బంతుల్లో 35 ఆరోన్‌ఫించ్‌బోణి చేసారు.స్మిత్ 11, గ్లెన్ మాక్స్ వెల్ 23లను భువీ పెవిలియన్‌కు పంపిం చాడు. కానీ మరో ఎండ్‌లో ఫించ్ చెలరేగి ఆడాడు. 56 బంతుల్లో 74 పరుగులుచేసిన ఆసీస్ కెప్టెన్‌జట్టు విజయతీరాలకు చేర్చేలా కనిపించాడు. కానీ ఇక్కడే మ్యాచ్ అనూహ్యంగా మలుపు తిరిగింది. 19వ ఓవర్ తొలిబంతికే హర్షల్‌పటేల్ స్లోడెలివరీతో ఫించ్‌ను బౌల్డ్‌చేసాడు. తర్వాత బంతికి టిమ్‌డేవిడ్‌ను కోహ్లీ అద్భుతమైన త్రోవిసిరి రనౌట్ చేసాడు. చివరి ఓవర్‌లో ఆసీస్‌విజయానికి 11 పరుగులు అవసరం అయితే ప్రాక్టీస్‌మ్యాచ్ వెసులుబాటును ఉపయోగించుకున్న రోహిత్‌శర్మ అప్పటివరకూ బౌలింగ్‌చేయని షమీచేతికి బంతిని ఇచ్చాడు.

తొలి రెండు బంతుల్లో నాలుగుపరుగులు చేసిన కమిన్స్ మూడోబంతికి సిక్స్‌బాదే ప్రయత్నం చేసాడు. బౌండరీలైన్‌దగ్గరున్న కోహ్లీ ఒంటిచేత్తో అద్భుతంగా క్యాచ్‌అందుకోవడంతో కమిన్స్ పెవిలి యన్‌చేరాడు. మరుసటిబంతికి అగర్‌ను షమీ రనౌట్ చేసాడు. తర్వాత వరుసబంతుల్లో ఇంగ్లిస్, రిచర్డ్‌సన్‌ను షమీ ఔట్‌చేయడంతో భారత్ ఆరు పరుగులతేడాతో విజయంసాధించింది.

చివరి నాలుగుబంతుల్లో ఆసీస్‌నాలుగువికెట్లు నష్టపోయింది.



## కోహ్లీ అద్భుత ఫీల్డింగ్‌తో రోహిత్‌సేన విక్టరీ

### చివరి ఓవర్‌లోనే నలుగురు ఆసీస్ బ్యాటర్లు ఔట్

**బ్రిస్బేన్, అక్టోబరు 17:** తొలిప్రాక్టీస్‌మ్యాచ్‌లో అద్భుత విజయానికి కోహ్లీ పట్టిన సూపర్ క్యాచ్ కీలకం అయింది. ఆరువికెట్లు చేతిలో ఉండటంతో విజయంపై ధీమాతో ఉన్న ఆసీస్‌జట్టుకు భారత బౌలర్లు చుక్కలుచూపించారు. కోహ్లీ ఫీల్డింగ్‌మెరుపులకు హర్షల్, షమీ క్రమశిక్షణతో బౌలింగ్‌చేయడంతో భారత్‌కు విజయం చేకూరింది. 19వ ఓవర్‌తొలిబంతిని తక్కువ స్పీడ్‌తో వేసిన హర్షల్‌పటేల్ ఆరోన్ ఫించ్‌ను బౌల్డ్‌చేసాడు. మరుసటి బంతికే డేంజరస్ క్రికెటర్ టిమ్‌డేవిడ్‌ను కోహ్లీ అద్భుత త్రోవిసిరి రనౌట్‌చేసాడు. చివరి ఓవర్‌లో బౌలర్‌గా వచ్చిన మహ్మద్‌షమీ డెత్‌ఓవర్‌లో ఆతడికి పరీక్షపెట్టాడు. చివరి ఓవర్ తొలిరెండు బంతులకు రెండు రెళ్లు కొట్టిన కమిన్స్ మూడోబంతిని సిక్స్‌బాదే యత్నంచేసాడు. కాని బౌండరీ దగ్గరే ఉన్న కోహ్లీ గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో బంతిని అద్భుతంగా ఒడిసిపట్టుకున్నాడు. దీనితో కమిన్స్ పెవిలియన్‌కు చేరాడు. తర్వాత బంతికి లేనిపరుగుకుయత్నించిన అగర్‌ను షమీ రనౌట్‌చేసాడు. చివరి రెండుబంతుల్లో ఇంగ్లిస్, రిచర్డ్‌సన్‌ను బౌల్డ్‌చేసినషమీ టీమిండియాను గెలిపిం చాడు. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఆసీస్ నాలుగు వికెట్లు నష్టపోయింది. బ్యాటింగ్‌లోనిరాశపరిచిన కోహ్లీ అద్భుత ఫీల్డింగ్‌తో జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు.

## స్కాట్‌లాండ్‌చేతిలో విండీస్ అనూహ్య ఓటమి

### 118 పరుగులకే ఆలౌట్ అయిన విండీస్



**హోబర్ట్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో తొలిరోజు తొలిమ్యాచ్‌కేపరిమితం కాలేదు. రెండోరోజుజరిగిన మ్యాచ్‌లలో స్కాట్లాండ్ జట్టు బలమైన వెస్టిండీస్‌జట్టును ఓడిం చింది. బ్యాటింగ్, బౌలింగ్‌ల్లో అంచనాలకు అందని విధంగా రాణించింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్‌ను ముద్దాడిన కరీబియన్ వీరులను ముప్పుతిప్పలుపెట్టింది. 20 ఓవర్లను కూడా విండీస్ ఆడలేకపోయింది. ఊహాకందని ఓట మితో ఆజట్టు ప్రస్థానం ప్రమాదంలో పడింది. తొలిత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 160పరుగులుచేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే 66 పరుగులతో కదం తొక్కాడు. జట్టును ముందుండి నడిపించాడు. 53 బంతుల్లో తొమ్మిదిఫోర్లతో 66 పరుగులుచేసాడు. మైఖేల్‌జోన్స్ 20 మ్యాథ్యూక్రాస్ మూడు, కెప్టెన్ రిచీ బెర్రింగ్టన్ 16, కాలమ్‌మెక్‌లియోడ్ 23, మైఖెల్ లీస్క్ నాలుగు,క్రిస్‌గ్రీవ్స్ 16 పరుగులుచేసారు. విండీస్‌బౌలర్లు అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్ రెండేసి చొప్పున వికెట్లు తీసారు. ఓడియన్‌స్మిత్ ఒక వికెట్ తీసుకున్నాడు. ఒకమోస్తరు లక్ష్యం ఛేదించడంలోనే విండీస్ తడబడింది. వందపరుగులు దాటించడానికే నానా అవస్థలుపడ్డారు. 18.3 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఆరంభంనుంచే వికెట్లనునష్టపోతూవచ్చింది. జట్టుస్కోరు 20 పరుగులవద్ద తొలివికెట్ కోల్పోయింది. ఓపెనర్లు కైలే మేయర్స్ 20, ఎవిన్ లెవిస్ 14, బ్రాండన్‌కింగ్17, కెప్టెన్ నికోలస్‌పూరన్‌ఐదు, షమాచాబ్రూక్స్ నాలుగు, రొమన్ పావెల్ ఐదు, అకీల్‌హోస్సైన్ ఒకటి అల్జారీ జోసెఫ్ పరుగులులేకుండానే వెనుదిరిగారు. ఆల్‌రౌండర్‌జేసన్ హోల్డర్ ఒక్కటే స్కాట్లాండ్‌బౌలింగ్‌ను ధీటుగా ఎదుర్కొన్నాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్‌వాట్ మూడు వికెట్లతో చెలరేగాడు. బ్రాండన్‌కింగ్, అల్జారీ జోసెఫ్, ఓడియన్ స్మిత్ వికెట్లను తీసుకున్నాడు. బ్రాడ్ వీల్, మైఖేల్ లీక్స్ రెండుచొప్పున జోష్ డవే, సఫ్యాన్ షరీఫ్ ఒక్కోవికెట్‌ను పడేసాడు.

## లిటిల్‌మాస్టర్‌తో పాక్ కెప్టెన్ ముచ్చట్లు!



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్‌టోర్నీలో టీమిండియాతోపోరుకు ముందు పాకిస్థాన్ కెప్టెన్ భాబర్ ఆజామ్ భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను కలిసాడు. లిటిల్ మాస్టర్ పాక్‌సారథితో ఆత్మీయంగా ముచ్చ టించాడు. ఆతడి క్యాప్‌పై తన ఆటోగ్రాఫ్ ఇచ్చి ఖుషీచేసాడు. ఈ విడియోను పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు విడుదల చేసింది. గవాస్కర్‌ను కలిసిన బాబర్ ఆజం కొంతసేపు ముచ్చటించాడు. నీ పుట్టినరోజు ఎప్పుడు, ఈరోజా లేదంటే నిన్ననే అయిపోయిందా అని అడిగితే బాబర్ నిన్న అక్టోబరు 15నే అయిపోయిందని జవాబిచ్చాడు. తర్వాత టీమిండియా దిగ్గజం నీ షాట్ సెక్షన్ బాగుందంటే ఇక ఏసమస్యా ఉండదు అంటూ ఆటలోని మెళకువలగురించి సలహాలిచ్చాడు. ప్రస్తుతం వీరిద్దరిఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాక్‌తో మ్యాచ్‌కుముందు సునీల్ గవాస్కర్ ఇలా బాబర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వార్మప్‌మ్యాచ్‌లో ఇంగ్లండ్‌చేతిలో పాకిస్తాన్ ఆరువికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఐసిసి ఈవెంట్‌లో పాక్ ఈనెల 23న భారత్‌తో ఆరంభ మ్యాచ్ ఆడనున్నది.

## ఐర్లాండ్‌పై జింబాబ్వే గెలుపు

### 31పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో గ్రూప్‌మ్యాచ్‌ల్లో ఐర్లాండ్‌జట్టుపై జింబాబ్వే 31పరుగులతేడాతో విజయం సాధిం చింది. తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 174 పరుగులు చేసింది. జింబాబ్వే ఆటగాళ్లలో రజా 48 బంతుల్లో ఐదు సిక్స్‌లు ఐదు ఫోర్లతో 82 పరుగులుచేసాడు. మిగిలిన ఆటగాళ్లు తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యాడు. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ మూడు వికెట్లు తీస్తే మార్క్ ఆదిర్, సిమి సింగ్ రెండేసి వికెట్లు తీసారు. 175 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ 20 ఓవర్లకు తొమ్మిది వికెట్లు కోల్పోయి 143 పరుగులుచేసింది. ఐర్లాండ్ ఆటగాళ్లలో కర్టిస్ కాంఫర్ 27 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు.జింఆబ్వే బౌలర్లలో ముజారబానీ మూడు వికెట్లుతీసాడు. టెండై చతర, రిచర్డ్ నగరవ రెండేసి వికెట్లు తీయగా సికిందర్‌రజా, సీన్ విలియమ్స్ ఒక్కో వికెట్‌తీసారు. ప్రంచకప్‌టోర్నీ గ్రూప్ స్టేజి మ్యాచ్‌ల్లో మొత్తంఎనిమిది జట్లు ఉన్నాయి. వాటిలో టాప్‌లో ఉన్న నాలుగు సూపర్12 దశకు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌స్టేజిలో శ్రీలంక, వెస్టిండీస్ ఫేవరేట్లుగా ఉన్నాయి. పాయింట్లపరంగాచూస్తేగ్రూప్ ఎలో నమీబియా, నెదర్లాండ్స్ జట్లు అగ్రస్థానంలో ఉంటే గ్రూప్‌బిలో జింబాబ్వే, స్కాట్లాండ్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమ వారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. బ్యాంకింగ్, మెటల్, రియాల్టీ రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. మరోవైపు అమెరికా ఫ్యూచర్ మార్కెట్లు పుంజుకోవడం, ఐరోపా మార్కెట్ల సానుకూల ప్రారంభం ఈక్విటీ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 57,752.50 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 491 పాయింట్లు లాభపడి 58,410.98 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.10 పాయింట్లు పెరిగి 17,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.24 వద్ద స్థిర పడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్‌ఫైనాన్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, విప్రో, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ షేర్లు ఇంట్రాడేలో ఏడాది కనిష్టానికి చేరాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ భారీ నష్టాల్ని ప్రకటించే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో షేరు దిగజారింది. చివరకు బిపిసిఎల్ 0.15 శాతం క్షీణించి 297.40 రూపాయల వద్ద నిలవగా, హెచ్‌పిసిఎల్ 1.29శాతం నష్టపోయి 202.30 రూపాయల వద్ద నిలిచింది.



## తొలిరోజే బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ భేష్

**ముంబై, అక్టోబరు 17:** బజాజ్ ఎలక్ట్రానిక్స్ పేరిట ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విక్రయశాలలను నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ షేర్లు సోమవారం తొలిసారి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర 51శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్స్ ఎలాటైన ఇన్వెస్టర్లు లిస్టింగ్‌తోనే ఒక్కో షేరుకు రూ.30 లాభాన్ని పొందారు. అదే సమయంలో స్టాక్ ఎన్ఎస్ఇలో 52శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో లిస్ట్‌కానుంది. ఈ ఐపిఒ ద్వారా ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ రూ.500 కోట్లను పబ్లిక్ నుంచి సమీకరిస్తోంది. కంపెనీ షేరు ధర రూ.56-59గా నిర్ణయించింది. ఒక్క లాట్‌లో 254 షేర్లను కంపెనీ అందిస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ గరిష్టంగా 13 లాట్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒలో 50 శాతం వాటా సంస్థాగత పెట్టుబడిదారులకు రిజర్వ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, మిగిలిన 15శాతాన్ని నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించబడింది. కంపెనీ ప్రస్తుత ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని కేపిటల్ ఎక్స్పెండిచర్, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, రుణాల చెల్లింపు కోసం ఉపయోగిస్తుంది.



## టెస్లాకు ఓలా ఝలక్

**వాషింగ్టన్, అక్టోబరు 17:** ఓలా అధినేత భవిష్ అగర్వాల్ టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు మరోసారి ఝలక్ ఇచ్చారు. టెస్లాకు ధీటుగా తక్కువ ధరకే ఖరీదైన కార్లను పోలి ఉండేలా ఎలక్ట్రిక్ కార్లను మార్కెట్లో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. భారత్‌కు చెందిన ఓలా ఎలక్ట్రిక్, అమెరికాకు చెందిన టెస్లాకు గట్టిపోటీ ఇస్తుంది. బిలియ నీర్లు వినియోగించే పాష్ కార్లతో పోలి ఉండేలా ఓలా ఈవీ వెహికల్‌ను తక్కువ, సరసమైన ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. చీపెస్ట్ టెస్లా కారు ధర 50 వేల డాలర్లు. అంత భారీ మొత్తంలో వెచ్చించి ఆ కారును కొనలేం. అందుకు ఈవీ మార్కెట్లో సరికొత్త రెవెల్యూషన్‌తో టెస్లా కార్ల ధరల్ని 1000 డాలర్ల నుంచి 50 వేల డాలర్ల మధ్య ధరలతో వివిధ వేరియంట్ల కార్లను మార్కెట్‌కు పరిచయం చేయనున్నట్లు బ్లూంబెర్గ్ ఇంటర్వ్యూలో భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు.



## ఎల్‌అండ్‌టి ఇన్ఫో నికర లాభం రూ.680 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఐటి సేవల మధ్యస్థాయి కంపెనీ ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్ పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 23శాతం పెరిగి 680 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 552 కోట్ల రూపాయలు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 28శాతానికిపైగా పెరిగి 4,837 కోట్ల రూపాయలకు చేరింది. గత రెండవ త్రైమాసికంలో 3,767 కోట్ల రూపాయలు టర్నోవర్ నమోదైంది. క్లౌడ్, అనలిటిక్స్ విభాగంలో పటిష్ట వృద్ధి బాటన సాగుతున్నట్లు కంపెనీ సేల్స్ ప్రెసిడెంట్ అన్నారు. గ్రూప్‌లోని సాఫ్ట్‌వేర్ సేవల మరో కంపెనీ మైండ్‌ట్రీని విలీనం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారు. ఇందులో గత నెల 10న వాటాదారులు, అన్‌సెక్యూర్డ్ రుణదాతలు అనుమతించినట్లు ప్రస్తావించారు. పూర్తి షేర్ల జారీ ద్వారా ఈ లావాదేవీ జరగనున్న విషయం విదితమే.




## ప్రత్యర్థి సంస్థలతో జియో కీలక ఒప్పందం


**ముంబై, అక్టోబరు 17:** దేశంలో అత్యంత వేగ వంతమైన 5జి సేవల విషయంలో శరవేగంగా అడుగులు వేస్తున్న టెలికం సంస్థ రిలయన్స్ జియో తాజాగా నోకియాతో కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతోపాటు ఎరిక్‌సన్ కంపెనీతో కూడా మరో ముఖ్యమైన డీల్ కుదుర్చుకుంది. ఈ కంపెనీల ద్వారా 5జి రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరికరాలను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు టెలికం పరికరాల తయారీ సంస్థ నోకియా సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందుకోసం ముఖ్యంగా నోకియాతో మల్టీ-ఇయర్ డీల్



చేసుకుంది. నోకియా, జియో కలిసి పని చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా బహుళ-సంవత్సరాల ఒప్పందం కాబట్టి భారతీయ మార్కెట్లో నోకియాకు ఇది భారీ విజయమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే తద్వారా సాధారణ వినియోగదారులకు కూడా 5జి స్టాండ్‌లోన్ నెట్‌వర్క్‌ను అందించే దేశీయ తొలి టెల్కోగా జియో అవతరించనుంది. నోకియా డీల్‌పై రిలయన్స్ జియో చైర్మన్ ఆకాష్ అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. నోకియాతో తమ భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా అత్యంత అధునాతన 5జి నెట్‌వర్క్‌ని అందించే సంస్థగా తాము నిలవనున్నట్లు చెప్పారు. నోకియా ప్రెసిడెంట్, సిఇఒ పెక్కా లండ్‌మార్క్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో లక్షలాది మంది ప్రీమియం 5జి సేవలు ఆస్వాదించనున్నారని తెలిపారు.

## ఆర్‌బిఐకి సుప్రీం కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దర్యాప్తు సంస్థ సిబిఐకి సోమవారం నోటీసులు జారీచేసింది. బ్యాంకు రుణాల మోసం కేసుల్లో ఆర్‌బిఐ నామినీ డైరెక్టర్, ఇతర సిబ్బంది పాత్రపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ బిజెపి నేత సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తాజాగా నోటీసులు ఇచ్చింది. వివిధ బ్యాంకింగ్ స్కామ్‌లలో ఆర్‌బిఐ అధికారుల పాత్రపై విచారణ జరపాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, వివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం బిజెపి నేత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని ఆర్‌బిఐని కోరింది. కాగా కింగ్ ఫిషర్, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, ఎస్ బ్యాంకు లాంటి వివిధ కుంభకోణాల్లో ఆర్‌బిఐ అధికారుల ప్రమేయంపై విచారణ జరగలేదని స్వామి ఆరోపించారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాక్ట్, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టంతో సహా, పలు చట్టాలను ప్రత్యక్షంగా ఉల్లంఘిస్తూ ఆర్‌బిఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.